RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®
తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:13 హైదరాబాద్, శనివారం, 21జూన్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## బనకచర్లపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధం: రేవంత్‌రెడ్డి

%దిల్లీ: బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (%జవీ తీవఝుత్‌ప్రతీవ౹౹౹౹ఎ%)అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల-గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. "ఏపీ.. కేంద్రానికి పీఎఫ్‌ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్‌ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. తెలంగాణకు కూడా ఉంటాయి. ఈనెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తాం. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు.



బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. 2016, 2018లో ఏపీ సర్కారు రెండు జీవోలు ఇచ్చింది. ఏపీ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చింది. గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగం. 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వకపోవడంతోనే వివాదం. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదు" అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్‌ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది.

ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి

"తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు. కింది రాష్ట్రంగా ఏపీకి హక్కులు ఉన్నాయంటున్నారు. అదే రకమైన హక్కులు

## పరస్పర అవగాహనతో కాంగ్రెస్, భారాస ముందుకెళ్తున్నాయి: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: కాంగ్రెస్, భారాస పార్టీలు పరస్పర అవగాహనతో ముందుకెళ్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ) అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస పాలనలో జరిగిన అవినీతిపై ప్రజలకు వివరించాలని పార్టీ నేతలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని ఆరు గ్యారంటీల గురించి ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని రక్షించాలంటే భాజపా ప్రభుత్వం రావాలని.. ప్రజలకు విశ్వాసం కల్పించి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలు జరగవని పేర్కొన్నారు. కేంద్రం సాయంతోనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని కిషన్‌రెడ్డి వివరించారు.

## పైసలు రాని శాఖ సురేఖది... కొండా మురళీ హాట్ కామెంట్స్

వరంగల్, జూన్ 20, (

మంత్రులకు ఆదాయం ఉండదా? ముఖ్యంగా దేవాదాయ శాఖ, అటవీ శాఖ, పర్యావరణ శాఖలను పర్యవేక్షించే మంత్రికి ఇన్ కం అసలే ఉండదా? ఒకవేళ ఆ శాఖను గనుక ఒక మహిళ పర్యవేక్షిస్తే.. ఆమెకు డబ్బు భర్తనే పంపాలా? అంటే ఈ ప్రశ్నలకు అవును అనే సమాధానం చెబుతున్నారు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా తెరపైకి వచ్చారు కొండా మురళి. అంతకుముందు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శాయంపేట నియోజకవర్గ రాజకీయాలను ఆయన శాసించారు. కాలక్రమంలో ఎర్రబెల్లి దయాకర్ రావుతో ఆయనకు విరోధం ఏర్పడింది. అది కాస్త తారాస్థాయి దాకా వెళ్ళింది. ఒకానొక దశలో కొండా మురళి ఇబ్బంది పడుతున్న క్రమంలో.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆయన భార్య కొండా సురేఖ శాయంపేట ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో కొండా మురళి ఎమ్మెల్సీ అయ్యారు. డిసిసిబి చైర్మన్ గా కూడా పనిచేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డితో కొంత కాలం పాటు కొండా సురేఖ ప్రయాణం చేశారు. ఆ తర్వాత బయటకు వచ్చారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాలతో మురళి, సురేఖ గులాబీ కండువా కప్పుకున్నారు. 2018లో జన ఎన్నికల్లో కొండా సురేఖకు టికెట్ దక్కకపోవడంతో ఆమె తన రాజకీయ ప్రయాణాన్ని మళ్ళీ కాంగ్రెస్ పార్టీతో కొనసాగించాల్సి వచ్చింది. ఇక ఇటీవల ఎన్నికల్లో కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. ప్రస్తుతం ఆమె పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఆమధ్య భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పై కొండ సురేఖ చేసిన ఆరోపణలు తీవ్రస్థాయిలో దుమారం రేపాయి. తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టించాయి. ఆ తర్వాత ఇటీవల మంత్రులు డబ్బులు తీసుకుంటారని కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కూడా ప్రకంపనలను సృష్టించాయి. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతంగా ఆమెకు ఇబ్బంది తీసుకొస్తున్న క్రమంలో.. ఇటీవల కాలంలో ఆమె కాస్త నిశ్శబ్దంగా ఉన్నారు. వరంగల్ జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో సురేఖ భర్త మురళి పాల్గొన్నారు. ఈ



సందర్భంగా వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చాలా రోజుల తర్వాత మురళి ఉత్సాహంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు." మంత్రి పదవి పోతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. రేవంతన్న ఉండంగా, పైన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఉండంగా కొండా సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోతుంది.. ఎక్కడికీ పోదు. అసలు ఆమెకు పైసలు వచ్చే శాఖలు లేవు. దేవాదా శాఖలో డబ్బులు రావు. పర్యావరణ శాఖలో పైసలు వచ్చే మార్గం లేదు. అటవీ శాఖ పూర్తిగా కేంద్రం ఆధీనంలో ఉంటుంది.కెసిఆర్ ఉన్నప్పుడు పర్యావరణ శాఖ పచ్చగా ఉన్నట్టు కనపడేది. ఆ తర్వాత అది మాయమైంది. కెసిఆర్ ఏదో భ్రమ కల్పించిండు. కొండా సురేఖకు నేనే నెలకు 5 లక్షల పంపిస్తా. ఆమె ఖర్చులకోసం ఉంటాయని డబ్బులు ఇచ్చేస్తా." అని మురళి వ్యాఖ్యానించారు. ఇటీవల సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచిన కొండా సురేఖ ఇప్పుడు సైలెంట్ కాగా.. ఆమె భర్త కొండా మురళి మాత్రం ఒక్కసారిగా కీలక వ్యాఖ్యలు చేశారు. తన భార్యను ఉద్దేశించి, ఆమె మంత్రి పదవిని ఉద్దేశించి ఓపెన్ గా మాట్లాడేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలను గులాబీ అనుకూల సోషల్ మీడియా విపరీతంగా వైరల్ చేస్తోంది. ఇటీవల సురేఖ.. ఇప్పుడు మురళి కేవలం డబ్బులు గురించి మాట్లాడుతున్నారని గులాబీ అనుకూల సోషల్ మీడియా వ్యాఖ్యానిస్తోంది.

## యోగా చేస్తే యోగ్యులు అవుతారు: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

హైదరాబాద్ జూన్ 20 యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు.ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్యనాయుడు కోరారు

## ఇమడలేకపోతున్న ఈటెల

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్)

ఈటల రాజేందర్ బీజేపీ నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. ఆయన అందులో ఇమడలేకపోతున్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉండటంతో ఇప్పుడే ఆ పనిచేయకపోవచ్చు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఈటల రాజేందర్ బీజేపీ నుంచి బయటపడే ఛాన్స్ ఉందని అంటున్నారు. నిజానికి బీజేపీ సిద్ధాంతాలకు ఈటల ఆలోచనలకు అసలు పొంతన లేదు. ఈటల రాజేందర్ మావోయిస్టు ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర మంత్రి కాగలిగారు. బీఆర్ఎస్ లో ఉద్యమకాలం నుంచి పనిచేసి కేసీఆర్ కు చేదోడు వాదోడుగా నిలిచారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించక ముందు కూడా కేసీఆర్ ఈటల రాజేందర్ కు ప్రయారిటీ ఇచ్చారు. శాసనసభలో పార్టీ నేతగా అవకాశం కల్పించారు తర్వాత కేసీఆర్ వైఖరి వల్లనో, తనకు మంత్రి పదవి ఇచ్చినా తన మాటలు చెల్లుబాటు కావడం లేదన్న అక్కసుతోనే ఈటల రాజేందర్ గులాబీ పార్టీని లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు. కేసీఆర్ కు కాలేలా మాటలు మాట్లాడటంతో కేబినెట్ నుంచి బయటకు పంపారు. దీంతో ఆయన కాంగ్రెస్ లో చేరాలనుకున్నప్పటికీ అక్కడ తనకు రక్షణ లేదని భావించి ఈటల రాజేందర్ బీజేపీలో అనివార్యంగా చేరాల్సి వచ్చింది. బీజేపీ కేంద్రంలో ఉండటం, తనపై భూముల ఆక్రమణల కేసులు నమోదు కావడంతో ఊపిరి సలపని పరిస్థితుల్లో కమలం పార్టీలో సేద తీరేందుకు సిద్ధమయ్యారు. బీజేపీలో రాను రాను తన పరిస్థితి ఏంటో తెలిసిపోయింది. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. కేంద్రంలో అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి పదవి సీనియర్ నేతలను దాటి తనకు అందే అవకాశాలు అంతంత మాత్రమేనన్న అంచనాకు వచ్చారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు పిలిచినప్పుడు కూడా ఈటల రాజేందర్ అప్పటి ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడారంటున్నారు. అంతటితో ఆగకుండా తనతో బీఆర్ఎస్ నేతలకు మంచి సంబంధాలున్నాయన్నఈటల, కేసీఆర్ మినహా



తనతో అందరూ మాట్లాడుతున్నారని ఒక ఛానెల్ ఇంటర్వ్యూలో చెబుతూ బీజేపీకి సిగ్నల్స్ పరోక్షంగా పంపినట్లయిందని అంటున్నారు. తనకు ప్రాధాన్యత దక్కకుంటే పార్టీ వీడతానని కూడా చెప్పకనే ఆయనచెప్పినట్లు స్పష్టమవుతుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా తనకు రానివ్వకుండా కొందరు అడ్డంపడ్డారని అందుకే బీజేపీలో ఉండి కేవలం పార్లమెంటు సభ్యుడిగానే మిగిలి పోవాల్సి ఉంటుందని ఆయన ఒక అభిప్రాయానికి వచ్చినట్లుచెబుతున్నారు. 2024లో జరిగినలోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభ్యర్థిగా బీజేపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడంతో తన వల్లనే ఎనిమిది పార్లమెంటు స్థానాలు తెలంగాణలో బీజేపీకి వచ్చాయన్న నమ్మకంతో ఉన్న ఈటల రాజేందర్ కేంద్ర మంత్రి పదవిపై ఆశలు పెంచుకున్నారు. కానీ మోదీ ఈటల వైపు చూడలేదు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కేంద్ర మంత్రి పదవి వరించింది. బీజేపీలో ఉంటే తన రాజకీయ ఎదుగుదల ఉండదని భావిస్తున్న ఈటల రాజేందర్ ఎంపీగా ఉన్నప్పటికీ ఢిల్లీలో కూడా తాను ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు అర్థమయింది. బీజేపీలో కొనసాగితే తనకు భవిష్యత్ లోనూ పదవియోగం లభించదని భావించి ఆయన బీజేపీ నుంచి బయటకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని అంటున్నారు. ఈటల రాకను బీఆర్ఎస్ నేతలు కూడా కోరుకుంటుండటంతో ఆయన చేరిక ఎంతో దూరం లేదంటున్నారు.

==================

## ఐఏఎస్ అరవింద్ కుమార్ పై తెలంగాణ హై కోర్టు సీరియస్ ఆదేశాలు పాటించకపోతే జైలుకెళ్లాల్సిందే..

హైదరాబాద్

మూసీ సుందరీకరణలో భూమి కోల్పోయిన వ్యక్తికి ప్రత్యామ్నాయ ప్లాటు కేటాయించడంలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ప్రభుత్వ అధికారులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను మూడు నెలల్లో అమలు చేయకపోతే రెండు వారాల జైలు శిక్ష తప్పదని అర్విందు కుమార్, ప్రసూనాంబలను హెచ్చరించింది. అంతేకాకుండా, జరిమానా కూడా చెల్లించాలని కోర్టు ఆదేశించింది. బాధితుడికి న్యాయం చేయాలనే ఉద్దేశం లేని అధికారుల తీరును కోర్టు తప్పుబట్టింది.

మూసీ సుందరీకరణలో ప్రభుత్వం సేకరించిన భూమికి బదులుగా మరో ప్లాటును ఇస్తామని హామీ ఇచ్చి.. దాన్ని ఉల్లంఘించిన అధికారులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మూడు నెలల్లో కోర్టు ఆదేశాలను అమలు చేయకపోతే రెండు వారాలు జైలుకెళ్లాల్సి వస్తుందంటూ హైకోర్టు.. ఐఏఎస్ అధికారి అర్విందు కుమార్, మరో అధికారిణి ప్రసూనాంబలను హెచ్చరించింది. జైలు శిక్షతో పాటుగా జరిమానా కూడా చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

మూసీ సుందరీకరణలో భాగంగా సేకరించిన భూమికి ప్రత్యామ్నాయంగా 2016లో కేటాయించిన 666.67 చదరపు గజాల ప్లాటును యజమానికి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కానీ మాట నిలబెట్టుకోలేదు. పైగా కోర్టు ప్రశ్నించిన ప్రతి సారి కోర్టు ధిక్కరణను తప్పించుకోవడం కోసం సదరు అధికారులు. ప్లాటు అప్పగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్తూ వస్తున్నారు తప్ప, భూమిని కోల్పోయిన వ్యక్తికి న్యాయం చేయాలన్న ఉద్దేశం వారికి ఏమాత్రం లేదని ఈ సందర్భంగా తెలంగాణ కోర్టు అభిప్రాయపడింది. ఇకపై ఇలా కుదరదని కోర్టు స్పష్టం చేసింది. మూడు నెలల్లోపు ప్లాట్ రిజిస్ట్రేషన్ పూర్తి కాకపోతే దీనికి సంబంధించిన అధికారులు జైలుకెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది.

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక వచ్చాక స్పందిస్తా: మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్: కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆయనకు సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు.

న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## అణుయుద్ధం మొదలైనట్టేనా

ప్రపంచం అణు యుద్ధానికి చేరువలో ఉందా? తాజా పరిణామాలు చూస్తే అదే భయం కలుగుతోంది. మాట్లాడితే తమ దగ్గర అణుబాంబులు ఉన్నాయని మాట్లాడుతున్నారు. ఇరాన్ దగ్గర న్యూక్లియర్ బాంబ్స్ ఉన్నాయో లేవో తెలీదు గానీ.. పాకిస్తాన్ నుంచి తీసుకొచ్చి మరీ ఇజ్రాయెల్‌పై వేస్తాం అనేలా వార్నింగ్ ఇచ్చింది ఇరాన్. మొన్న పాకిస్తాన్ కూడా అలాంటి బెదిరింపులకే దిగి సైలెంట్ అయింది. అంతకు ముందు ఉక్రెయిన్‌తో యుద్ధం సందర్భంగా అవసరమైతే అణుబాంబు తీస్తామన్నారు పుతిన్. దీన్ని బట్టి అర్థమవుతున్నదేంటంటే.. మున్ముందు మిస్సైల్స్, డ్రోన్స్, ఫైటర్ జెట్స్‌తో కాదు అణుబాంబులతో యుద్ధం జరిగేది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధ తీవ్రత రోజురోజుకీ పెరుగుతుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తూ రెచ్చిపోతుంది. అయితే టెల్‌అవీవ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ ఆయుధ తయారీ కర్మాగారాల సమీపంలో నివశించే పౌరులు తక్షణమే ఆ ప్రదేశాలను ఖాళీ చేయాలని తెలిపింది. ప్రజల భద్రత కోసం ఈ చెబుతున్నామని వెల్లడించింది. ఆయుధ తయారీ కేంద్రాల సమీపంలో నివశించే ప్రజలు అందరూ కూడా దయచేసి వెంటనే ఆ ప్రదేశాలను ఖాళీ చేయండి. మళ్లీ చెప్పే వరకు ఆ ప్రదేశాల దగ్గరకు రావద్దు. ఇక్కడ ఉండటం చాలా ప్రమాకరమని తెలిపింది. అయితే టెహ్రాన్‌తో పాటు ఆయుధాలు ఉన్న ప్రతీ చోట కూడా దాడులు జరుగుతాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఖట్జ్ వార్నింగ్ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజయంతో రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడుతుందని, పశ్చిమాసియా కల్లోలం నివారించబడుతుందని ప్రపంచ దేశాలు భావిస్తున్న తరుణంలో ఒక్క రోజులోనే అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించి మంగళవారం నాటికి సరిగ్గా 1000 రోజులు పూర్తి కాగా, రష్యాపై అమాంతంగా అమెరికా దీర్ఘశ్రేణి ఆర్మీ టాక్టికల్ మిసైల్ సిస్టం (ఎటిఎసిఎంఎస్) బాలిస్టిక్ క్షిపణులను ఉక్రెయిన్ ప్రయోగించి దాడులు ముమ్మరం చేయడం విస్మయం కలిగిస్తోంది. ఈ క్షిపణులను ఉక్రెయిన్ యుద్ధంలో వినియోగించడం ఇదే మొదటిసారి. వీటిని వినియోగించుకోడానికి అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ అనుమతించిన స్వల్ప కాలంలోనే ఉక్రెయిన్ అమెరికా క్షిపణులతో రష్యాపై దాడికి పాల్పడింది. ఈ క్షిపణులు రష్యాలోని 300 కిమీ దూరం వరకు లక్ష్యాన్ని సాధించగలవు. 1962 క్యూబా క్షిపణి సంక్షోభం తరువాత ఇంతవరకు అణువివాదం తలెత్తలేదు. మళ్లీ ఇప్పుడు అణువివాదం ముంచుకొస్తోంది. ఈ దాడులకు రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ దేశంపైకి దీర్ఘశ్రేణి క్షిపణుల దాడికి ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతివ్వడమంటే యుద్ధానికి మరింత ఆజ్యం పోయడమేనని ఆయన మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన అణ్వస్త్ర వినియోగానికి సిద్ధమవుతున్నారు. పశ్చిమ దేశాలు తమ దేశంపైకి నేరుగా దాడికి పాల్పడితే అణ్వాయుధాలు ప్రయోగించడానికి వీలుగా అణుమసాయిదాను సవరించారు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశం సాయంతో ఏదేశమైనా తమపై దాడికి పాల్పడితే దాన్ని ఆ కూటమి దాడిగానే పరిగణిస్తామని పుతిన్ హెచ్చరించారు. రష్యా వద్ద వేలాదిగా అణ్వాయుధాలు పోగుపడి ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో అణువార్ హెడ్స్ ఉన్న దేశం రష్యాయే. 1994లో సోవియెట్ నుంచి విడిపోయే సమయానికి ఉక్రెయిన్ వద్ద కూడా భారీగానే అణ్వాయుధాలు ఉండేవి. కానీ రష్యాతో ఒప్పందంలో భాగంగా తన అణ్వాయుధాలన్నిటినీ ఉక్రెయిన్ నాశనం చేసింది. అందుకనే అమెరికాతో పాటు అణ్వాయుధాలు ఉన్న అనేక దేశాల సాయాన్ని ఉక్రెయిన్ ఆకాంక్షిస్తోంది. ఈ పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ అండదండలతో రష్యాపై ఏకంగా ఆరు దీర్ఘశ్రేణి క్షిపణుల్ని ప్రయోగించింది. ఇందులో ఐదింటిని రష్యా కూల్చేసినట్టు, మరో క్షిపణిని నాశనం చేసినట్టు రష్యా ప్రకటించింది. ఇదిలా ఉండగా రష్యా సేనల దూకుడును తగ్గించడానికి ఉక్రెయిన్‌కు మరో ప్రమాదకర ఆయుధాన్ని అందించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించడం విశేషం. తాజాగా యాంటీ పర్సనల్ మైన్స్‌ను ఉక్రెయిన్‌కు ఇవ్వాలని బైడెన్ నిర్ణయించారు. ఇవి ఒక విధంగా మందుపాతరలు అని చెప్పవచ్చు. కీవ్ తమ భూభాగాలను కాపాడుకోవడానికి ఈ యాంటీ పర్సనల్ మైన్స్ బాగా ఉపయోగపడతాయని చెబుతున్నారు. యుద్ధం ముగిసిన తరువాత కూడా వీటిని భూమిలో నుంచి తొలగించకపోతే వేల సంఖ్యలో ప్రజలు చనిపోవడం కానీ, అవయవాలు కోల్పోవడం కానీ జరుగుతుంది. ఇలాంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే నిర్వీర్యం అయ్యేలా టైమ్ సెట్ చేసుకొనేలా ఈ మైన్స్‌ను తయారు చేసినట్టు అమెరికా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ మందుపాతరల తయారీనే తాము నిలిపివేసినట్టు అమెరికా ప్రకటించినా ఇప్పుడు ఉక్రెయిన్‌కు వాటిని అందివ్వడానికి సిద్ధపడడం చెప్పుకోదగిన విషయం. బైడెన్ ఇలాంటి నిర్ణయాలు అకస్మాత్తుగా తీసుకున్నారన్నది ప్రశ్న. చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ రాకుండా అన్ని మార్గాలు మూసివేయడానికే ఈ ప్రయత్నం అన్న అభిప్రాయం ఒకటి వినిపిస్తోంది. బైడెన్ బాధ్యతల నుంచి వైదొలగక ముందే శాంతి ఒప్పందానికి విఘాతం కలిగించడం మరో అభిప్రాయం. తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉక్రెయిన్‌కు సాయం నిలిపివేస్తానని, యుద్ధం ఆపివేస్తానని ట్రంప్ ప్రకటించారు. ఇప్పుడు ఎదురవుతున్న పరిస్థితుల్లో ట్రంప్‌కు తప్పనిసరిగా ఉక్రెయిన్ పక్షాన నిలబడవలసిన పరిస్థితి ఏర్పడేలా బైడెన్ వ్యూహం రూపొందించినట్టు తెలుస్తోంది. అమెరికా తయారీ క్షిపణులను రష్యాపై దాడికి ఉక్రెయిన్ పంపించడంతో రష్యాకు సాయంగా ఉన్న ఉత్తర కొరియా రష్యాకు మరిన్ని ఆయుధాలను పంపించింది. తాజాగా 170 గన్‌లు, 240 రాకెట్లను రష్యాకు ఉత్తర కొరియా తరలించింది. అయితే ఈ ఆయుధాలను వినియోగించే సామర్థం రష్యాకు లేకపోవడంతో వారికి శిక్షణ ఇచ్చేందుకు ఉత్తర కొరియా నుంచి సిబ్బంది అక్కడికి వెళ్లింది. తాజా పరిణామాలతో మూడో ప్రపంచ యుద్ధం సంభవించే ప్రమాదం పొంచి ఉందని యూరప్ దేశాలు భయపడుతున్నాయి. అలాంటి పరిస్థితి తలెత్తితే ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలని స్వీడన్, ఫిన్లాండ్, నార్వే, డెన్మార్క్ తదితర దేశాలు తమ ప్రజలను హెచ్చరించాయి. స్వీడన్ ఇంటింటికీ హెచ్చరికలతో కూడిన 52 లక్షల కరపత్రాలను పంచడం ప్రారంభించింది. ఎవరైనా దాడికి పాల్పడితే దేశ పరిరక్షణకు మనమంతా సమష్టిగా, ధైర్యంగా పోరాడుదాం అన్న నినాదంతో ప్రజలకు పిలుపునిచ్చింది. ఆహారం, మంచి నీళ్లు, ఇతర అవసరాలు నిల్వచేసుకుని ఉంచుకోవాలని ప్రజలను అప్రమత్తం చేశాయి.

# సందడిగా మారిన విశాఖ

విశాఖపట్టణం, జూన్ 20,

విశాఖపట్నం నగరం ఇప్పుడు పండగలా మారిపోయింది. నగరమంతా సందడిగా మారనుండటంతో రెండు రోజుల పాటు అధికారిక సెలవులు ప్రకటించారు. ఒకవైపు ఆరోగ్య చైతన్యాన్ని మిళితం చేసస్తూ యోగా దినోత్సవం జరిగేందుకు సిద్ధమవుతుండగా, మరోవైపు ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు ఊపందుకున్నాయి. బీచ్ రోడ్ నుంచి భీమిలి వరకు చేపలవేటు ఆపేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఆంక్షలు విధించింది. మొత్తానికి విశాఖ వాసులకు ఇది ఓ ప్రత్యేకమైన అనుభూతిగా మిగిలిపోనుంది! విశాఖపట్నం.. అందమైన బీచ్‌లు, ఆహ్లాదకర వాతావరణం, ఇప్పుడు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కేంద్రంగా మారుతోంది. జూన్ 21న జరగనున్న యోగా డే వేడుకలు విశాఖను మరోసారి దేశవ్యాప్తంగా దృష్టిలోకి తెస్తున్నాయి. ఈ వేడుకలు చిన్న మట్టిలో కాదు.. ప్రధాన వేదికగా ఆర్కే బీచ్ రోడ్డునే మలుస్తున్నారు. ఇంత భారీ స్థాయిలో యోగా ప్రదర్శన జరగడం ఇదే తొలిసారి కావొచ్చు! ఈ వేడుకల్లో ప్రత్యేకతేమిటంటే ? దాదాపు 25,000 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేయబోతున్నారు. ఇది నమ్మలేని విషయం లాగే ఉంటుంది కానీ నిజం! ఒకే సమయంలో వేలాది మంది విద్యార్థులు విశాఖ బీచ్ మీద సూర్యుడికి నమస్కారం చేస్తూ యోగా చేస్తే.. ఆ దృశ్యం చూడడానికి దేశమంతా ఎదురు చూస్తోంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రుల బృందం కూడా హాజరుకానుంది. ఇదిలా ఉండగా, ప్రధాని నరేంద్ర మోదీ కూడా యోగా దినోత్సవ సందర్భంగా విశాఖకు రానున్నారు. ఆయన పర్యటన నేపథ్యంలో నగరంలో భద్రతా ఏర్పాట్లు చాలా కట్టుదిట్టంగా చేపట్టారు. ముఖ్యంగా బీచ్ రోడ్ పరిసరాల్లో పోలీసులు, నేవీ, కోస్టల్ సెక్యూరిటీ, ఇంటలిజెన్స్ విభాగాలు కలిసి పటిష్టంగా గస్తీలు పెడుతున్నాయి. ఈ రెండు రోజులు.. జూన్ 20, 21 తేదీల్లో విశాఖపట్నం నగరంలో సెలవులు ప్రకటించడం ద్వారా ట్రాఫిక్, జనసంద్రం వంటి సమస్యలను నివారించేందుకు చర్యలు తీసుకున్నారు. పర్యటనలో ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకూడదనే ఉద్దేశంతో ముందస్తు చర్యల్లో భాగంగా, ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకు చేపల వేటపై నిషేధం విధించారు. అంటే ఈ రెండు రోజులు సముద్రంలో పడవలు కనిపించవు. ఎందుకంటే భద్రతే ముఖ్యం. ఇది మత్స్యకారులకు తాత్కాలిక అసౌకర్యంగా కనిపించినా, దేశ భద్రత పరంగా చూస్తే, అవసరమైన జాగ్రత్తే. ఈ కార్యక్రమాల్లో భాగంగా మరో ప్రాధాన్యత ఇచ్చిన అంశం.. ప్రత్యామ్నాయ వేదికగా ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్‌లో కూడా ఏర్పాట్లు. అంటే మోదీ పర్యటన, వాతావరణ పరిస్థితులను బట్టి వేడుకల వేదికను మార్చే అవకాశం కూడా ఉంటుంది. అధికారులు ఎలాంటి అవాంతరం లేకుండా వేడుకలు సజావుగా జరిగేలా అన్ని కోణాల్లో ప్రణాళికలు సిద్ధం చేశారు.. ఈ వేడుకలు కేవలం యోగా ప్రదర్శనలు మాత్రమే కాదు. ఇది మన సంప్రదాయం, ఆరోగ్య జీవనశైలి, దేశ గౌరవం అన్నీ కలిసొచ్చే సందర్భం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను భాగస్వాములుగా చేయడం ద్వారా ప్రభుత్వం వారి సామాజిక ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పింది. యోగా వంటి సంప్రదాయాన్ని అందరికీ చేరువ చేయడంలో ఇది ఒక చారిత్రక ముందడుగు అని చెప్పొచ్చు. విశాఖ నగరం ప్రస్తుతం పూర్తిగా యోగా మూడ్‌లోకి వెళ్లిపోయింది. రోడ్డులన్నీ శుభ్రంగా మెరిసిపోతున్నాయి. ఫ్లెక్సీలు, డెకరేషన్లు, బీచ్ రోడ్ వెంట ప్రత్యేక ఏర్పాట్లు నగరాన్ని మరోసారి వేడుకల నగరంగా మార్చాయి. అంతే కాదు, కేంద్రం నుండి పలువురు ఉన్నతాధికారులు, యోగా గురువులు, ఆయుర్వేద, నాటురోపతి రంగాల నిపుణులు కూడా విశాఖకు రానున్నారు. సారాంశంగా చూస్తే, ఈ యోగా డే వేడుకలు విశాఖను మరోసారి జాతీయ వార్తలకీ, ప్రపంచ దృష్టికీ తెస్తున్నాయి. బీచ్ సిటీగా మాత్రమే కాకుండా, ఆధ్యాత్మికత, ఆరోగ్య చైతన్యానికి కేంద్రంగా మారుతోన్న విశాఖకు ఇది ఒక పెద్ద గుర్తింపు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, అధికారుల సమర్థ కార్యాచరణ, ప్రజల సహకారం.. ఇవన్నీ కలిసొస్తే విశాఖ నగరానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం ఖాయం. ఇప్పుడైతే చెప్పాలి.. విశాఖలో ఇప్పుడు ప్రతి శ్వాస యోగా శ్వాసే!

# ఏపీలో మావోల కదలికలు

విశాఖపట్టణం, జూన్ 20

ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల అంతమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్లలో మావోయిస్టులకు ద్విముఖ దెబ్బతగులుతూనే ఉంది. వరుస ఆపరేషన్లలో మావోయిస్టు పార్టీ కీలక సెంట్రల్ నేతలు ఒక్కొరు హతమవుతున్నారు. ఛత్తీస్‌గఢ్ అటవీప్రాంతం నుంచి రంపచోడవరం డివిజన్‌వైపు మావోనేతలు ఇటువైపుగా వరుస కట్టడం వారి ఉనికికే ప్రమాదాన్ని తీసుకొస్తుందా అంటే అవుననే అంటున్నారు. పోలీసులు చేపడుతున్న కూంబింగ్‌లో వరుసగా మావోల కీలక నేతలు హతమవుతున్న నేపథ్యంలో జూన్ 18 మావోలకు మరింత పెద్దదెబ్బ తగిలినట్లయ్యింది.. రంపచోడవరానికి 26 కిలోమీటర్లు దూరంలో ఉన్న దేవిపట్నం మండలం కించకూరు కాకవాడ గండి దట్టమైన అటవీప్రాంతంతంలో పోలీసులకు, మావోలకు జరిగిన ఎదురుకాల్పుల్లో కీలక నేతలు మృత్యువాత పడడం సంచలనంగా మారింది. చాలా రోజులుగా రంపచోడవరం పరిసర ప్రాంతాల్లో మావోల కదలిక కూడా అంతంత మాత్రంగా మారిందని అయితే తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ప్రాంతంలో మావోయిస్టులు కదలికలు ఉన్నాయనే తెలుస్తోంది. పోలీసులు, మావోల మధ్య జరిగి ఎదురు కాల్పుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ ఉదయ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రావి వెంకట హరిచైతన్య అలియాస్ అరుణ(మావోయిస్టు నేత చలపతి సతీమణి), ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అంజు మృతి చెందారు. దీంతో రంపచోడవరంలో మావో కదలికలున్నాయన్న విషయం బాహ్య ప్రపంచానికి తెలిసింది.. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులను నిర్మూలించే లక్ష్యంతో పోలీసులు పనిచేస్తుండగా వరుస సంఘటనలతో కీలక సెంట్రల్‌కమిటీ నేతలు దుర్మరణం చెంది పార్టీ కోలుకోలేని స్థితిలోకి వెళ్లింది.. ఈక్రమంలోనే ఏవీబీ నుంచి ఛత్తీస్‌గఢ్ అటవీప్రాంతం మీదుగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోకి వచ్చే రంపచోడవరం డివిజన్‌లోకి మావోయిస్టు పార్టీ కీలక నేతలు వరుస కడుతున్నారని పోలీసలు గుర్తించారు. ఈక్రమంలోనే ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు కీలక నాయకుడిగా ఉన్న చలపతిరావు అలియాస్ చలపతి



కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం డివిజన్ చింతూరు ఏజెన్సీ ప్రాంతం ముక్కాళి అటవీప్రాంతంలో జరిగింది. ఆ తరువాత ఇదే జిల్లాలోని వై.రామవరం ఏజెన్సీ ప్రాంతంలోని యార్లగడ్డ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టు నేతలు మృతిచెందారు. ఈప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలుస్తోంది.. కగార్ ఆపరేషన్‌లో భాగంగా గ్రేహౌండ్స్ బలగాలు రంపచోడవరం డివిజన్ పరిధిలో ఇటీవల కాలంలో విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తుండడానికి కారణం ప్రధానంగా ఈ ప్రాంతంలోకి గత కొంతకాలంగా మావోయిస్టులు వస్తుండడం కారణంగా నిలుస్తోందంటున్నారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతి పరిజ్ఞానంతో మావోయిస్టుల కదలికలపై నిరంతర నిఘా పెట్టిన పోలీసులు దట్టమైన అడవుల్లో మావోల ప్రతీ కదలికను ఇట్టే పసిగడుతున్నట్లు తెలుస్తోంది. దట్టమైన అడవుల్లో సైతం థర్మల్ డ్రోన్ల సాయంతో మావోల కదలికలను పసిగట్టగలుగుతున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం నుంచి అల్లూరి జిల్లాలోని రంపచోడవరం డివిజన్‌లోకి అటవీమార్గం ద్వారా ఇటీవల కాలంలో వచ్చిన పలువురు మావోయిస్టు పార్టీ కీలకనేతలు ఎదురు కాల్పుల్లో మృతిచెందారు. రంపచోడవరం సమీపంలోని మారేడుమిల్లి అటవీప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు ఇద్దరు మృతి చెందడం కూడా మావోలు మరో మార్గంలేని స్థితిలోనే రంపచోడవరం డివిజన్‌లో తలదాచుకుని మృత్యువాతపడ్డారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

## గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

దేవనకొండ జూన్ 20

ఎలాంటి అనుమతులు రాకపోయినప్పటికీ అడ్మిషన్లు ఓపెన్ అయ్యాయని మీ పిల్లలకి బంగారు భవిష్యత్తు ఉంటుందని అసత్య ప్రచారాలు చేస్తున్న "జీనియస్ గ్లోబల్ స్కూల్" యాజమాన్యంపై చర్యలు తీసుకొని తక్షణమే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కే. భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ప్రతినిధి బృందం దేవనకొండ మండల విద్యాశాఖ అధికారి ఎం.ఈ.ఓ 1, 2 లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...మండల కేంద్రమైన దేవనకొండ నందు భారత్ పెట్రోల్ బంకు పక్కనే ఎలాంటి ప్రభుత్వ అనుమతులు రాకపోయినప్పటికీ ప్రైవేట్ స్కూల్ పేరుతో అసత్య ప్రచారం నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. బెంగళూరు బేస్ ప్లే స్కూల్ సిస్టం అని ఎటువంటి క్వాలిఫైడ్ లేని టీచర్లను నియమించుకుంటూ ఇన్స్పైరింగ్ ఫ్యాకల్టీ అంటూ క్వాలిటీ ఎడ్యుకేషన్ అంటూ అడ్వాన్స్ అండ్ ప్లే మెథడ్స్ టీచింగ్ అంటూ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంటుందంటూ రండి కలసి నడుద్దాం అంటూ అసత్య ప్రచారాలు నిలిపివేయాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ముఖ్యంగా దేవనకొండ లో ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకపోయినప్పటికీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. దేవనకొండలో నూతనంగా నిర్మిస్తున్న విద్యాసంస్థ రేకుల షెడ్డులో మరియు పెట్రోల్ బంకు పక్కనే ఉంద. దానికి మాత్రం విద్యాశాఖ అధికారులు అనుమతులు ఉన్నయి అంటు తప్పుడు ప్రచారాలు చేయ్యడం జరుగు తుందన్నారు. అలాగే రంగు రంగుల కరపత్రాలతో, ఫ్లెక్సీలతో తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మరియు విద్యార్థులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రేకుల షెడ్డులో తరగతులు నిర్మిస్తూ ఎటువంటి ప్లేగ్రౌండ్ , వివిధ డిపార్టుమెంట్స్ నుండి అనుమతి పత్రలు లేకపోయినప్పటికీ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవడం చాలా సిగ్గుచేటన్నారు. దీన్ని పూర్తిస్థాయిలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం గా వ్యతిరేకిస్తున్నామన్నారు .ఇప్పటికైనా మోసాలకు పాల్పడుతున్నటువంటి అటువంటి యాజమాన్యాలపై చర్యలు తీసుకోకపోతే అనుమతులు లేని విద్యాసంస్థలపై చర్యలు చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అలా చేయని పక్షంలో ప్రత్యక్ష ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# పాదయాత్రకు రిహార్సల్స్...

విజయవాడ, జూన్ 20,

వైసీపీ అధినేత జగన్ మరొకసారి పాదయాత్ర చేయడానికి సిద్ధమయ్యారు. అందుకోసమే ట్రయల్ గా ఇప్పుడు జిల్లాలను పర్యటిస్తున్నారట. ప్రజల్లో తనకు ఉన్న ఇమేజ్ తగ్గిందా? లేదా? అన్న అంచనాలను వేసుకోవడానికే జగన్ ఈ రకమైన పర్యటనలు చేపట్టినట్లు పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. అన్ని ప్రాంతాల్లో తాను పర్యటించిన తర్వాత పాదయాత్రకు శ్రీకారం చుట్టాలని జగన్ భావిస్తున్నారని తెలిసింది. 2019 ఎన్నికలకు ముందు చేపట్టిన యాత్ర సక్సెస్ అయి అధికారం దక్కడంతో ఈసారి కూడా అదే ఫార్ములాతో వెళ్లాలన్నది జగన్ అభిప్రాయంగా ఉంది. అయితే ఏ సమయంలో పాదయత్ర నిర్వహిచాలన్నది ఇంకా నిర్ణయించకపోయినా 2027 లో యాత్రకు శ్రీకారం చుట్టే అవకాశముందని సీనియర్ నేతలు ఒకరు తెలిపారు. వైఎస్ జగన్ మళ్లీ పాదయాత్రతో జనంలోకి వెళ్లడానికే నిర్ణయించుకున్నారు. రాయలసీమలో తన గ్రాఫ్ పెరిగిందని జగన్ భావిస్తున్నారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరికి వెళ్లినప్పుడు చివరకు తాను ప్రయాణించే హెలికాప్టర్ కూడా ధ్వంసమయింది. అలాగే తిరుపతిలో తొక్కిసలాట జరిగి మరణించినప్పుడు పార్టీ కార్యకర్తలు విపరీతంగా వచ్చారు. ఇక కడప తన సొంత జిల్లా కావడంతో ఈసారి తనకు ప్రజలు అండగా నిలబడతారని భావిస్తున్నారు. కర్నూలు జిల్లాకు వెళ్లినప్పుడు నంద్యాల ప్రాంతంలో కూడా జనం పోటెత్తారు. దీంతో రాయలసీమలో ఇక తనకు ఇబ్బంది లేదని, తిరిగి తన ఇమేజ్ బిల్డప్ అయిందని జగన్ పూర్తిగా విశ్వసిస్తున్నారు. తన పాలనకు, ప్రస్తుతకూటమి పాలనకు బేరీజు వేసుకున్న ప్రజలు క్రమంగా తనవైపునకు సీమలో తిరుగుతున్నారని భావిస్తున్నారు. పొదిలి, పల్నాడు పర్యటనలు సక్సెస్ కావడంతో ఇక ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనలో అనూహ్య స్పందన లభించింది. చివరకు పోలీసులకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ కూడా జరిగింది. జనం హెలికాప్టర్ ల్యాండ్ అయిన దగ్గరనుంచితిరిగి టేకాఫ్ అయ్యేంత వరకూ తన వెంటే ఉండటంతో ఆ జిల్లాపై కూడా భరోసా వచ్చింది. తెనాలి పర్యటనకు వెళ్లినప్పుడు కూడా నం పోటెత్తారు. తాజాగా పల్నాడు జిల్లాలో పర్యటన కూడా ఫుల్లు సక్సెస్ అయిందని వైసీపీ వర్గాలే కాదు అందరూ ఒప్పుకుంటున్నారు. రెంటపాళ్ల గ్రామానికి చేరుకోవాలంటే ఆరు గంటల సమయం పట్టిందంటే అడుగడుగునా జగన్ ను కార్యకర్తలు ఎలా కాళ్లకు అడ్డంపడ్డారన్నది అర్థం అవుతుంది. రాజధాని అమరావతి పక్కన ఉన్న గుంటూరు జిల్లాలో తన పర్యటన గ్రాండ్ సక్సెస్ కావడంతో ఇక జగన్ ఉత్తరాంధ్రతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించాల్సి ఉంది. శ్రీకాకుళం, విశాఖపట్నంలో పార్టీ బలహీనంగా ఉందని జగన్ వివిధ నివేదికల ద్వారా తెప్పించుకుని దానిని సెట్ రైట్ చేసి అక్కడ బలమైన నాయకత్వాన్ని ఏర్పాటుచేసిన తర్వాత ఆ జిల్లాలకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారని తెలిసింది. ఇక గెలుపునకు ఖచ్చితంగా అత్యధిక స్థానాలు సాధించాల్సిన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాల్లో కూడా జగన్ వివిధ దశల్లో పర్యటించిన తర్వాత పాదయాత్ర మొదలు పెట్టాలన్న యోచనలో ఉన్నారు. పాదయాత్ర ద్వారా అయితేనే తాను ప్రజల్లోకి సులువుగా వెళ్లగలనని, వారిని కలుసుకోవడంతో పాటు నేరుగా కనెక్ట్ అయి వారితో ఇంటరాక్ట్ అయితే వచ్చే ఫలితం అనుకూలంగా వస్తుందని జగన్ అంచనా వేస్తున్నారు. దీంతో పాటు పార్టీలో ఎక్కడెక్కడ ఏ రకమైన లోపాలున్నాయన్నది కూడా గుర్తించేందుకు పాదయాత్ర ఉపయోగపడుతుందని జగన్ భావిస్తున్నారు. అయితే ప్రభుత్వంపై ఇంకా బాగా వ్యతిరేకత పెరిగిన తర్వాత మాత్రమే పాదయాత్ర చేపడితే మంచి ఊపు లభిస్తుందని ఆయన భావిస్తున్నారు. అందుకోసమే ముందుగా అన్ని జిల్లాల్లో పర్యటనలు చేసిన తర్వాత మంచి ముహూర్తం చూసుకుని 2027లో పాదయాత్ర మొదలుపెట్టి ఎన్నికల నాటికి పూర్తి చేయాలన్న ఆలోచనలో ఉన్నారని తెలిసింది. ఈసారి కూడా గతంలో మాదిరిగా తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాతనే పాదయాత్ర ప్రారంభించాలని ఆయన భావిస్తున్నారు. పాదయాత్ర రోడ్ మ్యాప్ ఇంకా ఖరారు కాలేదు కానీ బహుశ ఈసారి ఇచ్ఛాపురం నుంచి ఇడుపులపాయ వరకూ జగన్ పాదయాత్ర చేస్తారన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. మరి పాదయాత్ర మరోసారి అధికారాన్ని తెచ్చిపెడుతుందా? లేదా? అన్నది మాత్రంచూడాల్సి ఉంది.

## 5 గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలి : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ జూన్ 20

ఈ నెల 25న 4 రాష్ట్రాల సిఎంలతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సమావేశం ఏర్పాటు చేయాలని, సమావేశంలో 5 గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కోరారు. 5 గ్రామాల్లో వెనక్కి తీసుకొచ్చేలా సిఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని, కరకట్టల ఎత్తు పెంచుకోవాలని, లేకపోతే రక్షణ ఉండదని తెలియజేశారు. భారీ వరదలు వస్తే ఆయా గ్రామాలు మునిగిపోతాయని కవిత పేర్కొన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. 5 గ్రామాల ప్రజలకు అనారోగ్యం వస్తే గుంటూరు ఆసుపత్రికి వెళ్లాలని అన్నారు. సోమాజిగూడ

## టోలి చౌకిలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

హైదరాబాద్

నగర సిపి సివి ఆనంద్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారా అమౌంట్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి,4 ఏసీపీలు, 15 సీఐ,18 ఎస్ఐల తో పాటు 300 మంది పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 300 ఇండ్లను తనిఖీ చేసిన పిమ్మట 28 మంది ఆఫ్రికాకు చెందిన వారి పాస్పోర్ట్స్ తనిఖీ కోసం పోలీస్ స్టేషన్కు తీసుకొని వెళ్లారు. సరైన ధ్రువపత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను కూడా పోలీసులు జప్తు చేశారు. మరో ఇంట్లో అక్రమంగా పెట్టుకున్న సిలిండర్లు కూడా జప్తు చేశారు. పాస్పోర్ట్ వ్యాలిడిటీ సరిగ్గా లేని వారిపై కేసులు చేస్తామని గోల్కొండ ఏసిపి ఫయాజ్ తెలిపారు.

## ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయంటే..?

హైదరాబాద్ జూన్ 20

వారంలోని ఏడు రోజుల్లో దేవుళ్ల పేర్లు చెప్పి కొందరు ఉపవాసం ఉంటారు. ఆధ్యాత్మిక పరంగా ఉపవాసం ఉంటారు కానీ ఇందులో సైన్స్ కూడా దాగి ఉంది. వారంలోని ఏదో ఒక రోజు ఉపవాసం ఉండడం వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయని సైన్స్ కూడా చెబుతోంది. ఉపవాసం వల్ల శరీరం అనేక ప్రయోజనాలను పొందవుతుంది. వారంలోని ఏదో ఒక రోజును ఎంచుకుని ఉపవాసం ఉంటే అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఉపవాసం ఉండడం వల్ల వారం మొత్తం మీద తీసుకునే క్యాలరీల సంఖ్యపై ప్రభావం పడుతుంది. దీంతో శరీరం క్యాలరీల కోసం కొవ్వును కరిగిస్తుంది. దీని వల్ల బరువు తగ్గుతారు. అలాగే వారంలో ఒక రోజు ఉపవాసం ఉంటే ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి.

కొవ్వు కరుగుతుంది..

సాధారణంగా మనం రాత్రి తిన్న తరువాత ఉదయం వరకు మన శరీరం ఖాళీగా మారుతుంది. దీంతో శక్తి కోసం చూస్తుంది. అయితే అలాంటి సమయంలో ఉపవాసం ఉంటే శరీరం శక్తి కోసం కొవ్వును కరిగిస్తుంది. అలా కనీసం మరో 12 గంటల పాటు ఉన్నా చాలు, కొవ్వు కరిగే ప్రక్రియ పెరుగుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన మొండి కొవ్వు సైతం కరిగిపోతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర, తొడల దగ్గర ఉండే కొవ్వు కరుగుతుంది. దీని వల్ల బరువు తగ్గుతారు. కనుక వారంలో ఒక రోజు ఉపవాసం చేసే విధంగా నియమాన్ని పెట్టుకుని కచ్చితంగా దాన్ని పాటించండి. ఎంతో ప్రయోజనం లభిస్తుంది. వారంలో ఒక రోజు ఉపవాసం చేస్తే ఆకలి హార్మోన్లు నియంత్రణలో ఉంటాయి. ఆహారం ఎంత తినాలి అనే విషయంపై నియంత్రణ సాధిస్తారు. దీంతో ఎక్కువ ఆహారం తీసుకోకుండా జాగ్రత్త పడవచ్చు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

షుగర్ లెవల్స్ అదుపులో..

వారంలో ఒక రోజు ఉపవాసం ఉండడం వల్ల క్లోమగంధ్రికి విశ్రాంతి లభిస్తుంది. దీంతోపాటు శరీరం ఇన్సులిన్ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలోకి వస్తాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. అయితే డయాబెటిస్ ఉన్నవారు ఫాస్టింగ్ చేసే సమయంలో మందులను వాడకూడదు. లేదంటే షుగర్ లెవల్స్ మరీ అధికంగా పడిపోతే ప్రాణాంతకం అయ్యే అవకాశాలు ఉంటాయి. ఈ విషయంలో డాక్టర్ సలహా పాటించడం ఉత్తమం. వారంలో ఒక రోజు ఉపవాసం పాటించడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

కీళ్ల నొప్పులు, వాపులకు..

వారంలో ఒక రోజు ఉపవాసం ఉంటే శరీరం తనకు తాను మరమ్మత్తులు చేసుకుంటుంది. పాత కణాల స్థానంలో కొత్త కణాలను నిర్మిస్తుంది. దీంతో అన్ని అవయవాలు మళ్లీ పునరుత్తేజం చెంది యాక్టివ్గా మారుతాయి. ముఖ్యంగా చర్మం మరమ్మత్తులకు గురవుతుంది. కొత్త కణాలు వచ్చి కాంతివంతంగా కనిపిస్తారు. యవ్వనంగా మారిపోతారు. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో ఉండే వాపులు తగ్గిపోతాయి. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. యాక్టివ్గా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. నీరసం, అలసట ఉండవు. ఇలా ఉపవాసం ఉండడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

వీరు చేయకూడదు..

గర్భంతో ఉన్న మహిళలు లేదా పాలిచ్చే తల్లులు ఉపవాసం ఉండడం మంచిది కాదు. టీనేజ్ వయస్సులో ఉన్నవారితోపాటు అంత కన్నా చిన్న వయస్సులో ఉన్నవారు, పిల్లలు కూడా ఉపవాసం చేయకూడదు. టైప్ 2 డయాబెటిస్ ఉంటే డాక్టర్ సూచన మేరకు ఉపవాసం చేయవచ్చు. టైప్ 1 డయాబెటిస్ ఉన్నవారు ఉపవాసం చేయరాదు. కిడ్నీ, లివర్ వ్యాధులు ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు, బీపీ మందులను వాడుతున్నవారు, పోషకాహార లోపం ఉన్నవారు, బరువు తక్కువగా ఉన్నవారు, గౌట్ వంటి సమస్యలు ఉన్నవారు, వయస్సు మీద పడిన వారు ఉపవాసం చేయకూడదు. ఉపవాసం ఉన్న సమయంలో నీళ్లను అధికంగా తాగాలి. ఆకలికి తట్టుకోలేకపోతే తేనె, నిమ్మరసం కలిపిన నీళ్లను తాగుతుండాలి. లేదా కేవలం పండ్లను మాత్రమే తినాలి. ఇలా ఉపవాసం చేస్తే చక్కని ఫలితం ఉంటుంది.

# అమాత్య...కోసం మారారా....

ఏలూరు, జూన్ 20,

దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చాపకింద నీరులా పనిచేసుకుపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఆయన తన నాయకత్వాన్ని మరింతత పటిష్టం చేసుకునే దిశగా అడుగులువేస్తున్నట్లు కనపడుతుంది. వివాదాలకూ దూరంగా ఉంటున్నారంటే చింతమనేనిప్రభాకర్ కు పార్టీ పెద్దల నుంచి ఏదో సూన లాంటిది వచ్చినట్లే కనపడుతుంది. అందుకే చింతమనేని ప్రభాకర్ గత ఏడాది కాలంగా కాంట్రవర్సీ జోలికి వెళ్లకుండా తన పనులను మాత్రం నెరవేర్చుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.చింతమనేని ప్రభాకర్ తెలుగుదేశంపార్టీలో ఫైర్ బ్రాండ్ లీడర్. గతంలో ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఇరుక్కునే వారు. ఆయన వివాదంలో లేకపోతేనే నాడు వార్త అయ్యేది. కానీ నేడు ఏడాది నుంచి తన పనేదో తానుచేసుకుపోతున్నారంటే ఏదో ఉందన్నది పార్టీలోనూ, దెందులూరు నియోజవర్గం టీడీపీ క్యాడర్ లో జరుగుతున్న చర్చ. తెలుగదేశంపార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా చింతమనేని ప్రభాకర్ స్టయిల్ వేరుగా ఉంటుంది. వివాదాలే రాజకీయంగా ఆయన ఎదుగుదలకు అడ్డంకిగా మారాయన్నది వాస్తవం. పార్టీ అంటే పడిచచ్చిపోయే నేత కావడంతో చింతమనేని ప్రభాకర్ ను టీడీపీ నాయకత్వం దూరం పెట్టదు.చింతమనేని ప్రభాకర్ సీనియర్ రాజకీయ నాయకుడు. 2019 ఎన్నికల్లో చింతమనే ప్రభాకర్ దెందులూరు నుంచి ఓటమి పాలయ్యారు. ఆయనపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. ఆ సానుభూతితో పాటు కూటమి హవా కూడా తోడవ్వడంతో 2024 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి అబ్బయ్యచౌదరిపై విజయం సాధించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చింతమనేని ప్రభాకర్ పూర్తిగా సాధుజీవిగా మారారు. గతంలో అధికరారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు చింతమనేనిని ఇలా చూడలేదన్నది పార్టీ కార్యకర్తల నుంచి వినిపిస్తున్న మాట. సన్నిహితుల సూచనలతో... 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని బెదిరించిన వైనం చింతమనేని ప్రభాకర్ ను రాజకీయంగా ఇబ్బందులపాలు చేసింది. అంతేకాదు పార్టీ ప్రతిష్టను కూడా దిగజార్చింది. తర్వాత కూడా ఆయన తగ్గలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయనలో మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. తాను నిత్యం నిత్యం ప్రజల్లో ఉంటూ, సమస్యలను పరిష్కరిస్తున్నా ఎందుకు ఓటమి చెందానన్నది తనకే అర్థంకావడం లేదన్నది చింతమనేని ప్రభాకర్ సన్నిహితులవద్ద వ్యాఖ్యానిస్తుంటారట. అయితే వివాదాల వల్లనే ఆయనను జనం 2019 ఎన్నికల్లో దూరం పెట్టారని సన్నిహితులు చెప్పడంతో ఇప్పుడు ఆయన పెద్దగా కనిపించడం లేదు. అలాగనిపార్టీలోనూ, నియోజకవర్గంలోనూయాక్టివ్ గా లేదని కాదు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ మంచిపేరు తెచ్చుకునే ప్రయత్నం నిరంతరం చేస్తున్నారు. ఒశ్రీబనీ .. 2014 లో పార్టీ గెలిచినప్పుడు చింతమనేని ప్రభాకర్ కు మంత్రి పదవి దక్కకపోవడానికి వివాదాలే కారణమని అంటున్నారుర. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సీనియర్ నేతగా ఉన్న ప్పటికీ ఆయనకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్దగా పదవులు దక్కలేదు. 2009, 2014లో వరనగా దెందులూరు నియోజకవర్గం నుంచి గెలిచిన చింతమనేని ప్రభాకర్ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినా పార్టీ కోసం జెండా వదలలేదు. కార్యకర్తలకు అండగా నిలబడటంలో ముందున్నారు. అనేక కేసులు తనపై నమోదవుతున్నా చింతమనేని ప్రభాకర్ బెదరలేదు. భయపడలేదు. పదవి రావాలంటే కొన్నాళ్ల పాటు కాంట్రవర్సీకి దూరంగా ఉండాలని అధినాయకత్వం చెప్పిన మాటలను ఆయన పాటిస్తున్నారట. తన ప్రత్యర్థి అబ్బయ్య చౌదరిపై కేసులు బనాయించి విదేశాలకు వెళ్లేలా చేసి నియోజకవర్గంపై తన పట్టును మరింత పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# లిక్కర్ లీడర్ల వంతు....

తిరుపతి, జూన్ 20,

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో ఎప్పుడు ఏంజరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకూ ఈ కేసులో తొమ్మిది మంది అరెస్టయ్యారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తో ఇక వరసగా రాజకీయ నేతలు



అరెస్ట్అవుతారన్న ప్రచారం జరుగుతుంది. 2019 నుంచి 2024 మధ్య మద్యంవిక్రయాల్లో పెద్దయెత్తున కుంభకోణం జరిగిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. కొన్ని నెలల నుంచి దీనిపై సుదీర్ఘంగా దర్యాప్తు చేస్తున్న సిట్అధికారులు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇచ్చిన క్లూ ఆధారంగా రాజ్ కేసిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో రాజ్ కేసిరెడ్డి కీలక నిందితుడని పేర్కొన్నారు. ఇదే కేసులో రాజ్ కేసిరెడ్డి, చాణక్య, పైలా దిలీప్, సజ్జల శ్రీధర్ రెడ్డి, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఇక తాజాగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా అరెస్టయ్యారు. ఆయనతో పాటు చెవిరెడ్డి సన్నిహితుడు వెంకటేశ్ నాయుడును కూడా అరెస్ట్ చేశారు. ఇక ఇదే కేసులో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిధున్ రెడ్డి పేరు బాగా ప్రచారంలో ఉంది. మిధున్ రెడ్డి ఇప్పటికే తనను అరెస్ట్ చేయవద్దంటూ ముందస్తు బెయిల్ కోసం న్యాయస్థానాన్నిఆశ్రయించారు. అదే సమయంలో ఈ కేసులో బిగ్ బాస్ పేరు కూడా ప్రముఖంగా వినిపస్తుంది. దీంతో చెవిరెడ్డి తర్వాత ఎవరు అరెస్టవుతారన్న దానిపై ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. లిక్కర్ స్కామ్ కేసులో 37, 38 నెంబరు నిందితులుగా ఉన్నవారిని అరెస్ట్ చేయడంతో ఇక తర్వాత ఎవరన్నది హాట్ టాపిక్ గా మారింది. కోట్లాది రూపాయలను విదేశాలకు తరలించారని ఇప్పటికే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా కేసు నమోదు చేశారు. రిమాండ్ లో ఉన్న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప, రాజ్ కేసిరెడ్డిలను విచారించారు. మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ కూడా దర్యాప్తు చేస్తుంది. అయితే చెవిరెడ్డి అరెస్ట్ తో రాజకీయ నేతల అరెస్ట్ ల పర్వం ప్రారంభమయినట్లే కనిపిస్తుంది. ఇక దీంతో తర్వాత మిధున్ రెడ్డి ని అదుపులోకి తీసుకుంటారా? లేక అంతకంటే అత్యున్నత స్థాయి వ్యక్తిని అరెస్ట్ చేస్తారా? అని వైసీపీ నేతల్లో టెన్షన్ మొదలయింది.

# జూలై 1 నుంచి అంగన్వాడీలో మార్పులు

తిరుపతి, జూన్ 20

ఆంధ్రప్రదేశ్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార పంపిణీ విధానంలో మార్పులు రానున్నాయి. కేంద్రం ఫేస్ రికగ్నిషన్ గుర్తింపును తప్పనిసరి చేసింది. జూలై 1 నుంచి ఇది అమల్లోకి రానుంది. 3-6 ఏళ్ల పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ఇది వర్తిస్తుంది. పౌష్టికాహారం పంపిణీలో మరింత పారదర్శకత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇకపై అంగన్వాడీ కేంద్రాల్లో ఆహారం తీసుకునే పిల్లల వివరాలను నమోదు చేస్తారు. ఆగస్టు 1 నుంచి గర్భిణులు, పిల్లల నమోదులో కూడా ముఖ గుర్తింపు తప్పనిసరి. ఈ మేరకు కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ చేసింది.పోషణ ట్రాకర్లో ఫేస్ రికగ్నిషన్ ఆధారిత సేవలను అమలు చేయనున్నారు. ఈ నెల 30 నుంచి లబ్ధిదారుల ప్రొఫైల్లో ఫేస్ అథెంటికేషన్ ఫీచర్ అందుబాటులోకి వస్తుంది. దీంతో పౌష్టికాహారం పంపిణీ సమయంలో ఈఖీూ (ఫోటో క్యాప్చరింగ్, ఈ-కేవైసీ) తప్పనిసరి అవుతుంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కొత్త విధానం వల్ల ఆహార పంపిణీలో మరింత కచ్చితత్వం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం మరో వినూత్నమైన ఆలోచన చేసింది.. అంగన్వాడీ సెంటర్ల కోసం కంటెయినర్లను వాడుకలోకి తీసుకొస్తోంది. రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల కోసం పక్కా భవనం కట్టాలంటే ఎక్కువ సమయం పడుతోంది. అందుకేప్రభుత్వం కంటెయినర్లలో సెంటర్లను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే పార్వతీపురం మన్యంలోని గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలను కంటెయినర్లలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా అంగన్వాడీ కేంద్రాల కోసం కంటెయినర్లను సిద్ధం చేశారు అధికారులు. వీటిలో రెండు గదులు, బాత్రూమ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. దీని కోసం రూ.10 లక్షలు అవుతోందని అధికారులు చెబుతున్నారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే ఆహారం గురించి కీలక నిర్ణయం తీసుకున్నారు. వారికి మరింత రుచికరమైన, ఎక్కువ పోషకాలుండే ఆహారం అందించాలని నిర్ణయించారు.. ఈ మేరకు 3-6 ఏళ్ల వయసున్న పిల్లలకు మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు చేస్తున్నారు. ప్రతివారం రెండు రోజులు మధ్యాహ్నం వేళ ఎగ్ ఫ్రైడ్రైస్తో పాటుగా అదేరోజు



ఉదయం టిఫిన్లో ఉడికించిన శనగలు అందిస్తారు. అన్ని కూరలు, పప్పులో మునగ పొడిని వినియోగిస్తారు.. బాలామృతంలోనూ చక్కెర స్థాయిని తగ్గించి కొన్ని మార్పులు చేయాలని నిర్ణయించారు. అంతేకాదు బాలామృతంలో మార్పులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. పిల్లలకు అందించాల్సిన పోషకాలతో బాలామృతంలో మార్పులు చేసే బాధ్యతను అక్షయపాత్రకు అప్పగించారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో అంగన్వాడీలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.

## ఛత్తీస్గఢ్ లో ఎన్ కౌంటర్.. ఇద్దరు మావోయిస్టులు మృతి

రాయ్ పూర్ జూన్ 20

ఛత్తీస్గఢ్ రాష్ట్రం కాంకేర్ జిల్లాలో శుక్రవారం ఎన్ కౌంటర్ జరిగింది. చోటే భేథియాలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరగడంతో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలం నుంచి మందుగుండు సామాగ్రి, ఎకె 47 రైఫిళ్లను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇవాళ తెలుగు రాష్ట్రాల్లో మావోయిస్టులు బంద్ కు పిలుపునిచ్చారు. తెలంగాణ-ఛత్తీస్గఢ్ సరిహద్దులో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. భద్రాచలం ఏజెన్సీలో విస్తృత తనిఖీలు చేపట్టారు. దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడుకు రాత్రివేళ ఆర్ టిసి బస్సులు, ప్రైవేట్ వాహనాలు నిలిపివేశారు. ఏజెన్సీలో కూంబింగ్ కొనసాగుతుంది.

## వారం పది రోజుల్లో రైతు భరోసా విడుదల

గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఇందిరమ్మ గృహాల 2 వ విడుత 2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు ప్రొసీడింగ్స్ ను మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అందించారు

ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను అందించి పేద ప్రజల గుండెల్లో నిలిచారు. పేద ప్రజల అభివృద్ధికి సీఎం కంకణం కట్టుకున్నారు కోవిడ్ సమయంలో వైద్యం కోసం ప్రజలు ఇబ్బంది పడ్డారు. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. అంతకంటే ఎక్కువ ఖర్చు అయితే సీఎం రిలీఫ్ ఫండ్ రిలీప్ పండు ద్వారా ఇస్తున్నామని అన్నారు.

900 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చాము. గజ్వేల్ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తా. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ద్వారా లబ్ధి చేకూరుతుంది. మానిఫెస్టోలో లేలున్న 13 వేల కోట్ల తో



సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. వర్షాకాలంలో పేద ప్రజలు ఇబ్బంది పడరాదని చౌక ధరల దుకాణాల ద్వారా ఒకే సారి 3 నెలల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాము. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతు భరోసా సాయం వారం పది రోజుల్లో రైతులందరికీ ఖాతాలోకి వస్తుంది. సొంతం ఇల్లు ఉండాలనే పేద ప్రజల కోరిక మేరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా బీద ప్రజలకు సాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని అన్నారు.

5 లక్షలతో 600 ఫీట్ల వరకు మాత్రమే ఇళ్ళు నిర్మించుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అర్హులు అందరికీ రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంది. విద్య, వైద్య, ఇండ్లు, ఇరిగేషన్, మౌలిక వసతులు కల్పన తదితర అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆర్థికంగా ప్రభుత్వానికి ఎంత ఇబ్బంది ఉన్న మెదక్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రిగా జిల్లా అభివృద్ధి చేస్తా. దాదాపు 3000 ఇండ్లు గజ్వేల్ లో సాంక్షన్ చేసాము 600 చదరపు ఫీట్ల కంటే ఎక్కువ కట్టుకోరాదు. 200 ఉచిత విద్యుత్ యూనిట్ల స్కీమ్ కింద రాని వారు అప్లయ్ చేసుకువాలి. 500 గ్యాస్ స్కీమ్ రాని అర్హత ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవాలి. జిల్లాలో సమస్యలుంటే సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

జిల్లా కలెక్టర్ కే. హైమవతి మాట్లాడుతూ సొంత ఇంటిని కలిగి ఉండడం ప్రజలందరికీ కల ఆ కలను నెరవేరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజల పక్షాన ధన్యవాదాలు. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఇండ్లను ఆరు నెలల పూర్తిచేసుకుని పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, గాజ్వెల్ ఆర్డీఓ చంద్రకళ, హోసింగ్ పీడీ దామోదర్ రావు, గాజ్వెల్ ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, వంటిమామిడి ఏఎంసి చైర్మన్ విజయ మోహన్, కుకునూరుపల్లి ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 26 నుండి గుట్ట మండలంలో గ్రామ టాస్కా కమిటీలు

యాదగిరిగుట్ట, జూన్ 20-

ఈనెల 26వ తేదీ నుండి యాదగిరిగుట్ట మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించి గ్రామ టాస్కా కమిటీలను నియమిస్తామని మండల టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ) అధ్యక్షుడు ముదుంబై మోహనాచార్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీల నియామకాలతో ఆయా గ్రామాలలో నివసిస్తున్న వయోజనుల సమస్యలు స్థానికంగానే దాదాపుగా పరిష్కారం అవుతాయని అన్నారు . వృద్ధులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను రూపొందించాయని అయితే వాటి గురించి తగు ప్రచారం లేకపోవడంతో అవగాహన కొరవ డిందన్నారు . అదేవిధంగా వయోజనులకు చట్టపరంగా ఉన్న హక్కులను వినియోగించుకోవాలని తద్వారా సమస్యల నుంచి ఉపశమనం పొందాలన్నారు. ఈ సందర్భంగా మండల టాస్కా ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి మాట్లాడుతూ అన్ని గ్రామాలలో నిర్వహించిన అవగాహన సదస్సుల వివరాలను వెల్లడించారు. అవి సంపూర్ణంగా విజయవంతం అయ్యాయని అన్నారు. గ్రామ కమిటీల ఏర్పాటుకు వయోజనులలో ఉత్సాహం వ్యక్తం అయిందన్నారు. కార్యవర్గ సమావేశంలో యాదాద్రి బోనగిరి టాస్కా జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాగి సహదేవు , నాయకులు కలకుంట్ల బాల్ నరసయ్య, ఎం నరసింహారెడ్డి, నూకల సుధాకర్ రెడ్డి, గంగసాని హనుమంతరావు, కోల ఆంజనేయులు, సూదగాని గోపాల్, గుంటి యాదగిరి, ఎరుకల స్వామి, దూశెట్టి బాలరాజు గౌడ్, గుండ్లపల్లి మల్లేశం గౌడ్, వెలిశాల బ్రహ్మచారి ,పులుగం బాలరాజు, గౌడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గజరాజుల బారి నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించండి...

### పంటపొలాలను, ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోండి..

### అటవీశాఖ అధికారులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..

చిత్తూరు

ఇటీవల కాలంలో.. చిత్తూరు పార్లమెంటు పరిధిలో.. గజరాజులు బీభత్సం సృష్టిస్తున్న నేపథ్యంలో.., అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది.. వారి ప్రాణాలకు భద్రత కరువైంది. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులు గ్రహించి, రైతుల రక్షణకు కల్పించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సంబంధిత అధికారులకు సూచించారు. అదే సమయంలో ఏనుగుల బారి నుండి పంట పొలాలు, ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు.,.

చిత్తూరు పార్లమెంటు పరిధిలో అడవులకు సమీపంలో ఉన్న పంట పొలాల పై గజరాజులు విరుచకపడుతూ... బీభత్సం సృష్టిస్తున్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు... శుక్రవారం ఢిల్లీ నుంచి స్పందించారు. ఏనుగుల రాకను అడ్డుకునేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినా.., ఏదో మార్గాన అడవుల నుంచి ఏనుగులు జనావాసాల్లోకి వస్తూ అలజడి సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీశాఖ అధికారులు కూడా ఆమేరకు జాగ్రత్తలు తీసుకుంటున్నా.. గజరాజులు తమ ఉనికిని చాటుతూ రైతన్నలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. దీంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొందరు రైతులైతే ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడుకునేందుకు తమ ప్రాణాలనే ఫణంగా పెడుతూ..,వారి కుటుంబాలను వీధిన పడేస్తున్నారని ఎంపీ దగ్గుమళ్ళ ఆవేధన వ్యక్తం చేశారు. ఏనుగుల దాడుల నుంచి తమకు రక్షణ కల్పించాలని రైతులు తనకు మొరపెట్టుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇదే అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం ద్వారా సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అటవీశాఖ అధికారులు కూడా గజరాజుల బారి నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించాలని, ప్రాణనష్టం జరగకుండా చూడాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.

# బనకచర్ల ప్రాజెక్టు చుట్టూ రాజకీయం

హైదరాబాద్, జూన్ 20,

బనకచర్ల ప్రాజెక్టు అనగానే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద ప్రాజెక్టుగా చర్చల్లో నలుగుతోంది. అయితే ఇది రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బకొట్టే రాజకీయాస్త్రంగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రాజెక్టు విషయంలో తమ వైఖరిపై కుండబద్దలు కొట్టినట్లు వ్యవహరిస్తున్నాయో, ప్రత్యర్థులను దెబ్బకొట్టేందుకు కూడా అదే పట్టుదలతో వ్యవహారం నడుపుతున్నాయి. ఈ ప్రాజెక్టు అటు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు వర్సెస్ జగన్మోహన్ రెడ్డి మధ్య, ఇటు తెలంగాణలో రేవంత్ రెడ్డి వర్సెస్ కేసీఆర్ మధ్య పొలిటికల్ వార్‌గా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అంతర్గతంగా రాజకీయ దుమారం రేపుతోన్న బనకచర్ల ప్రాజెక్టును రాజకీయంగా ఎలా ఉపయోగపడుతుందా అన్న కోణంలోనే నేతలు ఆలోచన ఉన్నట్టు స్పష్టమవుతోంది. బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రేవంత్ రెడ్డి, ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు తీరని నష్టంగా అభివర్ణిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ అధినేత కేసీఆర్ అని పదే పదే చెబుతున్నారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ చేసిన ద్రోహంగా చిత్రీకరించి, ప్రజల్లో కేసీఆర్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం ఆరోపణలే కాకుండా, కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నాటి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో గోదావరి జలాలపై రహస్య ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. 2017, 2019లో జరిగిన సమావేశాలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తున్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించడానికి అంగీకరించారన్నది రేవంత్ రెడ్డి ప్రధాన ఆరోపణ. ఇది తెలంగాణ ప్రయోజనాలను కాలరాయడమే కాకుండా, తెలంగాణను వెన్నుపోటు పొడవడమే అని కేసీఆర్‌పై ధ్వజమెత్తుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ద్రోహిగా కేసీఆర్‌ను చిత్రీకరించి రాజకీయంగా దెబ్బకొట్టే వ్యూహంతో రేవంత్ ముందుకు సాగుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు బీఆర్ఎస్ చెబుతున్నప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే గోదావరి జలాలు తరలింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. గతంలో ఓ మాట, ఇప్పుడు ఓ మాట మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరికి ఇది నిదర్శనమని రేవంత్ రెడ్డి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు అనుమతులు రాకుండా చూస్తామని ప్రకటించారు. టెక్నికల్‌గా, పొలిటికల్‌గా, లీగల్‌గా అడ్డుకుంటామని చెబుతున్నారు. తద్వారా తెలంగాణ పరిరక్షకుడిని తానేనని రేవంత్ రెడ్డి చెప్పకనే చెబుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తాను తెలంగాణ పరిరక్షకుడిగా, కేసీఆర్‌ను తెలంగాణ ద్రోహిగా చిత్రీకరించడమన్నది రేవంత్ రెడ్డి వ్యూహంలో భాగమని చెప్పవచ్చు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందాన రేవంత్ రెడ్డి రాష్ట్రంలో తమ ప్రత్యర్థి అయిన బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తూనే, అటు జాతీయ స్థాయిలో బీజేపీని కూడా ఈ ప్రాజెక్టు విషయంలో దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు అడ్డుకునే విషయంలో అఖిలపక్ష సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ఆహ్వానిస్తే హాజరు కాలేదని రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ పట్ల చిత్తశుద్ధి లేదని ఆక్షేపించారు. ఈ సమావేశం జరుగుతున్నప్పుడే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను రహస్యంగా కలవడం వెనుక మతలబేంటని ప్రశ్నలు సంధిస్తున్నారు. తెలంగాణ ప్రయోజనాలకు కిషన్ రెడ్డి ఆటంకంగా మారారన్న విమర్శలు చేశారు. మోదీ–చంద్రబాబు బంధం కోసమే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి ఆంధ్రాకు వత్తాసు పలుకుతున్నట్లు రేవంత్ విమర్శలు చేశారు. తద్వారా బీజేపీ కూడా తెలంగాణ వ్యతిరేక పార్టీగా చూపించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేయడం గమనార్హం. తెలంగాణలో బనకచర్ల ప్రాజెక్టు రాజకీయ మంటలు రేపుతుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ ప్రాజెక్టు రాజకీయాస్త్రంగా మారింది. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ సస్యశ్యామలంగా మారుతుందని చెబుతోన్న చంద్రబాబు, తానే రాయలసీమ పరిరక్షకుడిగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత వై.ఎస్. జగన్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిందని చంద్రబాబు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతులు పొందే విషయంలో జగన్ ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరించారన్నది ప్రధాన ఆరోపణ. జగన్ ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రయోజనాలను విస్మరించారని చెబుతున్నారు. జగన్ తన సొంత జిల్లా కడపకే ఏం చేయలేనిది, రాయలసీమ ప్రాంతానికి ఏం చేస్తారన్నది చంద్రబాబు ప్రశ్న. తద్వారా జగన్ రాయలసీమకు ద్రోహిగా జగన్‌ను ఎత్తిచూపే ప్రయత్నాలు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రారంభించారు. తమ ప్రభుత్వం రాగానే రాయలసీమ ప్రయోజనాలను పరిరక్షించేందుకు బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం విషయంలో దూకుడుగా తాము ముందుకు వెళుతున్నామనే సంకేతాలు ఇచ్చేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారు.

ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ప్రయోజనాలు ఇవే

.తాము అధికారం చేపట్టగానే తెలంగాణ ప్రయోజనాలను రక్షించేందుకు బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను కాపాడేందుకే బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరతామని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పుకుని రాజకీయంగా ప్రజల మన్ననలు పొందే అవకాశం కలిగింది. అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపి కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను కాలరాసే పద్ధతిలో వ్యవహరించారని, తెలంగాణ వ్యతిరేకిగా అభివర్ణించే అవకాశం ఈ ప్రాజెక్టు కల్పించింది. కేసీఆర్‌తో ఉన్న స్నేహ బంధం వల్లే జగన్ రాయలసీమ ప్రయోజనాలు మరిచిపోయి, ఈ ప్రాజెక్టు కట్టే విషయంలో అలసత్వం ప్రదర్శించారని, రాయలసీమ ద్రోహిగా జగన్‌ను చిత్రీకరించే అవకాశం చంద్రబాబుకు ఈ ప్రాజెక్టు కల్పించింది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తమ రాష్ట్రాల్లో సెంటిమెంట్ రేపే ఉత్ప్రేరకంగా బనకచర్ల ప్రాజెక్టు మారింది. ప్రాంతీయ సెంటిమెంట్ ద్వారా లబ్ధి పొందే అవకాశం ఇరు రాష్ట్రాల సీఎంలకు కలగడానికి కారణం బనకచర్ల ప్రాజెక్టే. బనకచర్ల ప్రాజెక్టుపై నిరంతరం చర్చ పెట్టడం ద్వారా అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీలపై ప్రజలు విశ్వాసం కోల్పోయేలా చేసే అవకాశం కల్పించిందీ ప్రాజెక్టు. ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ప్రజలను తమ వైపు తిప్పుకునే అవకాశం ఈ ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలకు అవకాశం కల్పించిందనడంలో సందేహం లేదు. బనకచర్ల ప్రాజెక్టును రెండు రాష్ట్రాల సీఎంలు ప్రధాన రాజకీయ అంశంగా మార్చడం ద్వారా రాజకీయ అజెండాను వారే డిసైడ్ చేస్తున్నారు. ఈ ఉచ్చులో ప్రతిపక్షాలు పడిపోవడం వల్ల పాలనా వైఫల్యాలు, హామీల అమలు వంటివి చర్చకు రాకుండా చూసే వ్యూహాన్ని అమలు చేసే అవకాశం కల్పించిందీ బనకచర్ల ప్రాజెక్టు. ఓ రకంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీలను ఆత్మరక్షణలోకి పడవేసేలా చేసిందీ బనకచర్ల.

# ఆరోగ్యకర ఆనందానికి సాధనం

ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసిక ఒత్తిడి దూరం అవుతుందని. మానసిక ప్రశాంతతో పాటు పలు రోగాలు తగ్గుముఖం పడతాయని బ్రాహ్మణ కొట్కూర్ టిడిపి నాయకుడు మిల్ట్రీ సురేష్ అన్నారు. ప్రతి ఒక్కరు యోగా క్రియలు ఆచరించి ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. తాంత్రిక బౌద్ధ శాఖ అయిన వజ్రాయానంలో యోగాసనాలకు, ప్రాణాయామానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. బౌద గ్రంథమైన దీర్ఘాని కాయంలో వీటి ప్రస్తావనలు ఉన్నాయి. సాంఖ్య సిద్ధాంతం పునాదిగా బౌద్ధం ద్వారా ప్రభావితుడైన పతాంజలి మహర్షి యోగా సూత్రములు అనే గ్రంథం రచించి యోగాను ఎనిమిది అంగాలలో కూడిన సమగ్ర సాధనంగా రూపొందించారు. వేదాలను ప్రమాణాలుగా భావించే భారతీయ షట్ ( ఆరు) అస్తిక దర్శనాలతో యోగా దర్శనం ఒకటి, సాంఖ్య సిద్ధాంతం ఆత్మను పురుషులు అని పదార్థాన్ని ప్రకృతి అని వ్యవహరిస్తూ అవి రెండూ అంతిమ సత్యాలని నమ్ముతుంది. శుద్ధ చైతన్య స్వరూపుడైన పురుషులు పదార్థ జనతమైన చిత్తంతో చెందే సంయోగం కారణంగా వివిధ చిత్తవృతుల మెంటల్( మోడిఫికేషన్ )కు లోన్ అవుతాడని తన స్వభావ సిద్ధమైన వివేక జ్ఞానాన్ని కోల్పోతాడని, చిత్తవృత్తులను నిరోధించి, వివేకా జ్ఞానం పొందడం ద్వారా మోక్షాన్ని సాధించే మార్గమే యోగమని మిలిటరీ సురేష్ అన్నారు

# అవినీతితో నిండిన ఐదు శాఖలు

హైదరాబాద్, జూన్ 20, (

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న వారు ఉద్యోగం వస్తే బాగా లంచాలు తీసుకుని సంపాదించుకోవచ్చు అని భావిస్తున్నారు. అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు ఇదే ధోరణితో ఉన్నారు. రాబోయే అవినీతి విస్పృంకల రూపం దాల్చే ప్రమాదం ఉంది. : లంచం.. అవినీతి.. ఇవి దేశాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత ప్రమాదకరమైన జబ్బు. ఇది ఉగ్రవాదం కన్నా భయంకరమైనది. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగి అంటే.. ప్రజలకు సేవ చేయాలని అనుకునేవారు. కానీ నేడు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న వారు ఉద్యోగం వస్తే బాగా లంచాలు తీసుకుని సంపాదించుకోవచ్చు అని భావిస్తున్నారు. అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు ఇదే ధోరణితో ఉన్నారు. రాబోయే అవినీతి విస్పృంకల రూపం దాల్చే ప్రమాదం ఉంది. ఇక ప్రజలు కూడా లంచం ఇస్తేనే ప్రభుత్వ శాఖల్లో పని అవుతుంది అన్న భావన పెరుతోంది. ప్రభుత్వ శాఖల్లో ఏ పని కావాలన్నా లంచం ఇవ్వాల్సిందే. డబ్బులు ఇస్తేనే అధికారులు పని చేస్తున్నారు. కొన్ని శాఖల్లో ఈ లంచం వందల రూపాయల్లో ఉంటే కొన్ని శాఖల్లో వేలు, తర్వాత లక్షలు, కోట్లలో కూడా ఉంది. ఇక ప్రజలు కూడా లంచాలు ఇస్తేనే పని అవుతంది అన్న బావనలో ఉన్నారు. కొందరు ధైర్యంగా ఏసీబీకి పట్టిస్తున్నారు. కఠిన శిక్షలు లేకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగుల తీరులో మార్పు రావడం లేదు. ఇక తెలంగాణలో అన్ని శాఖల్లో అవినీతి జరుగుతోంది. ఆ శాఖ ఈ శాఖ అనే తేడా లేకుండా ఎందెందు వెతికినా అవినీతి విస్తరించింది. అయితే కొన్ని శాఖల్లో విపరీతంగా ఉంది. ఎక్కువ అవినీతి జరిగే ఐదు శాఖలు ఇలా ఉన్నాయి.

రెవెన్యూ శాఖ..

భూమి రిజిస్ట్రేషన్, ఆస్తి బదిలీలు, భూ సంబంధిత సమస్యలలో అవినీతి ఆరోపణలు తరచూ వినిపిస్తాయి. భూ రికార్డుల సవరణలు, లైసెన్స్‌లు, క్లియరెన్స్‌లలో లంచాలు ఇవ్వడం లేదా అక్రమ లావాదేవీలు జరగడం వంటి ఫిర్యాదులు ఉంటాయి.

పౌర సరఫరాల శాఖ:

రేషన్ కార్డుల పంపిణీ, సబ్సిడీ పథకాలు మరియు ఆహార ధాన్యాల సరఫరా వంటి కార్యకలాపాలలో అవినీతి ఆరోపణలు ఎదురవుతాయి. సబ్సిడీల దుర్వినియోగం లేదా నకిలీ లబ్ధిదారుల సష్టి వంటి సమస్యలు తలెత్తవచ్చు.

ఎక్సైజ్ శాఖ..

మద్యం లైసెన్స్‌లు, చట్టవిరుద్ధమైన మద్యం వ్యాపారం, ఎక్సైజ్ రెవెన్యూ సేకరణలో అవినీతి ఆరోపణలు ఉంటాయి. ఈ శాఖ మద్యం, మాదక ద్రవ్యాలకు సంబంధించిన చట్టాలను అమలు చేస్తుంది, ఇక్కడ లంచాలు లేదా అక్రమ కార్యకలాపాలు జరిగే అవకాశం ఉంది.

రవాణా శాఖ..

వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ, రోడ్ టాక్స్ సేకరణలో అవినీతి ఆరోపణలు సాధారణం. అక్రమ రవాణా లేదా నిబంధనలను ఉల్లంఘించడానికి లంచాలు ఇవ్వడం వంటి సంఘటనలు నమోదవుతాయి.

మున్సిపల్ శాఖ:

భవన నిర్మాణ అనుమతులు, జోనింగ్ క్లియరెన్స్, మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులలో అవినీతి ఆరోపణలు తలెత్తుతాయి. కాంట్రాక్టులు, టెండర్‌లలో అవకతవకలు జరిగే అవకాశం ఉంది.

# యోగాతో ఒత్తిడి

నందికొట్కూరు

యోగాతో మానసిక ఆరోగ్యం సాధ్యమని సచివాలయం సిబ్బంది. అశోక్ మరియు లోకేష్ అన్నారు. నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్ మేజర్ పంచాయతీ పరిధిలో పొదుపు మహిళసంఘాలను భాగస్వాములను చేసి వారితో యోగాసనాలు చేయించారు. అనంతరం మహిళా సంఘాలతోమాట్లాడుతూ ఎనిమిది అంగాలు కలిగిన యోగ సాధానాను అష్టాంగ యోగం అంటారు. వాటిలో మొదటి ఐదు బహిరంగ సాధనాలని, మిగిలిన మూడు అంతరనీగ సాధానాలని పేర్కొంటారు. యమ నియమాలు సాధకులకు నైతిక క్రమశిక్షణ చేకూర్చితే ఆసన్న ప్రాణాయామాలు సాధకుల శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆసనం అంటే శరీరాన్ని ఒకే స్థితిలో నిశ్చలంగా వంచగలగడం. ప్రాణామయ సాధన అంటే మనం పిలిచే ప్రాణవాయువులను వివిధ విధాలుగా బిగబట్టి, వదులుతూ చేసే ఆయామం ప్రత్యహారం, అంటే సాధకుల తమ పంచేంద్రియాలను మనసును విషయ వాంఛలకు దూరంగా ఉంచడం. మనసును నిరంతరం ఒకే విషయం మీద లగ్నం చేయడాన్ని ధ్యానం అని పిలుస్తారు. ఈ సందర్భంగా యోగాతో కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది లోకేష్, అశోక్, పొదుపు మహిళ సంఘాల బుక్ కీపర్ కే.శంకరాచారి. మరియు తదితరులు పాల్గొన్నారు.

# అరెస్ట్ చేద్దామా... వద్దా... మధనంలో రేవంత్ సర్కార్

హైదరాబాద్, జూన్ 20, (

ఫార్ములా ఈ రేసు నిర్వహణలో అక్రమాలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ రెండోసారి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించింది. కేటీఆర్ అరెస్టుకు రంగం సిద్ధమవుతున్నట్లే అన్న ప్రచారం తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా సాగుతోంది. అయితే ఇది కాంగ్రెస్ కుట్రలో భాగమని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా బీఆర్ఎస్ పార్టీ చెబుతుంటే; అవినీతిని వెలికి తీసి, పారదర్శక ప్రభుత్వం తమదని, అందులో భాగమే ఈ విచారణలని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. అయితే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ లాభనష్టాలను అంచనా వేసుకునే ఏ పనైనా చేస్తాయన్నది మాత్రం వాస్తవం. లండన్‌కు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్' తో కలిసి 4 సంవత్సరాలపాటు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసును నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎఫ్ఈఓ, గ్రీన్‌కో గ్రూప్‌ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. మొదటి రేసు 2023 ఫిబ్రవరి 11న జరిగింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 10న రెండో విడత రేసు జరగాల్సి ఉంది. కానీ 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రెండో రేసును ప్రభుత్వం రద్దు చేసింది. ఒప్పందంలోని షరతులను కాంగ్రెస్ సర్కార్ తప్పుబట్టింది. ఆర్థిక లావాదేవీలలో అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా విదేశీ కంపెనీకి రూ. 55 కోట్లు చెల్లించారని ఈ రేసును రద్దు చేసింది. దీనికి కారణమైన అధికారులను, నాటి మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసి విచారణకు పిలిపించిందిమున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా కేటీఆర్ ఈ మొత్తాన్ని హెచ్ఎండీఏ ద్వారా చెల్లింపులు జరపాలని ఆదేశించారని, క్యాబినెట్, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా ఈ లావాదేవీ జరిగిందన్నది ఆరోపణ. అంతే కాకుండా, ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నప్పుడు, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోలేదన్నది మరో ఆరోపణ. సరైన అనుమతులు తీసుకోకపోవడం వల్ల హెచ్ఎండీఏకు రూ. 8.06 కోట్లు అదనపు పన్నుల భారం పడిందని ఏసీబీ తన ఫిర్యాదు పత్రంలో పేర్కొంది. దీనిపై ఇప్పటికే ఏసీబీ రెండు సార్లు మాజీ మంత్రి కేటీఆర్‌ను పిలిపించి విచారణ జరిపింది. అయితే ఈ కేసులో ఏ పార్టీకి ఏం లాభం, ఏం నష్టం జరుగుతుందో చూద్దాం. బీఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని, ఇందులో కేసీఆర్ కుటుంబ సభ్యులు భారీగా లబ్ధిపొందారని కాంగ్రెస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. తాము అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులపై విచారణ జరుపుతామని ప్రతీ వేదికపైనా చెప్పారు. అందుకు అనుగుణంగా, ఓ వైపు కాళేశ్వరం ప్రాజెక్టుపైన, విద్యుత్ కొనుగోళ్ల విషయంలో కేసీఆర్ పైన, హరీశ్ రావు పైన; ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో కేటీఆర్ పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోటీసులు జారీ చేసి విచారణ జరిపింది. ఇది ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నామని చెప్పుకోవచ్చు. తాము చెప్పినట్లే పారదర్శకమైన పాలన అందిస్తున్నామని ప్రజలకు చెప్పుకునే అవకాశం కలుగుతుంది. పాలనలో జరిగే లోపాలను ఈ రాజకీయపరమైన కేసుల ద్వారా కప్పి పుచ్చడమే కాకుండా, ఇతర అంశాలపై ప్రజల మనసులు మళ్లించే వెసులుబాటు ఉంటుంది. అంతే కాకుండా, ఓటుకు నోటు కేసు విషయంలో తనను జైల్లో పెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకారం తీర్చుకున్నట్లవుతుంది. తద్వారా తన రాజకీయ శత్రువులకు స్పష్టమైన సంకేతం పంపే వీలు కలుగుతుంది. దీని ద్వారా ప్రతిపక్ష నేతలను, పార్టీలో తనకు పోటీగా ఉండే నేతలపైన సీఎం రేవంత్ రెడ్డి పైచేయి సాధించే వీలుంటుంది. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, పార్టీలో ట్రబుల్ షూటర్ హరీశ్ రావుపై కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడం, అందులో అవినీతి జరిగిందని రేవంత్ సర్కార్ ఆరోపణలు, మరోవైపు లిక్కర్ కేసులో కవిత జైలుకు వెళ్లి రావడం గులాబీ పార్టీని గుక్కతిప్పుకోలేకుండా చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఫార్ములా ఈ రేస్ కార్ వ్యవహారంలో కేసు నమోదు కావడం పార్టీని తీవ్ర నిరాశలోకి నెడుతోంది. పార్టీలో నెంబర్ టూ నేతపై కేసులు, విచారణ పార్టీ ప్రతిష్ఠను దెబ్బ తీస్తాయి. కేటీఆర్ ప్రతిష్ఠకు మచ్చగా మారవచ్చు. పార్టీ కార్యకర్తలు నైతికంగా దెబ్బతింటారు. ఇలాంటి కేసులు, న్యాయస్థానాల చుట్టూ తిరగడంపై దృష్టి పెట్టాల్సి వస్తుంది. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, బలోపేతం చేసే వ్యూహాలకు పదునుపెట్టే సమయం ఉండదు. మానసిక ఒత్తిడికి గురికావాల్సి వస్తుంది. ఇవన్నీ వ్యక్తిగతంగా కేటీఆర్ కు, పార్టీ భవిష్యత్తుకు నష్టం కలిగించే అంశాలు. ఈ కేసుల నుంచి బయటపడితే కేటీఆర్‌కు పెద్ద ఎత్తున ప్రజల సానుభూతి లభిస్తుంది. అన్యాయంగా కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం జైలుకు పంపిందన్న ప్రజల సానుభూతి కేటీఆర్ పై వెల్లువెత్తుతుంది. కాంగ్రెస్ రాజకీయ వేధింపులు అని ఆ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేక భావజాలాన్ని రేకెత్తించవచ్చు. "జైలుకెళతా" అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో ఆయన లీడర్‌షిప్‌ను బలోపేతం చేయవచ్చు. ఈ కేసులో తన తప్పు లేదని ఆధారాలు చూపి బయటపడితే ఆ పోరాట పటిమ వల్ల కేటీఆర్ పటిష్టమైన నాయకుడిగా మరింత ఎదిగే అవకాశం ఉంది. ఈ విచారణలను ఎదుర్కోవడం వల్ల బలమైన నాయకుడిగా రూపొందడం జరుగుతుంది. తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ అధికార మార్పిడి చోటు చేసుకున్న తర్వాత జరుగుతున్న రాజకీయాలివి. ఇందులో అవినీతి జరిగిందా లేదా అన్నది పక్కన పెడితే, ప్రతీకార రాజకీయాలకు మాత్రం ఇది మూలంగా చెప్పవచ్చు. ప్రతిపక్షాలను బలహీనపర్చడానికి అధికార పక్షం వాడే ఆయుధంగా రానున్న రోజుల్లో ఈ కేసులు మారవచ్చు. ఒకవేళ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఇలాంటి కేసులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ కీలక నేతలు సైతం సిద్ధపడాల్సి వస్తుంది. ఈ వ్యవహారం అంతా తెలంగాణ రాజకీయాలపైన, రాజకీయ నాయకుల భవిష్యత్తుపైన తీవ్ర ప్రభావం చూపే అవకాశం రానున్న రోజుల్లో ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# 650 ఫోన్ల ట్యాపింగ్...

## జెట్ స్పీడ్ లా విచారణ

హైదరాబాద్, జూన్ 20,

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1 ప్రభాకర్ రావు అమెరికా నుంచి భారత్‌కు రావడంతో.. విచారణ జెట్ స్పీడ్‌లో కొనసాగుతుంది. ఇప్పటికే పలుమార్లు సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్ రావు.. గురువారం మరోసారి విచారణకు వెళ్లారు. దాదాపు 8 గంటలపాటు సుదీర్ఘంగా ప్రశ్నించారు సిట్ అధికారులు. మావోయిస్టుల సానుభూతిపరులని వందల మంది ఫోన్లను ట్యాపింగ్ చేసినట్టు గుర్తించారు. అయితే ఆ లిస్ట్ లో ఒక్కరిపై కూడా కేసులు నమోదు కాలేదు. అప్పుడు మావోయిస్టు సానుభూతిపరులు ఎలా అవుతారంటూ ప్రభాకర్ రావును సిట్ ప్రశ్నించింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు బాధితుల నుంచి సిట్ అధికారులు వాంగ్మూలాలు నమోదు చేసుకున్నారు. మరికొంతమందిని విచారించారు. ఈ క్రమంలో ఇవాళ మరోసారి సిట్ ముందుకు వెళ్లనున్నారు ప్రభాకర్ రావు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు. 2023 నవంబర్ 15న 650 మంది ఫోన్లు ట్యాప్ చేసిన వ్యవహారంపై ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. మావోయిస్ట్ సానుభూతిపరుల పేరుతో రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తించింది. పదవీ విరమణ పొందిన తర్వాత.. ఓఎస్డీగా ఉన్న ప్రభాకర్ రావును.. గత ప్రభుత్వ హయాంలో.. ఫోన్ లీగల్ ఇంటర్ సెప్షన్ డిజిగ్నేటెడ్ అథారిటీగా నియమించడంపైనా సిట్ విచారిస్తోంది. డిజిగ్నేటెడ్ అథారిటీ హోదాలో కేవలం.. 7 రోజులు మాత్రమే అనుమానిత ఫోన్లపై నిఘా పెట్టాలి. 7 రోజుల తర్వాత ఫోన్ కాల్స్‌పై నిఘా పెట్టాలంటే.. రివ్యూ కమిటీ అనుమతి పొందాలి. కానీ గడువు ముగిసినా.. ఎలాంటి అనుమతులు లేకుండా.. ఇష్టమొచ్చినట్లుగా.. చట్ట విరుద్ధంగా ఫోన్ల ట్యాపింగ్‌కు పాల్పడినట్లు గుర్తించారు. నిందితులు, బాధితుల వాంగ్మూలాల ఆధారంగా విచారణ. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిందితులు, బాధితులు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా ప్రభాకర్ రావును విచారిస్తున్నారు. ఇప్పటికే.. 650 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరుపై ఆయనేం చెబుతారన్నది నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తు బృందం ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పని ప్రభాకర్ రావు. ప్రభాకర్ రావు విషయంలో సిట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన



విచారణకు సహకరించక పోవడం వల్ల.. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నారు. ఆయనకు ఇచ్చిన రిలీఫ్‌ని రద్దు చేయాలని కోరనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు నాంపల్లి కోర్టులో పిటిషన్ వేసే అవకాశం ఉంది. త్వరలోనే.. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ స్టేట్‌మెంట్‌ని కూడా పోలీసులు నమోదు చేయనున్నారు. ప్రభాకర్ రావు టీం వందల పెన్ డ్రైవ్స్ కొనుగోలు చేసి.. ప్రభాకర్ రావు టీం వందల పెన్ డ్రైవ్స్ కొనుగోలు చేసి కాల్స్ రికార్డ్ చేసి వాటిని కాపీ చేసి కావలసిన వారికి ఇచ్చినట్టు సిట్ గుర్తించింది. ఆ పెన్ డ్రైవ్ లు ఎవరెవరికి ఇచ్చారనే దానిపై ప్రభాకరావ్ ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో ఆ పెన్ డ్రైవ్ లు దొరికితే కీలక సాక్ష్యాలుగా మారనున్నాయి. ప్రభాకర్‌రావు విచారణకు సహకరించకపోతే సుప్రీంను ఆశ్రయించనున్న సిట్. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావుకున్న రిలీఫ్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్ట్‌ను కోరనున్నారు సిట్ అధికారులు. ఇప్పటికే ప్రభాకర్ రావు వాంగ్మూలాన్ని రికార్డ్ చేసిన అధికారులు ఆయన ఇచ్చిన కీ డీటెయిల్స్ ఆధారంగా ప్రణీత్ రావును విచారించారు. కొట్టివేయాలని కోరనున్న సిట్ బృందం. అటు ఫోన్ ట్యాపింగ్ మంటలు ఏపీని చుట్టేశాయి. వైవీ సుబ్బారెడ్డి వద్ద ట్యాప్ అయిన తన ఆడియో ఉందని బాంబు పేల్చారు షర్మిల. ఈ విషయం నిజమో కాదో తన కుటుంబసభ్యుల మీద ప్రమాణం చేసి చెప్పాలని డిమాండ్ చేశారు. వైవీ చేతికి ఆ ఆడియో ఎలా వచ్చింది? వైవీని విచారణకు పిలిస్తే అసలు విషయాలు వెలుగుచూస్తాయని షర్మిల డిమాండ్ చేశారు

====================

## ఆ ఆలయాలకు కూడా కల్తీ నెయ్యే సరఫరా

తిరుపతి. జూన్ 20,

తిరుమలలోని లడ్డూ ప్రసాద తయారీకి కల్తీ నెయ్యిని సరఫరా చేసిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేస్తోన్న విచారణలో ఆశ్చర్యకర వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన ఉత్తరాఖండ్కు చెందిన భోలేబాబా డెయిరీ తిరుపతి నగరంలోని ఓ చిన్న డెయిరీని అడ్డం పెట్టుకుని రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలకు కల్తీ నెయ్యిని పంపినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.ప్రముఖ దేవాలయాలకూ కల్తీ విజయవాడ దుర్గమ్మ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, ద్వారకా తిరుమల వంటి పుణ్యక్షేత్రాలకూ భోలేబాబా సంస్థనే పరోక్షంగా నెయ్యిని సరఫరా చేయించినట్లు నిర్ధరణకు వచ్చారు. తిరుపతిలో డెయిరీకి కమిషన్లు చెల్లించి ఆ కంపెనీ పేరుతోనే కల్తీ నెయ్యిని పంపినట్లు అధికారులు విచారణలో తేల్చారు.

## భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా టీడీపీ అధినేత , ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణికి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు.ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు. 'భువనేశ్వరి! మీ ప్రేమ.. బలం మా కుటుంబానికి పునాది. ప్రతి ఒడిదుడుకులలో మీరు నా పక్కనే ఉన్నారు.. జీవితంలో నా భాగస్వామిగా మిమ్మల్ని పొందినందుకు నేను నిజంగా కృతజ్ఞుడను.. మీరు మా జీవితాలకు వెలుగు. మీ దయ, ప్రజల పట్ల మీకున్న శ్రద్ధ, వ్యాపారం, ధాతృత్వం రెండింటిలోనూ మీ హృదయపూర్వక నాయకత్వం మా అందరికీ స్ఫూర్తినిస్తాయి' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

## యోగా దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

విశాఖపట్నం జూన్ 20,

అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 21న విశాఖ బీచ్రోడ్డులో నిర్వహిం చనున్న కార్యక్రమానికి సుమారు ఐదు లక్షల మందిని సమీకరించాల ని భావిస్తోంది. ఈ మేరకు మంత్రు లు, ఉన్నతాధికారులు నగరంలోనే మకాం వేసి ఎప్పటికప్పుడు సమీక్ష లు నిర్వహిస్తున్నారు. మరోవైపు బీచ్రోడ్డులో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఇప్పటికే పచ్చటి మ్యాట్లు వేయడం ప్రారంభించారు. కొన్ని చోట్ల ఇరువైపులా, మరికొన్నిచోట్ల ఒక వైపు మ్యాట్లు వేశారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటుచేశారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకూ బీచ్రోడ్డు పొడవునా 268 కంపార్టుమెంట్లు ఏర్పాటుచేస్తున్నారు. ప్రతి కంపార్టుమెంటులో ఒక వేదిక నిర్మించారు. కంపార్టుమెంటులో ఉండే వారితో వేదికపైనుండే శిక్షకుడు యోగాసనాలు వేయిస్తారు.

## 6ఆర్మీ అధీనంలో ఉన్న ప్రాంతంలోకి అక్రమంగా చొరబడిన నలుగురు వ్యక్తులు అరెస్ట్

సికింద్రాబాద్

తిరుమలగిరిలోని మిలిటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ మెకానికల్ ఇంజనీరింగ్ జూబ్లీ గేటు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతూ ఫోటోలు వీడియోలు తీసుకున్న నలుగురు వ్యక్తులను (ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు) తిరుమలగిరి పోలీసులు అరెస్టు చేసారు. రాకేష్ కుమార్, ఆశిష్ కుమార్, ఆలియా అబ్బీ, నగ్మభానూ ఎంసిఈఎంఈ టెక్నో చౌక్ గేటు లోకి ప్రవేశించారు. నకిలీ గుర్తింపు కార్డులు వేసుకొని వైమానిక దళ అధికారి అని నమ్మించి ఎలాంటి అనుమతి లేకుండా ఆర్మీ రహస్య ప్రాంతాల ఫోటోలు వీడియోలు చిత్రీకరిస్తుండగా వారిని సెంట్రీలు ప్రశ్నించారు. మిలిటరీ రహస్య ప్రాంతాల విషయాలపై కీలక సమాచారాలు, ఫోటోలు, వీడియోలు తీసుకోవడం పట్ల పలు అనుమానాలు రేగాయి. సెంట్రీలు పై అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే వారిని అదుపులోకి తీసుకొని ఎయిర్ ఫోర్స్ ఇంటలిజెన్స్, సదరన్ కమాండర్ బెటాలియన్ ఇంటెలిజెన్స్, టాసా ప్రతినిధులు విచారంచారు. లెఫ్టినెంట్ కల్నల్ ఫిర్యాదుతో తిరుమలగిరిలో కేసు నమోదు చేసారు.

## వృద్ధ దంపతులను బురిడీ కొట్టించిన కేటుగాడు

### గ్యాస్ ఇప్పిస్తానని రూ. 1500 కాజేసిన వైనం లబోదిబోమంటున్న బాధితులు.. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

యాచారం: గ్యాస్ సిలిండర్ తీసుకునేందుకు గ్యాస్ ఏజెన్సీకి వెళ్లిన వృద్ధులను ఒక్కేటుగాడు బురిడీ కొట్టించాడు. వృద్ధ దంపతుల నుండి రూ. 1500 కాజేసీ పరారయ్యాడు. ఈ సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన నక్క పండరీ, పార్వతమ్మ దంపతులు

యాచారం మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్దకు గ్యాస్ సిలిండర్ తీసుకునేందుకు వెళ్లారు. అయితే అప్పటికే భోజన సమయం కావడంతో సిబ్బంది షటర్ కిందికి తీసి లోపల భోజనం చేస్తున్నారు. దీంతో వృద్ధ దంపతులు ఏజెన్సీ బయటే ఉన్నారు. వారిని గమనించిన ఒకేటుగాడు వారి వద్దకు వచ్చి గ్యాస్ సిలిండర్ ఇప్పిస్తానని రూపాయలు 1500 వారి నుండి తీసుకున్నాడు. నేను మీ ఇంటికి పంపిస్తా మీరు వెళ్లిపోండి అని చెప్పారు. ఆయన వాళ్ళు వెళ్లిపోకుండా అతని చుట్టే గమనిస్తున్నారు అదే సమయంలో అగాధకుడు గ్యాస్ బండి తీసుకొస్తా అని బైక్ స్టార్ట్ చేసుకొని వెళ్ళిపోయాడు తర్వాత భోజనం అయిపోయినా సిబ్బంది ఆఫీస్ సెట్టర్ ఓపెన్ చేయగా ఆ వృద్ధులు గ్యాస్ సిబ్బంది దగ్గరికి వెళ్లి మీ సిబ్బంది గ్యాస్ ఇస్తానని 1500 తీసుకున్నారు ఇవ్వండి సార్ అని అడగగా మేము లంచ్ చేస్తున్నాము అందుకే షెటర్ బందు చేసినాము మేము తీసుకోలేదు ఎవరు తీసుకున్నారని సీసీ కెమెరా ఫుటేజీ చూడగా గుర్తుతెలియని వ్యక్తులు మోసం చేసి ముసలి వాళ్ళ వద్ద 1500 దోచుకెళ్లినట్లు గుర్తించారు దీంతో ఇండియన్ గ్యాస్ యజమాని.సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు దీనిపై విచారణ చేసి కేటుగాన్ని కొన్ని పట్టుకోవాలని వృద్ధదంపతులు. ఇండియన్ గ్యాస్ యజమాన్యం శ్రీకాంత్ రెడ్డి. కోరుతున్నారు. అదేవిధంగా ఇండియన్ గ్యాస్ వినియోదారులు ఎప్పుడైనా ఆఫీసు లోపల సిబ్బంది కి మాత్రమే డబ్బులు ఇవ్వాలని ఇతరులు ఎవరు గ్యాస్ ఇప్పిస్తానని అడిగిన నగదు ఇవ్వవద్దని లబ్ధిదారులందరికీ తెలియజేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

హయత్ నగర్

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం పెద్ద అంబర్పేట్ వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న రామావత్ మాన్ సింగ్ (43) మృతి చెందాడు. విధులు ముగించుకుని తొర్రూర్ లోని తన నివాసానికి వెళుతుండగా, పెద్ద అంబర్పేట్ వద్ద ముందు వెళ్తున్న టిప్పర్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో సడన్ బ్రేక్ వేయడంతో ప్రమాదం జరిగింది. దీంతో మాన్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు డెడ్ బాడీని ఉస్మానియా హాస్పిటల్ తరలించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు

## హైదరాబాద్ నగరంలో మరో ఫ్లై ఓవర్.

హైదరాబాద్, జూన్ 20

హైదరాబాద్ ట్రాఫిక్‌కి గుడ్‌బై చెప్పే రోజులు దగ్గరపడుతున్నాయి. ఒకేసారి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే ఫ్లైఓవర్‌లు, ర్యాంప్‌లు, అండర్‌పాస్‌లు హైదరాబాద్ నగర రూపాన్ని మార్చేస్తున్నాయి. తాజాగా, కొండాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు వెళ్లే మార్గంలో 'శిల్పా లేఅవుట్ ఫేజ్-2 ఫ్లైఓవర్' నిర్మాణం పూర్తి కావచ్చింది. ఈ నెల 28వ తేదీన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ప్రస్తుత నగర పరిస్థితుల్లో ఇది చాలా మంచి వార్తగా నగరవాసులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులకు ఇది సాఫ్ట్‌వేర్ కారిడార్‌లో బిగ్ రిలీఫ్‌గా మారనుంది. ఈ ఫ్లైఓవర్‌కు మాజీ మంత్రి, ప్రజాకవి, మాస్ నాయకుడిగా గుర్తింపు



పొందిన పి. జనార్దన్ రెడ్డి (పీజెఆర్) పేరు పెట్టడం మరో విశేషం. ప్రజల్లో తనదైన ముద్ర వేసిన ఈ నేత పేరు మీదుగా ఓ ప్రధాన మార్గాన్ని అభివృద్ధి చేయడం పీజేఎన్ఆర్ మిత్రులకు గర్వకారణంగా మారింది. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రత్యేకతలు ఇవే ఇది సుమారు 2 కిలోమీటర్ల పొడవునా నిర్మించబడింది. హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అమలు చేస్తున్న వ్యూహాత్మక రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద రూ.172 కోట్ల వ్యయంతో ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి మధ్య ట్రాఫిక్ క్లియర్‌గా సాగేందుకు ఇది కీలకం కానుంది. ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడమే కాకుండా, దాని పరిసరాల్లో సుందరీకరణ పనులు, స్ట్రీట్ లైటింగ్, సోషల్ వాల్ ఆర్ట్ వంటి వాటిని కూడా త్వరగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. అలాగే, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా అన్ని పనులను జూన్ 28కి ముందు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మొత్తం ఎన్ని ఫ్లైఓవర్లు ఉన్నాయంటే? ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 35కి పైగా ఫ్లైఓవర్లు ఉన్నాయి. వీటిలో చాలావరకు ఋఖీఆఖ కింద నిర్మించబడ్డవే. గత ఏడేళ్లలో హైదరాబాద్ ట్రాఫిక్ స్మార్ట్‌గా మారడానికి జీహెచ్ఎంసీ, ఊఖీఆఅఒలు ఎంతో కీలకంగా పనిచేశాయి. 2024 చివరి నాటికి మరో 8-10 ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, అండర్‌పాస్‌లు పూర్తి కానున్నాయి. దీని ద్వారా ట్రాఫిక్‌ను మరింత సులభతరం చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. గచ్చిబౌలి మధ్య ప్రయాణ సమయం 20 నిమిషాల నుంచి 5 నిమిషాలకు తగ్గే అవకాశం ఉంది. రోజు ప్రయాణించే లక్షలకు పైగా ఐటీ ఉద్యోగులకు ఊరట లభించనుంది. సమీప ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోకి రాకపోకలు సులభం కానున్నాయి. ట్రాఫిక్ వల్ల వృథా అయ్యే ఇంధనం, సమయాన్ని ఆదా చేస్తుంది. వాహనాల వేగాన్ని తగ్గించకుండా నిరీక్షణ లేకుండా ప్రయాణించేందుకు వీలవుతుంది. ఫ్యూచర్ హైదరాబాద్ ? ఫ్లైఓవర్ హబ్! హైదరాబాద్ ఇప్పుడు మెట్రో, మల్టీలెవల్ జంక్షన్, స్మార్ట్ ఫ్లైఓవర్‌ల నగరంగా పేరుగాంచుతోంది. రాబోయే రోజుల్లో మెట్రో రూట్లతో పాటు, రింగ్ రోడ్డు ప్రాజెక్టులతో పాటు మరిన్ని స్మార్ట్ కనెక్టివిటీలు వచ్చే అవకాశాలున్నాయి. ఫ్లైఓవర్‌లు వేగంగా పూర్తవుతున్న తీరును చూస్తే.. ట్రాఫిక్‌తో వేదన భరించాల్సిన రోజులు ముగిసినట్టే అనిపిస్తుంది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా అడుగులు వేస్తోంది జీహెచ్ఎంసీ. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రారంభంతో నగరంలోని ముఖ్య మార్గాల్లో రద్దీ తగ్గుతుంది. ముఖ్యంగా ఐటీ హబ్ పరిధిలో ఇది కీలకమవుతుంది. హైదరాబాద్ నగరాన్ని వరల్డ్ క్లాస్ మాడల్‌గా తీర్చిదిద్దేందుకు జరుగుతున్న ఈ మార్పులు నిజంగా అభినందనీయమని నగరవాసులు అంటున్నారు.

## ఎల్బీ స్టేడియంలో యోగా దినోత్సవానికి కౌంట్ డౌన్

హైదరాబాద్

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 24 గంటల కౌంట్డౌన్ అట్టహాసంగా ప్రారంభమైయింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హైదరాబాద్ వాసులు హజరయక్యారు. ఎల్బీ స్టేడియం ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభతో వెలుగులీనుతోంది. కిషన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత మన భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన అద్భుత బహుమతి యోగా..ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలు, ఆ దేశాధినేతలు, ఆ దేశాల ప్రభుత్వాల ఆధ్వర్యంలో యోగాను గుర్తించి, ఆచరిస్తున్నారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన అంశం. ప్రధాని నరేంద్ర మోదీ యోగాను ప్రపంచానికి పరిచయం చేసినందుకు తెలంగాణ గడ్డ నుంచి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అన్ని ప్రాంతాల్లో వేడుకలు జరుపుకోవాలి. ఈరోజు యోగా 24 గంటల కౌంట్ డౌన్ వేడుకలను ఎల్బీ స్టేడియంలో నిర్వహించుకుంటున్నాం.రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలుగు నేల విశాఖపట్నంలో 5 లక్షల మందితో కలిసి యోగాలో పాల్గొనడం సంతోషకరం. తెలుగు ప్రజలు గర్వించాల్సిన విషయమని అన్నారు.

# కేబినెట్ చుట్టూ కాళేశ్వరం...

కరీంనగర్, జూన్ 20,

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ...

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ వేదికపై తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇస్తూ, ఈ ఆరోపణలను ఖండించారు.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ?స్టేజ్ నీటిపారుదల పథకంగా గుర్తింపు పొందింది. గోదావరి నదిపై నిర్మితమైన ఈ ప్రాజెక్టు, తెలంగాణలో 18.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 టీఎంసీల తాగునీరు, 16 టీఎంసీల పారిశ్రామిక నీటిని అందించడానికి రూపొందించబడింది. 2016లో భూమి పూజతో ప్రారంభమై, 2019లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిని జాతికి అంకితం చేశారు. అయితే, ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.80 వేల నుంచి రూ.1.47 లక్షల కోట్లకు పెరగడం, అలాగే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నిర్మాణ లోపాల ఆరోపణలు వివాదాస్పదమయ్యాయి.

కేబినెట్ ఆమోదం.. వివాదం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందని ఆరోపించడం రాజకీయ రగడకు కారణమైంది. ఈ వ్యాఖ్యలు, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పారదర్శకత లేకుండా నిర్ణయాలు తీసుకుందనే సందేశాన్ని ఇవ్వడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తాయి. దీనికి సమాధానంగా, ఈటెల రాజేందర్, కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మాణం దేశంలో ఎక్కడా జరగలేదని, అలాంటి ఆరోపణలు నిరాధారమని వాదించారు. ఈటెల, అప్పటి కేబినెట్‌లో ఉన్న ముగ్గురు మంత్రులు (ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నవారు) స్పష్టత ఇవ్వగలరని సవాల్ విసిరారు.ఈటెల రాజేందర్, కేసీఆర్ కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి నిర్ణయం కేబినెట్‌లో చర్చించబడిందని, ఆమోదం పొందిందని గట్టిగా చెప్పారు. ఈ వాదనలు, ప్రాజెక్టు నిర్మాణంలో పారదర్శకత ఉందని, అన్ని చట్టబద్ధమైన ప్రక్రియలు పాటించబడ్డాయని సూచిస్తున్నాయి. అయితే, ఈటెల సవాల్‌లోని "దేశంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటన ఉందా?" అనే ప్రశ్న, ఈ ఆరోపణల చుట్టూ రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయనే అభిప్రాయాన్ని బలపరుస్తోంది.రేవంత్ రెడ్డి ఆరోపణలు, బీఆర్ఎస్ ప్రభుత్వంపై అవినీతి, అక్రమ నిర్ణయాల ఆరోపణలను బలపరచడానికి భాగంగా కనిపిస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ విచారణ, నిర్మాణ లోపాలు, అవినీతి ఆరోపణలతో కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ వ్యాఖ్యలు రాజకీయంగా బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికి ఉద్దేశించినవిగా అర్థమవుతోంది. అయితే, కేబినెట్ ఆమోదం లేని నిర్మాణం అనే ఆరోపణకు స్పష్టమైన ఆధారాలు లేని పక్షంలో, ఇది కేవలం రాజకీయ విమర్శగానే మిగిలే అవకాశం ఉంది.ప్రస్తుతం, జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, డిజైన్ లోపాలు, ఆర్థిక అంశాలపై విచారణ జరుపుతోంది. ఈ కమిషన్ ఇప్పటికే ఇంజనీర్లు, రిటైర్డ్ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి సాక్ష్యాలు సేకరించింది. కేసీఆర్, హరీశ్ రావు, ఈటెల రాజేందర్ వంటి రాజకీయ నాయకులను కూడా విచారించింది. ఈ విచారణ ఫలితాలు, కేబినెట్ ఆమోదం సహా ప్రాజెక్టు నిర్ణయ ప్రక్రియలోని సత్యాసత్యాలను వెల్లడి చేయవచ్చు.డిజైన్ మార్పులు: ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరంగా రీడిజైన్ చేయడం, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బ్యారేజీ స్థలం మార్చడం.ఆర్థిక అంశాలు: రూ.1.47 లక్షల కోట్ల వ్యయం, కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లుల చెల్లింపు.నిర్మాణ లోపాలు: మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన బ్లాకులు, ఇసుక కొట్టుకుపోవడం వంటి సమస్యలు.

ఎవరికి లాభం?

కాళేశ్వరం వివాదం, తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న శక్తి ప్రదర్శనలో ఒక భాగంగా కనిపిస్తోంది. కాంగ్రెస్, ఈ ప్రాజెక్టును బీఆర్ఎస్ అవినీతికి ప్రతీకగా చిత్రీకరిస్తూ, ప్రజల్లో తమ పాలనా సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. మరోవైపు, బీఆర్ఎస్, కాళేశ్వరం ప్రాజెక్టును తమ పాలనలో సాధించిన గొప్ప విజయంగా చూపించి, ఈ ఆరోపణలను రాజకీయ కుట్రగా పేర్కొంటోంది. ఈటెల రాజేందర్, బీజేపీ నేతగా ఉంటూ బీఆర్ఎస్‌కు మద్దతుగా మాట్లాడటం, రాజకీయ సమీకరణాల్లో మరో కోణాన్ని జోడిస్తోంది.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం:పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూన్20: దేశంలో పుట్టిన యోగా విశ్వ వ్యాప్తం కావడంతో భారతీయులందరికీ గర్వకారణమని , యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని వరంగల్ జిల్లా కోర్టు సూపరింటెండెంట్ ఆకుతోట ఇందిరా, పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు అన్నారు. అనంతరం జూన్ 21 అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం బాలసముద్రంలోని చిల్డ్రన్ పార్కులో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆకుతోట ఇందిరా, ఈగ వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ యోగా మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన ఒక అమూల్యమైన బహుమతి అని చెప్పవచ్చని , యోగా మనసు, శరీరం, ఆలోచన, క్రియల ఐక్యతను సూచిస్తుందని తెలిపారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని ఇది మీతో, ప్రపంచంతో, ప్రకృతితో ఏకత్వం అనే భావనను కనుగొనే మార్గం" అని అన్నారు. ప్రతి వ్యక్తిత్వాన్ని, వికాసానికి యోగా ఎంతో గొప్పగా సహాయపడుతుందని, ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని పెంచుతుందని అన్నారు. అదే విధంగా యోగా సాధకులు ధ్యానం చేయడం వలన నిలకడతో ఉండాలని యోగా సాధనతో మనిషి చురుకుగా ఉండడమే కాకుండా మానసిక ప్రశాంతతను , ఉత్సవాన్ని పొందుతారని తెలియజేశారు. ప్రతి మనిషి తన దైనందిన జీవితంలో యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక రోగాలైనా బిపి, షుగర్, అల్సర్, అస్తమా వివిధ రకాల నొప్పుల నుండి విముక్తి కలుగుతుందని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ తన ఆరోగ్యం కోసం యోగా చేయడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు మానసిక నరాల సమస్యలు రాకుండా నివారిస్తుందని యోగా ఎంత ఎక్కువగా సాధన చేస్తే మానసిక ప్రశాంతత అంతగా పెరుగుతుందని యోగా ఆసనాల వలన రక్తప్రసరణ మెరుగుపడుతుందని సూచించారు. ప్రతి రోజూ యోగా సాధన చేయడం వలన ఆరోగ్యానికి మంచిదని అన్నారు. ప్రతి వ్యక్తి యోగా పట్ల అవగాహనను పెంపొందించుకొని మానసికంగా, శారీరకంగా ఉన్నతగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ బత్తుల రాజేందర్, లకావత్ చిరంజీవి, రవీందర్ ,సదానందం, శివ శంకర్, నవీన్, శోభ, కళావతి , సుమ,భాస్కర్ , సురేష్, శ్రీనివాస్,సాయిలు, వేంకటేశ్వర్లు, సునిత, గణేష్ , మంజుల, విజయ, శ్యామల, రోజా, నయనా తదితరులు యోగా సాధకులు పాల్గొన్నారు.

# 3,12,879మంది రైతుల ఖాతాలలో రూ. 298.43 కోట్ల రైతు భరోసా నిధులు జమ: జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 20: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 3,12,879 మంది రైతుల ఖాతాలలో 298. కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వానాకాలం - 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 373910 మంది రైతులకు రూ. 374 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16 వ ,తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 218180 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 116.32. కోట్లపంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు.



17 వతేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 74894 మంది రైతుల ఖాతాలలో రూ.128.65 కోట్ల నిధులు, 18, 19, 20 వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 19805 మంది రైతుల ఖాతాలలో రూ. 53.46 కోట్ల నిధులు జమ చేసిందని తెలిపారు.ఐదు రోజుల వ్యవధిలోనే మొత్తంగా జిల్లాలో 312879 మంది రైతుల ఖాతాలలో రూ.298.43 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు .

# సంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయురాలికి ఓయూ డాక్టరేట్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 20:సికింద్రాబాద్ లో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, సంగారెడ్డి పట్టణం లో స్థిరపడిన మూల ఉషశ్రీ కు ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగం లో డాక్టరేట్ ప్రదానం చేసింది. డాక్టర్ యం. ఉషశ్రీ, హైదరాబాద్ లోని కోఠి ఉమెన్స్ కాలేజీ లో యం. ఏ ఇంగ్లీష్ పూర్తైన తరువాత గత ఇరవై రెండు సంవత్సరాలుగా ఇంగ్లీష్ విభాగం లో ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందిస్తూ, అసిస్టెంట్ ఫ్రొపెసర్ , డి వి ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ , బి వి ఆర్ ఐ టి గీతం లో పని చేసి, ప్రస్తుతం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, పటాన్ చెరువు లో, పిజిటి ఇంగ్లీష్ టీచర్గా గా పని చేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగం నుండి డాక్టరేట్ పొందడం చాలా ఆనందంగా ఉందని ఉషశ్రీ చెప్పారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగానికి మరియు తన రీసెర్చ్ సుపర్వైజర్ ఆచార్య పరిమల కుల్కర్ని కి కృతజ్ఞతలు తెలియజేశారు .ఇది తన బాధ్యతను మరింతగా పెంచిందని అన్నారు.

# యోగా దినోత్సవం వేడుకలను విజయ వంతం చేయాలి: జిల్లా కలెక్టర్

ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 20 (భారతశక్తి) : నేడు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో దశాబ్ది అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా కేంద్రంలో జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఉదయం ఏడు గంటలకు జరగనున్నాయని, అధికారులు, ప్రజలు మీడియా ప్రతినిధులు భాగస్వాములు కావాలని ప్రతిరోజు యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు సామూహికంగా యోగ ప్రాణాయామ మెడిటేషన్ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ



కార్యక్రమం ఆర్గనైజర్లు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ (ఆయుష్) డాక్టర్ ఎన్ లీ చంద్ర, జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ సంధ్య, యోగ ఇన్స్ట్రక్టర్స్ శివకృష్ణ ,హరిత, మానస పాల్గొంటారని తెలిపారు.

# ఆల్ ఫోర్స్ పాఠశాలలో ముందస్తు యోగ దినోత్సవం: అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 20: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో ఈ రోజు విద్యార్థులు ముందస్తు యోగ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అనంతరము సరస్వతి మాత చిత్ర పటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఛైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా క్రమశిక్షణతో మంచి నడవడిక నేర్చుకోవాలని ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మాట్లాడారు.

# మందమర్రిలో నకిలీ పత్తి విత్తనాల పట్టివేత




మందమర్రి, జూన్ 20(భారత శక్తి): మందమర్రి సర్కిల్ పరిధిలో నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టే లక్ష్యంతో, మందమర్రి పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సంయుక్త ఆపరేషన్ నిర్వహించారు.శుక్రవారం ఉదయం, కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేని నకిలీ పత్తి విత్తనాలను అక్రమంగా రైతులకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. ఈ సమాచారం మేరకు, మందమర్రి ఎస్హెచ్ఓ (%ూనూ%) ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతిలతో కూడిన బృందం ఊరు మందమర్రి గ్రామ సమీపంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద తనిఖీలు నిర్వహించింది.తనిఖీల సమయంలో, ద్విచక్ర వాహనంపై వెళున్న ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా, వారి వద్ద ఎలాంటి పత్రాలు, బిల్లులు, లేబుల్స్ లేని 40 కిలోల నకిలీ పత్తి విత్తనాల బస్తాను గుర్తించడం జరిగింది.

సుమారు ?1,00,000/- విలువ చేసే ఈ నకిలీ విత్తనాలను తక్షణమే స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితులు మందమర్రి మండలం, బురదగూడెం గ్రామానికి చెందిన ముప్ప గౌతమ్ ముంద్రు మణి గా గుర్తించారు. విచారణలో, ఈ విత్తనాలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు అంగీకరించారు.మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి నకిలీ విత్తనాలను పట్టుకున్న మందమర్రి పోలీస్ బృందాన్ని, ముఖ్యంగా ఏఎస్ఐ (%ూూ×%) కె. మల్లేష్, కానిస్టేబుళ్లు జె. విశ్వనాథ్, సురేందర్, చైతన్య కుమార్ లను మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అభినందించారు. వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు, రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించిన తీరును ఆయన ప్రశంసించారు.

ఈ సందర్భంగా రైతులకు మందమరి పోలీస్ సూచన పోలీస్ శాఖ రైతాంగానికిపలు సూచనలు జారీ చేసింది. పత్తి విత్తనాలను ప్రభుత్వం గుర్తించిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి. విత్తన ప్యాకెట్‌పై లాట్ నంబర్, కాలపరిమితి వంటి వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలి.ఎవరైనా తక్కువ ధరకు లూజు విత్తనాలు అమ్ముతామని వస్తే, వారిని నమ్మవద్దు.అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని వెంటనే స్థానిక పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు తెలియజేయాలి, అని మందమర్రి ఎస్సై రాజశేఖర్ రైతులను కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణి

## - పంపిణీ చేసిన టిజిఐఏసి చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి

## -టిపిసిసి కార్యవర్గ సభ్యుడు తోపాజి అనంత కిషన్

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిది, జూన్ 20:సంగారెడ్డి మున్సిపాలిటీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు శ్రీమతి నిర్మల జయప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా 250 ఇంటి ధృవపత్రాలు అందజేశారు. నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ, దొరలా పాలనకు, ప్రజాపాలనకు ప్రజలకు తేడా తెలియజేశారు.

కాంగ్రెస్ పాలనలో 6 గ్యారంటీలు పూర్తిగా అమలవుతున్నాయని భరోసా ఇచ్చారు. కష్టాల్లో ఉన్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను చేరదీసి, పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వము కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తూ, సన్నబియ్యాన్ని ప్రజలకు అందుబాటులో తెచ్చిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయకపోగా, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



రెడ్డి, హౌసింగ్ సొసైటీ పిడి చలపతిరారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు కూన సంతోష్, సోహెల్ అలీ, మున్సిపల్ అధికారులు, 38 వార్డుల ఇన్చార్జిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా దినోత్సవం వేడుకలను విజయ వంతం చేయాలి: జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 20 (భారతశక్తి) : నేడు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో దశాబ్ది అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా కేంద్రంలో జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఉదయం ఏడు గంటలకు జరగనున్నాయని, అధికారులు, ప్రజలు మీడియా ప్రతినిధులు భాగస్వాములు కావాలని ప్రతిరోజు యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు సామూహికంగా యోగ ప్రాణాయామ మెడిటేషన్ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఆర్గనైజర్లు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ (ఆయుష్) డాక్టర్ ఎన్ లీ చంద్ర, జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ సంధ్య, యోగ ఇన్స్ట్రక్టర్స్ శివకృష్ణ ,హరిత, మానస పాల్గొంటారని తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్ళినప్పుడే దేశం అభివృద్ధిలో నడుస్తుంది: ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ కుమార్

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జూన్ 20:మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్ళినప్పుడే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ కుమార్ అన్నారు. ఎఫర్ట్ సంస్థ బాస్కో సేవా కేంద్ర వారి సౌజన్యంతో నిర్వహించిన ఉయ్ లీడ్ ప్రోగ్రాం ను గోవిందాపురం ఎల్ గ్రామంలో స్థానిక రైతు వేదిక నందు గార్లపాడు, లక్ష్మీపురం, గోవిందాపురం గ్రామాలకు చెందిన మహిళలకు నిర్వహించిన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉయ్ లీడ్ కోఆర్డినేటర్ అంబేద్కర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉన్నటువంటి మహిళలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా తమ సంస్థ ఎఫర్ట్ సంస్థ భాగస్వామ్యంతో మహిళలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వచ్చిన సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు జెండర్ ఈక్వాలిటీ, జెండర్ సెన్సి టైజేషన్, ప్రస్తుత రాజకీయాలలో మహిళల పోషించాల్సిన ప్రముఖ పాత్ర గురించి అవగాహన కలిగించారు. జెండర్ ఈక్వాలిటీ గురించి మొదటగా కుటుంబంలో ఉన్నటువంటి పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేస్తూ బాలబాలికలను సమానంగా చూసినప్పుడే పిల్లలు దాని యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత రాజకీయాల్లో మహిళలకు దక్కాల్సిన రిజర్వేషన్ల గురించి తెలుపుతూ దానితోపాటు మహిళల ప్రాతినిధ్యం ఉన్నచోట ఆ మహిళ సంబంధికుల పాత్ర




లేకుండా ఆ మహిళలే స్వతంత్రంగా వ్యవహరించేలా తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ప్రస్తుత సమాజంలో లింగ వివక్షకు తావు లేకుండా మగవారితో పాటుగా ఆడవారిని కూడా ప్రోత్సహించినట్లయితే మగవారితో పాటుగా అన్ని రంగాలలో మహిళలు రాణించే అవకాశాలు ఉన్నాయని ఆ విధంగా మహిళాభివృద్ధి జరిగినప్పుడే దేశం అన్ని రంగాల్లో పరిపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు. సంస్థ బాధ్యులు ఎం కరుణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా గ్రామస్థాయిలో ఉన్న మహిళలకు తమ సంస్థ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సేవకురాలు డా. లక్ష్మీకాంతమ్మ, అరుణ, రాణి, లాల్ బి ఉష మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యోగాతో మనశ్శాంతి, విశ్వ శాంతి

## నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా...








మీ ఆరోగ్యం బాగుపడాలన్నా, మీకు మనశ్శాంతి కలగాలన్నా, మీరు అందంగా కనిపించాలన్నా, మీకు మంచి శరీరాకృతి కావాలన్నా, తప్పకుండా మీరు రోజు యోగ సాధన చేయాల్సిందేనని డాక్టర్ గాని, మానసిక వైద్యుడు గాని, బ్యూటిషన్ గాని ఖచ్చితంగా ఇచ్చే సలహా ఇదే! ఆధునిక కాలంలో మనిషికి యోగాతో అవినాభావ సంబంధం ఏర్పడిందని తెలుస్తుంది. ఇంకా చెప్పాలంటే.. విద్యా సంస్థల్లో మంచి ఫలితాలు సాధించాలనుకునే విద్యార్థులకు, ఏకాగ్రతతో బాగా ఆడాలనుకునే క్రీడాకారులకు, చక్కటి గాత్ర సౌలభ్యాన్ని పెంచుకోవాలనుకునే గాయకులకు, చురుకుగా శరీరాన్ని ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంచుకొని నటించాలనుకునే నటీనటులకు, ఫ్యాక్టరీల్లో చురుకుగా పనిచేయాలనుకునే కార్మికులకు, పంట పొలాల్లో శ్రమించాలనుకునే రైతన్నలకు, ఒకరేమిటి..! అన్ని రంగాల్లోనూ మెరుగైన ఫలితాల కోసం నేడు ఆధునికుల జీవన గమనం లో యోగా సాధన ఒక ముఖ్యమైన భాగంగా మారింది. ఇలా అందరూ యోగా చేయమంటున్నారు. ఇన్ని రకాలుగా నేడు యోగ ఎంతో ప్రాచుర్యాన్ని పొందింది. ఇంతటి ప్రాచుర్యాన్ని పొందిన యోగా అంటే ఏమిటి? యోగా మానవ జీవన గమనంలో ఎటువంటి పాత్రను పోషిస్తుందో తద్వారా విశ్వశాంతికి యోగ ఎలా సాధనం అవుతుందో తెలుసుకుందాం!

:: యోగా అంటే.....?

యోగా అంటే యూజ్ అంటే కలయిక అని ధాతువు నుండి ఏర్పడినది యతే తదితి యోగః యుజ్యతి అనే ఇతి యోగః అని వ్యుత్పత్తి దీనికి నిర్వచనం జ్ఞాన కర్మేంద్రియాలు వశపరిచి మనసును పరమాత్మని యందు లగ్నం చేయునది సనాతన భారతీయ ఆధ్యాత్మిక సాధనలో యోగా అత్యున్నత సమాహారాల భాగము మానవుడికి మోక్ష సాధనలో భాగమైన అంత దృష్టిని పరమానంద ప్రాప్తిని కలిగించే ఏకైక ఆధ్యాత్మిక సాధనము యోగ ఇది మానవ జీవన గమనానికి పునాది వంటిది. యోగా అంటే ఆరోగ్యం యోగ అంటే మానసిక చైతన్యం సాధారణ మానవుడిని పరిపూర్ణుడిగా మార్చి పురోగమింపజేసే దివ్య ఔషధం మనసును స్పృశిస్తూ శరీరంతో బ్యాలెన్స్ చేస్తూ వ్యక్తిని కలిగించే మహత్తు కేవలం యోగాకే ఉంది ఆ శక్తిని భారతదేశం ఏనాడో గ్రహించింది కనుకనే ప్రపంచానికి గురు స్థానంలో గౌరవించబడుతుంది వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం యోగ శ్వాసపై ధ్యాస ధ్యానం వంటివి కూడా జత చేసి ప్రాణ శక్తిని ఉత్తేజితం చేయడం యోగాలో ఉన్న ప్రత్యేకత ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి తోడ్పడితే హఠాయోగం దేహదారుఢ్యాన్ని ముఖవర్ఛస్సును ఇనుమడింప చేస్తుంది యోగేశ్వరం ప్రణన్యాయం యోగం చేస్తే ఈశ్వరుడికి ప్రణామం చేసినట్టే అన్నది ఉపనిషత్ వాక్యం

:: పతంజలి అష్టాంగ యోగం ::

సామాన్య శక పూర్వము నూరవ శకము నుండి 500 శకము మధ్యకాలంలో 'పతంజలి మహర్షి' నేతృత్వంలో వేద, ఉపనిషత్, పురాణ, రామాయణ, భాగవత, భారత, భగవద్గీతలలోని యోగ ప్రస్తావనల సమాహారం వంటివి "పతంజలి యోగ సూత్రాలు." ఇలా క్రోడీకరించిన ఆద్యుడు మహర్షి పతంజలి. సూత్రము అంటే దారము. దారానికి మణులను చేర్చినట్లు, యోగ శాస్త్రాన్ని పతంజలి మహర్షి ఒకచోట చేర్చాడు. ఈ మహర్షి యోగ సూత్రాలలో రెండు ప్రధానమైనవి. అవి: 1) హఠయోగ ప్రదీపిక, 2) శివ సంహిత వీటిలోని అంతర్భాగాలు కర్మ, జ్ఞాన, రాజ, భక్తి యోగాలు హిందూ తత్వంలో ప్రధాన భాగాలు. భగవద్గీతలో యోగాసనాలను 18 భాగాలుగా విభజించి వివరించబడినాయి. అయితే యోగం అంటే సాధనము, అదృష్టము అని అర్థాలు ఉన్నాయి. భగవద్గీతలోని 18 అధ్యాయాలకు యోగములని పేర్లు ఉన్నాయి. "చిత్త వృత్తి నిరోధకః" అనగా స్థిరాసనములో ఉండి, అభ్యాస వైరాగ్యములతో చిత్త వృత్తులను అంటే మనస్సు యొక్క క్రియలను నియంత్రించడం (అదుపు చేయడం) దీన్నే "పతంజలి అష్టాంగ యోగం" అని అంటారు.

యోగ అనేది మనిషి మనుగడలో ఒక భాగం. మనిషిని ఒత్తిడి నుంచి దూరం చేసి శరీరానికి విశ్రాంతినిచ్చి మనస్సుకు శాంతినిచ్చి స్థిరం చేసే ఒక ప్రక్రియ. మనిషి ఒత్తిడికి గురైతే వ్యవస్థలు సక్రమంగా పనిచేయక, శరీరం యావత్తు రోగగ్రస్తం అవుతుంది. శరీరం కనక రోగమయమైతే మనసు కల్లోలం అవుతుంది. అప్పుడు ఏ పని మీద మనస్సు లగ్నం చేయలేక, ఏ పనిలోనూ నైపుణ్యం సాధించలేక, మనిషి వెనుకబడిపోతాడు. కొంతమంది అయితే దురలవాట్లకు బానిసలై, తమ జీవితాలను నాశనం చేసుకోవటమే కాకుండా, తమపై ఆధారపడి జీవిస్తున్న వారి జీవితాలను కూడా నాశనం చేస్తారు. వీటన్నిటికీ ఏకైక విరుగుడు యోగ సాధన మాత్రమే. యోగ భారతీయుల మానస పుత్రిక. భారతీయుల జీవన విధానం. ప్రపంచానికి భా ఇచ్చిన ఒక గొప్ప వరం. ప్రాచీన కాలం నుండి మన దేశంలో యోగ విలసిల్లింది. పతంజలి మహర్షి వంటి మహానుభావులు యోగకు కర్తలుగా ఉండి, తమ యోగ సూత్రాలతో సామాన్యుడిని పరిపూర్ణుడిగా తీర్చిదిద్దిన ఘనత ఆ మహనీయునిది. పతంజలి యోగ శాస్త్రం పై అనేక భాష్యాలు కూడా వెలువడ్డాయి.

::యోగా పట్ల పాశ్చాత్యులలో పెరుగుతున్న ఆసక్తి::

యోగ నిజానికి అష్టాంగ యోగ నుండి వచ్చింది. ఈ అష్టాంగ యోగలో 8 రకాల విభాగాలు, అభ్యాసాలు ఉన్నాయి. వీటిని విభాగాలు అనటం కన్నా స్థాయి,సోపానం, మెట్లు, అనటం బాగుంటుంది. ఒక్కొక్క స్థాయి యోగాసాధకుడిని ఒక్కొక్క మెట్టు పైకి తీసుకెళుతుంది. యోగా సాధకుడు పై స్థాయికి చేరుకున్నప్పుడు సాక్షాత్తు పరమ పదాన్ని చేరుకున్నట్లే అని భావించాలి. ఈ మధ్యకాలంలో అందరూ ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి మూడింటిని మాత్రమే చేస్తూ కేవలం ఇదే యోగ అని భావిస్తున్నారు. ఇవి కేవలం బాహ్య క్రియలు మాత్రమే. వీటికి అంతర్క్రియలైన మిగతావి తోడైతే యోగాసాధకుడు పరిపూర్ణుడు అవుతాడు. ఆధునిక వైద్య శాస్త్రానికి లొంగని ఎన్నో సమస్యలు యోగాకు లొంగుతాయి. శారీరక వ్యాయామాన్ని మించిన ప్రయోజనాలు ఉన్నాయి. కనుకనే పాశ్చాత్య ప్రపంచం కూడా యోగా పట్ల ఆసక్తి పెంచుకొన్నది. మన ప్రధాని నరేంద్ర మోడీ గారు 2014 సెప్టెంబర్ 27 న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ.. యోగా విశిష్టతను, విశ్వ శాంతి సాధనలో యోగా ప్రాత్రను తెలియపరచి, అంతర్జాతీయ యోగా దినం జరుపవలసిన ఆవశ్యకతను వివరించారు. మన ప్రధాని సూచనను ఐక్యరాజ్యసమితి గుర్తించింది. ఆ ఫలితంగా ప్రపంచ స్థాయిలో ఈరోజును (జూన్ 21) "అంతర్జాతీయ యోగా దినోత్సవం" గా ప్రకటించింది. ఈ ప్రకటనను 170 సభ్య దేశాలు తమ ఆమోదాన్ని ప్రకటించాయి. ఇది భారత్ కు ఎంతో గర్వకారణం. దీనిని బట్టి విశ్వంలో భారతీయ యోగాకు ఎంతటి ప్రాధాన్యం ఉన్నదో తెలుస్తుంది. భారత దేశంలో పుట్టిన యోగా పట్ల యావత్ ప్రపంచం రోజు రోజుకీ ఎంతో ఆసక్తిని పెంచుకుంటుంది. ప్రస్తుతం విశ్వవ్యాప్తంగా సుమారు 180 పైగా దేశాల్లో యోగా మార్గాన్ని అనుసరిస్తున్నారు. ఒక అంచనా ప్రకారం విశ్వవ్యాప్తంగా 50 కోట్లకు పైగా యోగ సాధన నిత్యం కొనసాగిస్తున్నారని, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో అడపాదడపా యోగా చేసేవారైతే సుమారు 100 కోట్లకు పైగా ఉంటారని నిపుణుల అంచనా!

:: యోగ సాధనలో ముందు? వెనక?

యోగ సాధనలో ఆసన, ప్రాణాయామ, క్రియలు, ముద్రలు వంటి రకరకాల ప్రక్రియలు ఉంటాయి. యోగా సాధకునికి వీటిలో ఏవి ముందు చేయాలి? ఏవి వెనక(తర్వాత) చేయాలి? అనే సందేహాలు కలుగుతుంటాయి. యోగా సాధనకు ముందు సాధారణ శ్వాస తీసుకోవాలి. తరువాత 5 నుండి 11 సార్లు "ఓం"కారం ఉచ్ఛరిస్తూ సాధన చేయాలి. తరువాత సూక్ష్మ వ్యాయామం అంటే శరీరాన్ని చల్లబరిచే కొన్ని వ్యాయామాలు చేయాలి. ఆ తరువాత సూర్య నమస్కారాలు. తదుపరి శవాసనం. ఆ తర్వాత కొన్ని ఆసనాలు. ఆ తరువాత శవాసనం. పిమట ప్రాణాయామం చివరన ధ్యానంతో సాధన ముగించాలి. అయితే మధ్య మధ్యలో చేసే శవాసనం అలసటను బట్టి ఐదు నుండి పది నిమిషాల వరకు వేయవచ్చు. శవాసనమంటే.. శరీరంలోని అన్ని భాగాలను వదులు చేసి ఉచ్వాస నిచ్వాసాలను సమస్థాయిలో ఉంచి విశ్రాంతి తీసుకోవడమే శవాసనం. ఎలాంటి శారీరక రుగ్మతలు లేనివారు అన్ని రకాల వ్యాయామాలు ప్రక్రియలు సాధన చేయవచ్చు. ఏమైనా వ్యాధులు ఉన్నప్పుడు కొన్ని హద్దులు మాత్రం పాటించవలసి ఉంటుంది. ఈ హద్దులు ఏమిటో యోగాచార్యుల వద్ద తెలుసుకొని పాటించడం వలన త్వరగా వ్యాధిని పూర్తిగా తగ్గించుకోవచ్చు. యోగా సాధనలో కేవలం ఆసనాలు, ప్రాణాయామం వలననే పూర్తి ఫలితాలు రావు. సంపూర్ణ ఫలితం రావాలంటే యమ, నియమాలు పాటిస్తూ.. ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యానం, సమాధి పాటించాల్సి ఉంటుంది. క్రియలు, విశ్రాంతి ప్రక్రియలు చేయడం, సరైన జ్ఞాన ఉపన్యాసాలు వినడం ద్వారా, ఆహార నియమాలను పాటించడం ద్వారా సంతోషంగా, ఆనందంగా ఉండటం, తృప్తిగా జీవించటం వంటివి, జీవనశైలిలో భాగం చేసుకోవడం వలన మాత్రమే సంపూర్ణ ఆరోగ్యం ఆనందం యోగాసాధకుడు పొందగలుగుతాడు.

:: సమాజంపై యోగా సాధకుల ప్రభావం::

నిత్యం యోగా సాధన చేస్తున్న సాధకుడు శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతాడు. ఈ ప్రభావం వల్ల అతని కుటుంబంలో శాంతి సామరస్యం, మంచి సంబంధాలు, సర్దుకుపోయే అలవాటు, సహాయ, సహకారాలు, కలిసి పనులు చేసుకోవడం, పెద్దలకు సేవ చేయటం, పెద్దలను గౌరవించడం, కుటుంబంలో బాధ్యతను గుర్తించి నెరవేర్చటం, ఇవన్నీ సహజంగా జరుగుతాయి. యోగా సాధన చేస్తున్న కుటుంబాలు సమాజంలో గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తాయి అనవచ్చు. ఆ కుటుంబంలోని మంచి గుణాలు గమనించిన వారు యోగా గొప్పదనం తెలుసుకొని, వారు కూడ సాధన చేయడం మొదలు పెడతారు. సమాజంలో ఆదర్శంగా ఉండటం, సామాజిక కార్యక్రమాలలో ముందుండి సేవ చేయడం, సత్సంబంధాలు కలిగి ఉండటం, సమాజం అభివృద్ధిని, శాంతిని, ఆరోగ్యాన్ని కోరుకోవడం వల్ల, మంచి ఆదర్శవంతమైన, ఆరోగ్యప్రదమైన సమాజాలు తయారవుతాయి. ఇటువంటి సమాజాలు పెద్ద ఎత్తున పెరగటం వల్ల రాష్ట్రాలు, దేశాలు, ప్రపంచం, సమస్త విశ్వంలో శాంతి, సామరస్యం, ఆరోగ్యం, ఆనందం వెల్లివిరిస్తాయి అనడంలో ఏమాత్రము సందేహించవలసిన అవసరం లేదు. ఇంతటి మహత్తరమైన, భారతీయుల 'మానస పుత్రిక' అయిన యోగ ప్రక్రియకు మరింత వైభవాన్ని తేవాలంటే, దీనిని అందరూ నిత్యం విధిగా సాధన చేయాలి. నిత్య యోగా సాధన వలన ఇటు వ్యక్తిగతంగా మనశ్శాంతి, అటు సమాజపరంగా విశ్వశాంతి కలుగుతుంది. మనకున్న ఈతి బాధలు అన్నీ కూడా తొలగిపోతాయి. కనుక ఆలస్యం చేయకుండా ఈరోజు నుండే నిత్య యోగా సాధన ప్రారంభిద్దాం! ఆరోగ్య భారతాన్ని ఆవిష్కరిద్దాం!

"సాహిత్య కళా విభూషణ"
స్వర్ణ నంది పురస్కార గ్రహీత
చౌదూరి నరసింహారావు
పత్రికా రచయిత, విశ్లేషకులు
9705100788

## దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గచర్య:మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి

### -ఫిర్యాదుచేసిన కామేపల్లి పోలీసులు పట్టించుకోకపోవడం దారుణం

### -దాడిచేసిన వారిపై అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలి.



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జూన్ 20: దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గచర్య అని, దాడిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కామెపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో మాదిగ కులానికి చెందిన పేదలైన చిప్పలపల్లి అచ్చయ్య, పిచ్చయ్య అన్నదమ్ములకు 12.30ఎకరాల ఇనాం భూమిని ఇచ్చారు. అందులో కొంత భూమి అమ్ముకోవడం, కొంత ఆక్రమణకు గురికావడం జరిగిందని వారు ఆరోపించారు. అందులో చిప్పలపల్లి శ్రీనివాసరావు తన తండ్రికి ఇచ్చిన 34 కుంటల భూమిని జూన్ 14న ఉదయం 10గంటల సమయంలో బాగుచేసుకుంటుండగా మాదిగోడా మా భూముల పక్కన నీకు భూమి ఎక్కడుందిరా అంటూ పేరుతో నానా భూతులు తిడుతూ.. కులం తక్కవ నా కొడుకుల్లారా అంటూ అగ్రకులానికి చెందిన దమ్మాలపాటి సత్యం, దమ్మాలపాటి అచ్చయ్య, దమ్మాలపాటి చిన్న వెంకన్న, గుజ్జలపుడి రాంబాబు, పంతంగి శ్రీను, వంకాయలపాటి సత్తమయ్య, శివరాత్రి రామారావు, పంతంగి పార్వతి లు చిప్పలపల్లి శ్రీనివాసరావుపై గడ్డపార, కర్రలతో దాడిచేసి కాలు ఇరగ్గొట్టారన్నారు. శ్రీనివాసరావు భయంతో ఇతరుల సాయంలో స్థానిక కామేపల్లి పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం ఫిర్యాదుచేసిన పట్టించుకోలేదన్నారు. సాయంత్రం 6గంటల సమయంలో శ్రీనివాసరావు తమ్ముడు ఆటో డ్రైవర్ చిప్పలపల్లి ఆనందరావును కొట్టారు. మరలా ఫిర్యాదుచేసిన పోలీసులు పట్టించుకోలేదన్నారు. మరుసటి రోజు జూన్ 15న మా వాళ్ళను ఎందుకు కొట్టారని అడిగినందుకు రేణుక, లక్ష్మి, ఈశ్వరమ్మ లను కూడా విచక్షణారహితంగా కర్రలతో మూకుమ్మడిగా దాడిచేస్తూ నానాబూతులు తిట్టుకుంటూ కొట్టారని బాధితులు ఆవేదనను వ్యక్తంచేశారు. జిల్లా అధికారులు విచారణచేసి దాడిచేసి గాయపరిచిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ ఉపకులాల జేఏసి తెలంగాణ అధ్యక్షులు గవరవరపు డేవిడ్ రాజు, దండోరా జిల్లా అధ్యక్షులు దుప్పెల్లి శ్రీను, ఆర్పిఐ పార్టీ రాష్ట్ర నాయకులు నకిరికంటి సంజీవరావు, పరిశాల వెంకన్న, కొండ వెంకన్న, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికల లత, బాధితులు పాల్గొన్నారు.

## తస్మాత్ జాగ్రత్త..మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష:పట్టణ సీఐ వీరప్రసాద్.

### డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 28 మందికి జరిమానా,జైలు శిక్షలు.

వేములవాడ, జూన్ 20( భారత శక్తి) : వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా



28 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 28 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ సీఐ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ సీఐ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని అన్నారు, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## త్వరలో గండిగూడెం ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం..

### ఐదు కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం..

అమీన్ పూర్, జూన్ 20 (భారత శక్తి): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని గండిగూడెంలో ఐదు కోట్ల రూపాయలతో నిర్మించిన ఫంక్షన్ హాల్ లో అతి త్వరలో ప్రారంభించినున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఫంక్షన్ హాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫంక్షన్ హాల్ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. హాల్ నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయల సొంత నిధులు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక వసతులతో ప్రజలందరికీ ఉపయోగపడేలా దీనిని తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. సుల్తాన్పూర్, దాయర, వడకపల్లి, జానకంపేట, తదితర గ్రామాల ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వివాహాది శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఫంక్షన్ హాల్ సమీపంలో నిర్మిస్తున్న గ్రామ దేవతల ఆలయాలను పరిశీలించారు. త్వరలోనే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు



తెలిపారు. అనంతరం సుల్తాన్పూర్ మల్లన్న గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు రాజు, సత్యనారాయణ, భాస్కర్ గౌడ్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### -ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
### -కలెక్టరేట్ పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### -విధులకు సకాలంలో హాజరు కావాలి
### -ఏఐ టూల్స్ వంటి ఆధునిక సాంకేతికతను అధికారులు అంది పుచ్చుకోవాలి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జూన్ 20:అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పని తీరుపై వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమీక్షించారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టరేట్ లో పని చేసే సిబ్బంది మొత్తం ఒక బృందంగా పని చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని, ప్రజలకు, అధికారులకు మంచి వారధిగా సిబ్బంది పని చేయాలని అన్నారు. సోమవారం వచ్చే ప్రజావాణి దరఖాస్తులు, ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల దగ్గర నుంచి వచ్చే ప్రజావాణి దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్ పెట్టడానికి వీలు లేదని, మన పరిధిలో సమస్య పరిష్కారం ఐతే వెంటనే చేయాలని, లేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ ఫైల్ క్లోజ్ చేయాలని, లబ్దిదారునికి ఎందుకు ఆ పని చేయలేక పోతున్నామో కారణాలతో కూడిన లేఖ రాయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై రెగ్యులర్ గా సమీక్షలు నిర్వహించాలని అన్నారు. సమస్యలను పరిష్కరించే ధోరణితో అధికారులు,సిబ్బంది పని చేయాలని అన్నారు. కలెక్టరేట్ లో ఆఫీస్ సబార్డినేట్ నుంచి సూపరింటెండెంట్ వరకు అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, సకాలంలో కార్యాలయానికి హాజరు కావాలని, అనుమతి తీసుకుని మాత్రమే సెలవుపై వెళ్లాలని అన్నారు.కలెక్టరేట్ లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలని, కలెక్టర్ టాయిలెట్ ఎంత నీట్ గా మెయింటైన్ చేస్తామో పబ్లిక్ టాయిలెట్స్ కూడాను అలాగే మెయింటైన్ చేయాలని, టాయిలెట్స్ ఎవరు ఎప్పుడు క్లీన్ చేయాలో సిబ్బంది షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. కలెక్టరేట్ లో త్రాగునీటి



సరఫరా ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో ప్రోటోకాల్ పకడ్బందీగా అమలు చేయాలని, సీఎం, మంత్రుల మీటింగ్, పబ్లిక్ ప్రోగ్రాం, జిల్లా స్థాయి సమీక్షలకు పాటించాల్సిన ప్రోటోకాల్, ఫుడ్, ఆహ్వానం, సౌండ్, మినిట్స్ తయారు చేయడంపై స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ తయారు చేసి, ప్రతి అధికారికి వారి వారి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. జిల్లా పరిపాలనలో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించి సులువుగా పనులు ఏ విధంగా పూర్తి చేయగలుగు తామో వివరిస్తూ అధికారులకు త్వరలోనే వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని, భవిష్యత్తు లో ఏఐ టూల్స్ చాలా కీలక పాత్ర పోషిస్తాయని, ఆధునిక సాంకేతికతను అధికారులు అందిపుచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టరేట్ విభాగాలకు చెందిన సెక్షన్ ఇంచార్జి లను పరిచయం చేసుకుని వారు నిర్వహిస్తున్న విధులపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మ శ్రీ, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముదిరాజుల పెద్దమ్మతల్లి బోనాలు

### ?పట్టువస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ ఆది
### ?హాజరైన ప్రజాప్రతినిధులు,పుర ప్రముఖులు



వేములవాడ, జూన్ 20 (భారత శక్తి) : వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దేవతలైన శ్రీ పెద్దమ్మ-దుర్గమ్మ అమ్మవార్ల బోనాల పండుగను సంఘం అధ్యక్షుడు బైరి సతీష్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని శ్రీ బద్ది పోచమ్మ తల్లి,పెద్దమ్మ-దుర్గమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.అనంతరం ముదిరాజ్ మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.బోనాల పండుగ పురస్కరించుకుని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు.తదనంతరం అమ్మవార్లను దర్శించుకుని ముదిరాజ్ కులస్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో క్షేమంగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అమ్మవార్లకు బోనాలు తీసే సాంప్రదాయం ఆనాటి కాలం నుండి వస్తుందని,ఆ అమ్మవార్ల ఆశీర్వాదాలు ప్రజలందరిపైన ఉంటూ చేసే పనులలో విజయాలు సాధించాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు.ముదిరాజ్ కులస్తులకు బోనాల పండగను సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. అనంతరం బోనాల ఉత్సవాలకు వచ్చిన అథితులను ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బింగి మహేష్,బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు పుల్కం రాజు, మున్సిపల్ అధికారి సంపత్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, నాయకులు,ముదిరాజ్ కుల బాంధవులతో పాటు పెద్ద ఎత్తున ముదిరాజ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

లిఅమ్మవార్లకు బోనాల సమర్పణలి

ముదిరాజుల ఆరాధ్య దేవతలైన పెద్దమ్మ-దుర్గమ్మ బోనాల పండుగ సందర్భంగా శుక్రవారం ఉదయం బద్ది పోచమ్మ అమ్మవారికి ముదిరాజ్ మహిళలు బోనాలు సమర్పించారు.అనంతరం సాయంత్రం పట్టణంలోని మహాలక్ష్మీ వీధిలో ఉన్నటువంటి శ్రీ పెద్దమ్మ-దుర్గమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.వర్షాలు సంవృద్ధిగా కురిసి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

# ప్రతి ఒక్కరూ యోగాంధ్ర లో భాగస్వాములై విజయవంతం చేయండి:జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

### -జిల్లా లో 5796 మంది శిక్షకుల ద్వారా 5.65 లక్షల మందికి శిక్షణ
### -ఇప్పటి వరకు జిల్లా లో దాదాపు 9.96 లక్షల పైగా యోగాంధ్ర మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ల నమోదు.




వైయస్సార్ కడప జిల్లా, జూన్ 20(భరతశక్తి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న యోగాంధ్ర లో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21న ఉత్సవ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రజలను కోరారు.శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్లో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఈ నెల 21 న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు.

లివిలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....లిఅంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహించామన్నారు.

జిల్లాలో యోగా మాసోత్సవాల్లో భాగంగా ఇది వరకే అనేక కార్యక్రమాలను వివిధ థీమ్ లతో నిర్వహించి ప్రజల్లో యోగాపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.జిల్లాలోని నాలుగో ప్రధాన పర్యాటక కేంద్రాలైన ఒంటిమిట్ట,సిద్ధవటం, శిల్పారామం, గండి కోటలలో భారీ ఎత్తున 5వేలమందితో విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.అలాగే పాత్రికేయులకు డాక్టర్స్,పోలీస్,వివిధ వర్గాలకు ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లా వ్యాప్తంగా 5,796 మంది యోగా శిక్షకుల ద్వారా ఇప్పటివరకు 5.65 లక్షల వేల మందికి యోగ పై శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగిందనన్నారు. జిల్లాలో ఇప్పటివరకు అన్ని వర్గాల ప్రజల నుండి యోగ పై ఆసక్తి ఉన్నవారు దాదాపు 9.95వరకు యోగాంధ్ర మొబైల్ యాప్ లో తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జూన్ 21వ తేదీన.. విశాఖపట్నంలో జరిగే యోగా కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారు పాల్గొననున్నారన్నారు. జిల్లా లో ఈనెల 21న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే యోగాంధ్ర కార్యక్రమాలను ఆయుష్ యోగ ప్రోటోకాల్ ప్రకారం ఉదయం ఏడు గంటల నుండి 8 గంటలలోపు నిర్వహించే యోగ కార్యక్రమాలకు పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు యోగ విశిష్టతను వివరించే యోగా గురువులచే వలు రకాల ప్రసంగాలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు వారి ఆరోగ్య సంరక్షణకు వారి కుటుంబంతో సహా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం తో పాటు స్వచ్ఛంద సంస్థలు, భాగస్వామ్యంఅయ్యేలా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలన్నారు జిల్లా కేంద్రం కడప నగరానికి సంబంధించి.. ప్రధాన వేదికగా వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో 7వేల మందితో భారీగా నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతే కాకుండా నగరంలోని మున్సిపల్ మైదానం, రాజీవ్ పార్కు, ఏడు రోడ్ల కూడలి మరికొన్ని ప్రధాన రహదారుల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ కాలేజీ గ్రౌండ్లో, పులివెందులలో హాకీ స్టేడియంలో బద్వేలు లో డిగ్రీ కళాశాలలో ఐదువేల మందితో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో, ప్రధాన పట్టణాల్లోని ప్రధాన ప్రాంతాల్లో యోగా కార్య క్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ యోగా మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించే గ్రామ పంచాయితీ, పాఠశాలలు, కాలేజీలు, వార్డులు, కమ్యూనిటీ సెంటర్లు, సచివాలయాలలో యోగా కార్యక్రమాల్లో కార్యక్రమాల్లో అన్ని మండల, గ్రామ స్థాయి అధికారులు యోగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలో జరిగే అన్ని యోగ కార్యక్రమాల వెన్యూల వద్ద త్రాగునీరు, టాయిలెట్స్ తదితర కనీస మౌలిక వసతులు కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు.సామూహికంగా కుటుంబాలు, పిల్లలు, యువత యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే విధంగా ప్రజలందరూ సహకరించాలని వారి వారి దగ్గరలో ఉన్న యోగా కేంద్రాలలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.

జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలు నిర్వహించామని తెలిపారు ఇందులో 6 మంది రాష్ట్రస్థాయిలో ప్రధానమంత్రి ముఖ్యమంత్రి చేతులమీదుగా జిల్లా తరపున అల్లా అవార్డులు అందుకుంటున్నారని ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.యోగాను నిత్యకృతంగా ఆచరించడం వల్ల క్రమశిక్షణ అలవాటవుతుందని, చెడు వ్యసనాలు దూరమవుతాయని తెలిపారు. అలాగే పనితనంలో చదువులో చాకచక్యంగా సమర్థవంతంగా ఎనర్జీగా ఉండడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు యోగా కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచే దిశగా మీడియా విస్తృత ప్రచారం చేయాలన్నారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో నెల రోజులుగా యోగాంధ్ర కార్యక్రమాలు గ్రామస్థాయి, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జరిగే అన్ని యోగా కార్యక్రమాలకు ప్రజలను మొబిలైజ్ చేయాలని మండల్ స్పెషల్ అధికారులకు,జిల్లా అధికారులకు సూచించారు అలాగే యోగ నిర్వహించే అన్ని వెన్యూల వద్ద డ్రింకింగ్, మెడికల్ క్యాంపులు, టాయిలెట్లు తదితర మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు,డిఐపిఆర్ఓ పద్మజ, ఆయుష్ యోగ మెడికల్ ఆఫీసర్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులతో రైతులు హర్షం : డి ఏ ఓ సురేష్ కుమార్

ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 20 (భారత శక్తి) : రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.. వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న



ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది.జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 20 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు 73129 మంది రైతుల ఖాతాల్లో రూ.75 కోట్ల 13లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు.

వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 20 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 9 మండలాల నుంచి 86273 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 103 కోట్ల 70 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, కాగా ఇప్పటి వరకు 73129 మంది రైతులకు 75 కోట్ల 13 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి.ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పేర్కొన్నారు. ఏ టూర్ నాగారం మండలంలో 6247 మంది రైతులకు 6 కోట్ల 19 లక్షల రూ.లు, గోవిందరావుపేట 6021 మంది రైతులకు 6 కోట్ల 54 లక్షల రూ.లు, కన్నాయిగూడం 4399 మంది రైతులకు 4 కోట్ల 12 లక్షలు, మంగపేట మండలంలో 8949 మంది రైతులకు 11 కోట్ల 35 లక్షల రూ.లు, తాడ్వాయి 6306 మంది రైతులకు 7 కోట్ల 41 లక్షల రూ.లు, వెంకటాపురం 7150 మంది రైతులకు 6 కోట్ల 92 లక్షల రూ.లు, వాజేడు 7665 మంది రైతులకు 6 కోట్ల 92 లక్షల రూ.లు, ములుగు 16257 మంది రైతులకు 15 కోట్ల 53 లక్షల రూ.లు, వెంకటాపూర్ మండలాలలో 10135 మంది రైతులకు 10కోట్ల 11 లక్షల రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని తెలిపారు.ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత ఉపాధి శిక్షణ

విశాఖపట్నం, భారత శక్తి ప్రతినిధి, జూన్ 20:విశాఖపట్నం కంచరపాలెం బాలికల ఐటిఐ ప్రాంగణంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో జూలై ఒకటో తేదీ నుండి ప్రరంభంకానున్న 2025-26 ఉచిత కోర్సులకు ఎస్సీ, ఎస్టీ చెందిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను స్వీకరించబడును. కేంద్ర ప్రభుత్వ ఉపాధి, లేబర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఈ శిక్షణను ఏడాది పాటు ఉచితంగా అందించబడును. స్పెషల్ కోచింగి స్కీమ్ (కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు), ఓ లెవెల్ కంప్యూటర్ సాఫ్ట్ వేయర్, ఓ లెవెల్ కంప్యూటర్ హార్డ్ వేయర్ కోర్స్ లలో శిక్షణ అందించబడున. శిక్షణ కాలంలో, ఎంపికైన వారికి నెలకి రూ. వెయ్యి స్టైఫండ్ అందించబడును. ఆశక్తి, అర్హత గల వారు దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా https://dbtscst.ncs.gov.in/users/signup లేదా చీజూజ ఆఫీస్ కు వచ్చి రుజువు పత్రాలతో అప్లై చేయవలను. అభ్యర్ధులు కనీసం ఇంటర్మీడియట్ / 10o2 చదివియుండవలను. కుటుంబ ఆదాయం మూడు లక్షలు మించరాదు. వయసు జూలై ఒకటో తేదీకి 18 నుండి 27 (స్పెషల్ కోచింగి స్కీమ్), 18 నుండి 30 (ఓ లెవెల్) ఉండవలను. జూన్ 30న ధరఖాస్తు ఆఖరు తేదీ. పూర్తి వివరముల కొరకు వెంటనే 0891-2788700, https://dge.gov.in లేదా http://ncsc.gov.in %ncs.vizag/facebook% సందర్శించవలెనని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్ ఉప ప్రాంతీయ ఉపాధి అధికారి శ్యామ్ సుందర్ నిట్టల తెలిపారు.

# స్వయంగా విచ్చేసే ప్రముఖులకే ప్రోటోకాల్ దర్శనం

యాదగిరిగుట్ట , జూన్ 20 మరింత అభివృద్ధి దిశగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది.ఇకనుంచి సాంప్రదాయ దుస్తులు ధరించిన వారిని మాత్రమే అంతరాలయంలోకి అనుమతించాలని, 65వేల నుండి లక్ష వరకు భక్తులు విచ్చేసే శని, ఆదివారం రోజులలో ప్రోటోకాల్ ప్రకారం స్వయంగా విచ్చేసే విఐపి లకు మాత్రమే ప్రోటోకాల్ దర్శనాలు కల్పించాలని, తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా ప్రోటోకాల్ దర్శనాలకు కూడా టికెట్ తప్పనిసరి చేస్తూ దేవస్థానం నిర్ణయం తీసుకుంది .గురువారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట్రావు ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు, శాఖాధిపతులు ,ఇంజనీరింగ్ అధికారులు, భద్రత అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. భక్తులలో ఆధ్యాత్మిక భావన పెంపొందించే దిశగా శ్లోకాలు, వాటి అర్థాలు వివరిస్తూ పరిసర ప్రాంతాలలో సైన్ బోర్డులు, పెయింటింగులు ఏర్పాటు చేయాలని ఈవో వెంకట్రావు ఆదేశించారు. అభిషేక జల సంప్రోక్షణ, హారతి స్వీకరణకు వీలుగా ఆలయంలో తగు స్థలం ఏర్పాటు చేయాలని ప్రధాన అర్చకులకు ఆయన సూచించారు.

# అంతర్జాతీయ యోగా దశాబ్ది వారోత్సవాలు

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 20: నిర్మల్ జిల్లా లో అంతర్జాతీయ యోగ దశాబ్ది వారోత్సవాల సందర్భంగా, ఆయుష్ విభాగం నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణ స్కూల్, భాగ్యనగర్లో యోగ ఆసనాలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా



ఇంచార్జీ డా. నారాయణ రావు, ఆయుష్ వైద్యులు వెంకటేశ్వర్లు, సంధ్యా రాణి, మనీషా, యోగ అధ్యాపకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో ఆరోగ్యపరమైన అవగాహన పెంచే ఉద్దేశంతో ఈవిధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ యోగ డే సందర్భంగా జూన్ 21న జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు.

# క్రీడా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దా పీట

## గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడానికే సీఎం కప్.

## సిరిసిల్లలో ఆర్చరీ అకాడమీ ప్రారంభించిన ప్రభుత్వ విప్, శాప్ చైర్మెన్.





వేములవాడ, జూన్ 20 (భారత శక్తి) :ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో ఆర్చరీ అకాడమీ ప్రారంభించారు.వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం పనులు,సిరిసిల్ల పట్టణంలో బతుకమ్మ ఘాట్ వద్ద, చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు.మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీటవేస్తోందని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం, చందుర్తి మండలం మూడపల్లి వద్ద మినీ స్టేడియం నిర్మాణం, సిరిసిల్ల పట్టణంలో మినీ స్టేడియంలో నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయడ%శీ% జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఆర్చరీ అకాడమీనీ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు.ప్రజా ప్రభుత్వంలో కోరుట్ల,వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాల్లో 5 ఎకరాలు స్టేడియం నిర్మాణం కోసంమంజూరి చేయడం జరిగిందన్నారు. ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు.రాష్ట్ర




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తన్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వేలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం శివ సేన రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజకవర్గంలో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయి అన్నారు.గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదని,వారు 10 సంవత్సరాల కాలంలో క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో 11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయునున్నట్లు ఆయన తెలిపారు.

# తూ తూ మంత్రంగా జాతీయ మహిళా ఆయోగ్ జన్ సన్వాయ్

## -తీవ్ర అసంతృప్తిగా మహిళలు, అసౌకర్యాలతో ఇక్కట్లు

తిరుపతి/విజయవాడ, భారతశక్తి క్రైమ్ కరెస్పాండంట్, జూన్ 20: రాష్ట్రీయ మహిళా ఆయోగ్ ఆప్కే ద్వార్ మహిళా జన్ సన్వాయ్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కార్యాలయంలో రెండు రోజుల పర్యటన నిమ్మిత్తం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన




రాష్ట్రస్థాయి మహిళా సమస్యల పరిష్కార వేదిక తూతూ మంత్రంగా సాగింది.నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ గౌరవ సభ్యులు డాక్టర్ అర్చన మజుందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు తదితర ఉన్నతాధికారుల సమక్షంలో వివిధ రంగాలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ఆయా శాఖల సమక్షంలో విచారించే కార్యక్రమం అసంతృప్తిగా జరిగింది. ప్రతి సమస్యకు పరిష్కారం చూపకపోగా,తెలుగు బాషపై సరైన పట్టు లేకపోవడం,పిర్యాదుదారులను తిరిగి కొత్తగా ఫిర్యాదు చేయాలనే సమాధానమే కనిపించింది. మహిళలు మానసికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తమ పరిధికి రావని సుతి మెత్తగా చెప్పి పంపేయడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు అసంతృప్తికి లోనయ్యారు. మహిళలు చెప్పే సమస్యను పూర్తిగా వినకుండా, తమకు ఏం కావాలో డైరెక్టుగా చెప్పమని అడగడంతో ఏం చెప్పాలో దిక్కుతోచక మహిళలు



సతమతమయ్యారు. పోలీసులు మహిళలను వేధిస్తున్న సమస్యలే అధికంగా వచ్చాయి. వీటి పరిష్కారానికి మళ్లీ పోలీసులనే కలవమని చెప్పడం హాస్యాస్పదంగా కనిపించింది. అధిక సంఖ్యలో వయోవృద్ధులు, చిన్నపిల్లలతో మహిళలు హాజరై మధ్యాహ్నం భోజనం లేకుండా నిరీక్షించినప్పటికీ సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోవడంతో అనేకమంది మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు.నేషనల్ మహిళా కమిషన్ సభ్యులు ప్రతి సమస్యకు దాటవేత ధోరణితో వ్యవహరించడంతో మహిళలు తీవ్రంగా బాధపడుతూ ఇక్కడికి ఎందుకు వచ్చామా అంటూ గుసగుసలాడుతూ తిరిగి వెళ్ళడం కనిపించింది. నేషనల్ కమిషన్ ఫర్ విమెన్ సభ్యులు సమక్షంలో తమ సమస్యలు పరిష్కరించబడతాయని ఆశతో వచ్చిన మహిళలు నిరాశతో తిరిగి వెళ్ళడం కనిపించింది.

# బనకచర్లపై తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ

హైదరాబాద్, జూన్ 20, (

తెలుగు రాష్ట్రాల సీఎంల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చట్ట వ్యతిరేకమని అభివర్ణించారు. కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్‌కు ఢిల్లీలో అభ్యంతరాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని ఈ ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలు, రైతుల ఆందోళనలు పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా రావాలని కోరారు. ఇచ్చంపల్లి-నాగార్జునసాగర్ అనుసంధానంపై చర్చకు సిద్ధమన్నారు. ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి పాటిల్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు, మూసీ పునరుజ్జీవానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు చట్ట వ్యతిరేకమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రజలు, రైతుల ఆందోళనలను కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్‌కు ఢిల్లీలో వివరించిన అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. తమ అభ్యంతరాలను కేంద్ర మంత్రి పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారని.. ఇది తెలంగాణ నదీ జలాల హక్కుల పరిరక్షణకు ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు గోదావరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ 1980 అవార్డు, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 నిబంధనలను ఉల్లంఘిస్తుందని తెలంగాణ ప్రభుత్వం బలంగా వాదిస్తోంది.బనకచర్ల ప్రాజెక్టు గోదావరి జలాలను పోలవరం నుంచి రాయలసీమకు తరలించే లక్ష్యంతో ఉంది. ఇది తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల నీటి వినియోగానికి ఆటంకం కలిగిస్తుందని తెలంగాణ వాదన. ఈ చర్య గోదావరి నది దిగువ ప్రాంతాలైన భద్రాచలం వంటి వాటిలో వరదల ప్రమాదాన్ని పెంచుతుందని, తద్వారా భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రాజెక్టులు చేపట్టే ముందు నదీ జలాల పంపకంపై స్పష్టమైన అవగాహన, ట్రైబ్యునల్ అవార్డుల ఆధారంగా అనుమతులు ఇవ్వాలని తెలంగాణ కోరుతోంది.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఈ సందర్భంగా కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా చూడాలని కేంద్రాన్ని కోరారు. ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదాన్ని పరిష్కరిస్తుంది. అంతేకాకుండా... ఇచ్చంపల్లి-నాగార్జునసాగర్ లింక్ ద్వారా పెన్నా బేసిన్‌కు నీటిని తీసుకెళ్లవచ్చని.. ఇచ్చంపల్లి-సాగర్ అనుసంధాన అంశంపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్రానికి తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడమే కాకుండా.. నదీ జలాల వినియోగంపై తెలంగాణకు ఉన్న దీర్ఘకాలిక వ్యూహాన్ని తెలియజేస్తుంది. ఈ రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీని త్వరలో ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి పాటిల్ హామీ ఇచ్చారని మంత్రి తెలియజేశారుతెలంగాణలోని పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఇంకా అనుమతులు లభించలేదని.. అయితే ఏపీ ప్రాజెక్టులకే త్వరగా అనుమతులిస్తున్నారని ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇది తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందనే భావనను రాష్ట్రంలో పెంచుతోంది. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రాజెక్టులైన పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క సారక్క, తుమ్మిడిహట్టి వంటి వాటికి నీటి కేటాయింపులు చేయాలని ఆయన విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# కిడ్నాప్, దొంగతనానికి పాల్పడిన ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.




భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 20: నిర్మల్ జిల్లా మామడ పోలీస్ స్టేషన్ పరిధిలో పొనకల్ గ్రామంలో చోటు చేసుకున్న కిడ్నాప్, హత్యాయత్నం, దొంగతనం కేసును నిర్మల్ పోలీసులు వేగంగా ఛేదించారు. బాధితుడు చిక్యాల హరీష్ కుమార్ రావు, మాజీ డీసీసీబీ చైర్మన్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి, హత్యాయత్నం కు ప్రయత్నించి, బెదిరించి నగదు డిమాండ్ చేయడమే కాకుండా ఇంటిలోకి చొరబడి బంగారం, నగదును మరియు వాహనమును దొంగలించిన కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయటం జరిగింది.

:: కేసు నేపథ్యం:::

ప్రధాన నిందితుడు షేక్ హైదర్ (వయసు 39, వృత్తి డ్రైవర్, నివాసం: పోనకల్ (గ్రామం) గతంలో ఇతను బాధితుడైన చిక్యాల హరీష్ రావు వద్ద డ్రైవర్ గా పనిచేసేవాడు, ఇతని ప్రవర్తన నచ్చక 6 నెలలకే పనిలోనుండి తీసివేయడం జరిగింది.దీనితో షేక్ హైదర్ పగ పెంచుకున్నాడు. అతను తన మిత్రుడు బానాల ప్రిన్స్ తో కలిసి ఈ కుట్రను పన్నాడు. వారి ప్రణాళిక మేరకు బానాల ప్రిన్స్ నివాసం గుంటూరు జిల్లా, తట్టురి రవి నివాసం విజయవాడ, కళకంటి సురేష్ నివాసం విజయవాడ, గూడె కోటేశ్వర రావు నివాసం విజయవాడ, మధుసూదన్ నివాసం పోనకల్ నిందితులుగా ఉన్నారు. కిడ్నాప్‌కు అవసరమైన కత్తులు, తాళ్లు, మాస్కులు, ప్లాస్టర్లు ముందుగానే సిద్ధం చేసుకున్నారు.

:: కిడ్నాప్ ఘటన వివరాలు::

కిడ్నాప్ కు ముందు నిందితులకు మధుసూదన్(పొనకల్) అనే వ్యక్తి హరీష్ రావు రాకపోకల వివరాలు తెలియజేస్తూ సహకరించాడు. దీని కోసం రెండు సార్లు ఎక్కి నిర్వహించారు. కిడ్నాప్ కోసం నిందితులు పటాన్ చెరువులో లాంగ్ డ్రైవ్ కోసం అని ఒక షిఫ్ట్ కార్ అద్దెకు తీసుకున్నారు. దానిలో అందరూ పొనకల్ కి చేరుకున్నారు. తేది: 15.06.2025 అర్ధరాత్రి సుమారుగా 1:45 గంటలకు, నిందితులు పోనకల్ గ్రామంలోని బాధితుడి ఇంటి పైకప్పు ద్వారా లోపల ప్రవేశించి, అతని చేతులు కాళ్ళు కట్టి, నోరుమూసి బెదిరించారు. బంగారు చైన్, రెండు బంగారు బిళ్ళలు, డైమండ్ ఉంగరం మరియు రూ. 5,000/- నగదును దొంగలించారు. అనంతరం బాధితుడిని అతని కారు ఇన్నోవా లో కిడ్నాప్ చేసి హైదరాబాద్ వైపు తరలించారు.

లికిడ్నాప్ తరువాత మార్గంలో జరిగిన ఘటనలు:లి

బాధితుడిని రెండు కార్లలో (%ుూ 01జుఖీ% 0666 బాధితుని కారు మరియు %ుూ 15ఖీఖ% 6442) హైదరాబాద్ వైపునకు తరలించడంలో నిందితులు జాగ్రత్తగా ప్రణాళిక అమలు చేశారు.కారులో నిందితులు బాధితుడిని కత్తులతో బెదిరిస్తూ, అతని బంధువులకు ఫోన్లు చేయించి రూ. 3 కోట్లు డిమాండ్ చేశారు.బాధితుడు హైదరాబాద్ లో ఉన్న బంధువులకు ఫోన్ చేసి డబ్బులు ఇచ్చేలా ఒత్తిడి ఎదుర్కొన్నాడు.నిర్మల్ జిల్లా పరిధిలో నిందితుడు హైదర్ బిజెపి మైనారిటీ మోర్చా కన్వీనర్ గా పనిచేయడం వల్ల అతనిని గుర్తిస్తారు అని ముందుగానే గుర్తించి టోల్ ప్లాజాలు తప్పించే మార్గాల్లో ప్రయాణించారు.మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద కార్ ఫాస్ట్ ట్యాగ్ స్కాన్ కాకపోవడంతో కారును ఆపాల్సి వచ్చింది. అదే సమయంలో బాధితుడు కట్లు విడిపించుకొని నిందితులను తోసి కారులో నుంచి బయటికి దూకి పరారయ్యాడు.దొరికిపోతామన్న భయంతో నిందితులు బాధితుని కారును టోల్ ప్లాజా కు కొద్ది దూరం లో వదిలేసి, వారు కిరాయికి తెచ్చుకున్న మరొక కారులో దోచుకున్న సొత్తు తో పరారయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ గారు, స్పందించి కేసును ఛేదించడం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచారు ,ఏఎస్పి నిర్మల్ రాజేష్ మీన ఐపిఎస్ నేతృత్వం లో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞాన సహాయం తో చాక చక్యంగా నాలుగు రోజుల్లోనే నిందుతులని పట్టు కోవటం జరిగింది.నిందితుల వివరాలు:

1. షేక్ హైదర్, నివాసం పొంకల్,
2. బనాల ప్రిన్స్, నివాసం గుంటూరు
3. తట్టురి రవి,నివాసం విజయవాడ
4. కళకంటి సురేష్, నివాసం విజయవాడ
5. గూడె కోటేశ్వర రావు, నివాసం విజయవాడ
6. మధుసూదన్ (పొనకల్).

పై నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు:

కిడ్నాప్‌కు వాడిన కార్ (%ుూ 15ఖీఖ 6442)

%బంగారు చైన్,బాధితుడి పర్సు,నగదు రూ. 2,000/-,

6 సెల్ ఫోన్ లు,రెండు కత్తులు,రెండు ఇంచుల ప్లాస్టర్లు

నిందితులు వదిలివేసిన బాధితుని కారు %ుూ 01జుఖీ 0666

%జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ కిడ్నాప్ రాష్ట్రం లో చాలా సంచలనం సృష్టించింది. కిడ్నాప్ ను కేవలం మూడు రోజుల్లో ఛేదించి నిందితులను పట్టుకోవటం జరిగింది. జిల్లా పోలీసులు ప్రజల రక్షణ కోసం కట్టుబడి ఉన్నారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలుంటే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు న్యాయం చేస్తూ, నేరాలపై కఠినంగా వ్యవహరిస్తుంది. ప్రజల సహకారం ఎంతో అవసరం. ఏవైనా అనుమానాస్పద చట్టవిరుద్ధ కార్యకలాపాలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

కేసు ఛేదనలో ఏ.ఎస్పీ నిర్మల్ రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు ప్రదీప్, శ్రీనివాస్, లింబాద్రి, శ్రీకాంత్, అశోక్, హెడ్ కానిస్టేబుల్ తాహేర్ ఖాన్,కానిస్టేబుల్స్ రాజేందర్, ముత్యం,సంతోష్,రాజు, సాయి కృష్ణ, ప్రవీణ్ దయాకర్,రమేష్, రాజ్ కుమార్, హోమ్ గార్డులు తక్కన్న,తిరుపతి,రమణ లను టీం లు చాకచక్యంగా పని చేశారు. వీరిని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐ.పి.ఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.


# నేడు పటాన్చెరులో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో యోగా డే వేడుకలు,మైత్రి మైదానంలో పూర్తయిన ఏర్పాట్లు.


**-3000 వేల మంది హాజరవుతారని అంచనా..**

**-ప్రతి ఒక్కరికి యోగ గొప్పతనం తెలియజేయడమే లక్ష్యంగా యోగా డే వేడుకలు..**

**-భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపు..**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**





పటాన్‌చెరు, జూన్ 20 (భారత శక్తి):అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి యోగా ప్రాముఖ్యత తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో నేడు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మైత్రి మైదానంలో యోగా డే వేడుకల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో.. విశ్వశాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ ఉద్దేశమని తెలిపారు. విశ్వవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలు యోగ విశిష్టతను తెలుసుకొని ప్రతిరోజు యోగ సాధన చేస్తున్నారని తెలిపారు. యోగ మార్గం ఆవిష్కృతమైన భారతదేశంలో ప్రజలందరూ యోగ సాధన చేసి పరిపూర్ణమైన ఆరోగ్యం పొందాలని కోరారు. యోగ వేడుకలకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహర్షి పతాంజలి సంస్థ శిక్షకుల ఆధ్వర్యంలో యోగ విన్యాసాలు చేయడం జరుగుతుందని తెలిపారు. శనివారం ఉదయం ఏడు గంటల నుండి. 9 గంటల వరకు యోగ వేడుకలు జరుగుతాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, కార్మికులు మహిళలు, విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని కోరారు.

# ప్రణాళికాబద్ధంగా సాకి చెరువు అభివృద్ధి :ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్‌చెరు, జూన్ 20 (భారత శక్తి): పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువును ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7 కోట్ల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు.

పటాన్చెరు పట్టణ ప్రజల కోసం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ



అధ్యక్షులు నరసింహారెడ్డి, మత్స్యకార సహకార సంఘం ప్రతినిధులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రియురాలితో ఈవెంట్‌కు స్టార్‌హీరో.. సల్మాన్ ఖాన్ జోకులు

ముంబయి: బాలీవుడ్ స్టార్‌హీరో ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'సితారే జమీన్ పర్'. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఆర్.ఎస్.ప్రసన్న దీనిని రూపొందించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. సినీ తారల కోసం గురువారం సాయంత్రం ఈ సినిమా ప్రీమియర్ షో ముంబయిలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ స్టార్ హీరోలు షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అలనాటి నటి రేఖ, నటుడు విక్కీ కౌశల్‌తోపాటు పలువురు హాజరయ్యారు. సినిమా వీక్షించిన అనంతరం చిత్రబృందంతో తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమిర్ ప్రత్యేకాకర్షణగా నిలిచారు. తన ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో కలిసి ఆయన ఈ వేడుకలో సందడి చేశారు. ఆమెతో చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలకు పోజులిచ్చారు.

ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సల్మాన్‌ఖాన్.. తన స్నేహితుడు ఆమిర్‌పై జోకులు వేశారు. ఈ సినిమా తానే చేయాల్సిందని మధ్యలో ఆమిర్ వచ్చి చేరారంటూ సరదాగా చెప్పారు. "ఈ సినిమా తెరకెక్కించడానికి ముందు ఏం జరిగిందో మీకు తెలియదు. ఈరోజు నేను మీతో ఆ కథంతా చెబుతా. ఓసారి ఆమిర్ నన్ను ఇంటికి ఆహ్వానించి ఈ కథ గురించి చెప్పాడు. కథ నాకెంతో నచ్చింది. తప్పకుండా చేస్తానని చెప్పా. కొన్నిరోజుల తర్వాత ఆయన నుంచి ఫోన్ వచ్చింది. తానే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాడు. అందుకు నేను సంతోషించాను. తన నిర్ణయాన్ని మెచ్చుకున్నాను" అని అన్నారు. అనంతరం ఆమిర్ ఖాన్ – కిరణ్‌రావు విడాకుల పైనా సల్మాన్ సరదాగా వ్యాఖ్యలు చేశారు. "నిజం చెప్పాలంటే ఆమిర్ ఈ కథ నాకెప్పుడో చెప్పారు. ఆయన అప్పుడే ఈ సినిమాపై వర్క్ చేయాల్సింది కాకపోతే ఆ సమయంలో వేరే పేపర్ వర్క్‌లో బిజీగా ఉన్నారు" అని అన్నారు. సల్మాన్ మాటలతో అక్కడున్న ఫొటోగ్రాఫర్లు అందరూ నవ్వులు పూయించారు.

ఈ ఏడాది తన 60వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో గౌరీ స్ప్రాట్‌తో రిలేషన్ గురించి ఆమిర్ బయటపెట్టారు. ఏడాదిన్నర నుంచి ఆమె ( తో డేటింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఆమెను మీడియాకు పరిచయం చేశారు. గౌరీ కొంతకాలంగా ఆమిర్‌ఖాన్ నిర్మాణసంస్థలో సహాయకురాలిగా పనిచేస్తున్నారు. వీరి మధ్య 25 ఏళ్ల స్నేహబంధం ఉంది.

# అర్ధరాత్రి ఆగమేఘాల మీద 'దేవ్‌దాస్'లో పార్వతి చీర రూపకల్పన

సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహించిన గొప్ప చిత్రాలలో 'దేవ్‌దాస్' ఒకటి. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుంది. 2002లో వచ్చిన ఈ సినిమా భారీ వసూళ్లని సాధించి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ చిత్రానికిగానూ 5 జాతీయ అవార్డులు లభించాయి. అందులో ఒకటి కాస్ట్యూమ్ డిజైన్‌కి వచ్చింది. ఈ సినిమాలో షారుక్ ఖాన్, ఐశ్వర్యరాయ్, మాధురీ దీక్షిత్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్ర ముగింపు సన్నివేశాల్లో ఐశ్వర్యరాయ్ కట్టుకున్న ఐకానిక్ చీరను నీతా లుల్లా రూపొందించారు. ఇంతటి ఐకానిక్ చీరను అర్ధరాత్రి డిజైన్ చేశారు. ఈ విషయాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు నీతా. ఆమె మాట్లాడుతూ... "షూటింగ్‌కు కొన్ని గంటల సమయం ముందు దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ.. ఐశ్వర్యరాయ్ భావోద్వేగభరితమైన క్లైమాక్స్ సన్నివేశం కోసం చీరలో మార్పు చేయమన్నారు. చీర కొంగుకు నిప్పు పెట్టాలనేది తన ఆలోచన అని చెప్పారు. సినిమా క్లైమాక్స్‌లో దేవదాస్ చనిపోయే ముందు చివరిసారిగా చూడటానికి పార్వతి హావేలి వైపు




పరుగెత్తుతుంది. ఈ భావోద్వేగ సన్నివేశంలో ఆమె చీర కొంగు మంటల్లో చిక్కుకుంటుంది. ఆ సన్నివేశం కోసం 13 మీటర్ల చీరను సరైన సమయంలో రాత్రికి రాత్రే ఫాబ్రిక్‌ను సేకరించి, ఆగమేఘాలమీద ఆకర్షణీయంగా తీర్చిదిద్దాన''ని గుర్తుచేసుకున్నారు నీతా లుల్లా.

# 'సితారే జమీన్ పర్'తో ఒక రోజు



బాలీవుడ్ అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్.. సాయిపల్లవి జంటగా నటిస్తున్న చిత్రం 'ఏక్ దిన్'. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రానికి సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణను పూర్తి చేసుకున్నట్లు తెలిపింది చిత్రబృందం. తాజాగా శుక్రవారం థియేటర్లలోకి రాబోతున్న 'సితారే జమీన్ పర్'తో ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. "ఆమిర్ ప్రధాన పాత్రలో నటించిన 'సితారే జమీన్ పర్'కు భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరవుతారని భావిస్తోంది చిత్రబృందం. ఈ నేపథ్యంలోనే అభిమానులకు జునైద్, సాయి పల్లవి నటించిన సినిమా టీజర్‌ను పరిచయం చేయాలనుకుంటోంది. 'ఏక్ దిన్' చిత్రాన్ని సినీప్రియులకు చేరువ చేయడానికి ఇదే సరైన సమయమని అనుకుంటున్నారు ఆమిర్. దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా ఇప్పటికే పూర్తయ్యాయ"ని ఆమిర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# 'ప్రతీ సెకను శ్రమిస్తున్నా'..: 'వార్ 2'పై దర్శకుడు కీలక వ్యాఖ్యలు

ముంబయి: బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ ఎన్టీఆర్ కీలక పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'వార్ 2' 2). యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలోనే చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ ఈ ప్రాజెక్ట్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్ట్ విషయంలో తనపై ఎంతో బరువు బాధ్యతలు ఉన్నాయని చెప్పారు. ప్రేక్షకుల అంచనాలను దృష్టిలో ఉంచుకుని తాను వర్క్ చేస్తున్నానని అన్నారు.

''వార్' చిత్రానికి ఎంతోమంది అభిమానులు ఉన్నారు. ఈ చిత్రానికి కొనసాగింపుగా వస్తోన్న చిత్రం కావడంతో 'వార్ 2' విషయంలో నాపై ఎంతో బాధ్యత ఉంది. ఇది నాకు దొరికిన గొప్ప అవకాశంగా భావిస్తున్నా. ఇలాంటి భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు ఆనందిస్తున్నా. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో కలిసి వర్క్ చేస్తుండటంతో స్టోరీ లైన్ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నా. యాక్షన్ పార్ట్స్, హృతిక్ రోషన్–ఎన్టీఆర్‌ల మధ్య ఘర్షణకు అవసరమైన వివాదాన్ని చూపించడం వంటి విషయాల కోసం ఎక్కువ సమయం తీసుకున్నా. ఇద్దరు స్టార్ హీరోలు కలిసి చేసిన సినిమా



కావడంతో ఇది నిజమైన ఇండియన్ సినిమా కానుంది. ఈ సినిమాపై అభిమానులు ఏవిధమైన అంచనాలు పెట్టుకున్నారో నాకు తెలుసు. థియేటర్లలో కూర్చున్నప్పుడు వారికి జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిని ఇచ్చేందుకు ప్రతి సెకన్ పనిచేస్తున్నా" అని అయాన్ ముఖర్జీ తెలిపారు.

యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఆరో చిత్రమిది. 2019లో విడుదలైన 'వార్'కు కొనసాగింపుగా ఇది రూపొందుతోంది. కియారా అడ్వాణీ కథానాయిక. ఆగస్టు 14న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఎన్టీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని చిత్రబృందం ఇటీవల 'వార్ 2' టీజర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ఢీ అంటే ఢీ అన్నట్టుగా తలపడే సన్నివేశాలు, యాక్షన్ హంగామా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ప్రతీది పాన్ ఇండియా సినిమా కాదు

కొత్త ప్రయత్నాలు చేయడంలోనూ... ధైర్యంగా కొత్త దర్శకులకు అవకాశం ఇవ్వడంలోనూ ముందుండే అగ్ర నటుడు నాగార్జున అక్కినేని. మల్టీస్టారర్ సినిమాల ట్రెండ్ గురించి ఇప్పుడు మాట్లాడుకుంటున్నాం కానీ...ఆయన ఎప్పుడో మొదలుపెట్టారు. పాన్ ఇండియా సినిమాలూ ఆయనకి కొత్త కాదు. కథానాయకుడిగా ఆయనది నలభయ్యేళ్ల సుదీర్ఘమైన ప్రయాణం. ఈ దశలో ఇప్పటిదాకా చేయని విభిన్నమైన ప్రయత్నాల్ని 'కుబేర', 'కూలీ' సినిమాలతో చేశారు. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన 'కుబేర' శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా నాగార్జున గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.



ధనిక, పేద వర్గాల మధ్య అంతరాల్ని ఈ కథలో చూపిస్తున్నారా?

ధనిక, పేద, మధ్య తరగతి... ఇలా మూడు శ్రేణుల చుట్టూ సాగే కథ ఇది. ప్రతి దేశంలోనూ ఇలాంటి అంతరాలు కనిపిస్తుంటాయి. పేదవాడికి రోజూ భోజనం దొరికితే చాలనుకుంటాడు. ధనికులకు ఎంతున్నా, ఎంత వస్తున్నా ఇంకా ఏదో అసంతృప్తి. ఇక మధ్య తరగతి అంటారా? సమస్యలన్నీ వీళ్లకే ఉంటాయి. బాగా చదవాలి, పెళ్లి చేసుకోవాలి, పిల్లల్ని బాగా చదివించుకోవాలి... ఇలా మధ్య తరగతి జీవితాలు ఓ వలయంలా ఆ చుట్టూనే తిరుగుతుంటాయి. కొత్తతరం ఇప్పుడిప్పుడు ఆ వలయం నుంచి బయటికొస్తున్నట్టు కనిపిస్తోంది. కథగా 'కుబేర' గురించి నేనేమీ చెప్పలేను కానీ, దర్శకుడు శేఖర్ కమ్ముల వాస్తవ సంఘటనల స్ఫూర్తితోనే ఇందులో సన్నివేశాల్ని రాసుకున్నట్టు చెప్పారు. నా పాత్రకి కూడా ఎవరో స్ఫూర్తి అని చెప్పినట్టు గుర్తు. ఒక అధికారిగా తాను నిక్కచ్చిగా ఉందామంటే, ఉండనివ్వరు. రాజకీయం, కుటుంబం... ఇలా ఎన్నెన్నో ప్రభావాలు. తప్పని పరిస్థితుల్లో మరోవైపు వెళ్లాలి. అటు వెళితేనేమో వ్యక్తిగా తను సంతోషంగా ఉండడు. నిజంగా ఏ పాత్రలోనూ లేనంత సంఘర్షణ ఇందులో ఉంటుంది. చాలా బాగా రాశాడు శేఖర్ కమ్ముల. ఇలాంటి పాత్రలు చేస్తున్నప్పుడు నటనకి ఎక్కువ ఆస్కారం దొరుకుతుంది.

మీ ఇమేజ్‌కి తగ్గట్టుగా దర్శకుడు స్క్రిప్ట్‌లో ఏమైనా మార్పులు చేశారా?

శేఖర్ కమ్ముల ఏది అనుకుంటే అదే చేస్తారు. ఆయన ఏమీ మార్చలేదు, నేను అడగలేదు. ఇలాంటి కథల్ని మారిస్తే చెడిపోతాయి. అస్సలు మార్చకూడదు.

సుమంత్, అమల, నాగచైతన్య... మీ కుటుంబంలో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో చాలా మంది నటించారు. మీరు 'కుబేర' ఒప్పుకున్నాక వాళ్లు ఏం చెప్పారు?

చైతన్యతోనే మాట్లాడాను. చివరగా తనే కదా శేఖర్‌తో 'లవ్‌స్టోరి' చేశాడు. చాలా బాగా చెప్పాడు చైతన్య. శేఖర్ కమ్ములతో ప్రయాణాన్ని మీరు చాలా ఆస్వాదిస్తారని, మిమ్మల్ని మీరు కొత్తగా చూసుకుంటారని చెప్పాడు. తను చెప్పినట్టే ఇందులో నా హావభావాలు, నా మాట తీరు, నా ప్రతిస్పందనలు అవన్నీ చాలా కొత్తగా అనిపించాయి. ఆ మాటకొస్తే ఈ కథలోనే ఆ వైవిధ్యం ఉంది. శేఖర్ కమ్ముల సినిమాల్ని 'ఆనంద్' దగ్గర్నుంచి గమనిస్తున్నా. సామాజిక అంశాల్ని స్పృశిస్తూనే... ప్రతి సినిమానీ ఎంతో కమర్షియల్‌గా తీర్చిదిద్దుతుంటాడు. అందుకే తనతో పనిచేయాలని ఎప్పట్నుంచో ఉండేది.

మల్టీస్టారర్ సినిమాలపై మీ అభిప్రాయం?

స్టార్స్ కలిస్తే మంచి కథలు వస్తాయి. ఇంతకుముందు కూడా నేను చాలా సినిమాలు చేశా. అప్పట్లో నాన్న (ఏఎన్నార్), ఎన్టీఆర్, కృష్ణ, శోభన్‌బాబు... వీళ్లంతా కలిసి చాలా సినిమాలు చేశారు కదా! అద్భుతమైన సినిమాలు ఎన్నెన్నో వచ్చాయి. 'కుబేర'లో నటిస్తున్నప్పుడు రష్మికతో చెప్పా.... ఇందులో నువ్వే స్టార్‌వి అని! అంత బాగుంటుంది ఆమె పాత్ర. ధనుష్ పూర్తిగా పాత్రలోకి వెళ్లి నటించాడు. 'కుబేర' విషయంలో కథే అతి పెద్ద స్టార్. ఇలాంటి కథల కోసం తారలు కలిసి రావాల్సిందే! ఈ కథపై ఉన్న ఇష్టంతోనే నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు పాన్ ఇండియా సినిమాగా మలిచారు. దేవిశ్రీప్రసాద్ సంగీతం, నికేత్ విజువల్స్, తోట తరణి కళా ప్రతిభ ప్రతి విభాగం అద్భుతం అనిపిస్తుంది.

ఇందులోనేమో భిన్న కోణాలున్న పాత్ర, 'కూలీ'లో విలన్ పాత్ర... ఈ మధ్య కథల ఎంపికలో మరో అడుగు ముందుకేసినట్టు కనిపిస్తోంది...?

కొత్తతరం దర్శకులు వచ్చారు. కొత్త పాత్రలు రాస్తున్నారు. అందుకే చేయాలనిపించింది, చేశాను. ఇలాంటి ప్రయత్నాలు నాకు కొత్త కాదు. 'నిన్నే పెళ్లాడతా' తర్వాత 'అన్నమయ్య' చేశా. 'సోగ్గాడే చిన్నినాయనా' తర్వాత 'ఊపిరి' చేశా. ఇలా పెద్ద విజయాల తర్వాత కూడా ఓ కొత్త రకమైన ప్రయత్నాలు చేశా. 'నా సామిరంగ' జరుగుతున్నప్పుడే శేఖర్ కమ్ముల 'కుబేర' కథతో వచ్చారు. ఆ తర్వాత 'కూలీ' వచ్చింది. నాకు నా అభిమానులపై ఉన్న నమ్మకం, వాళ్లకు నాపై ఉన్న నమ్మకంతో ఇలాంటి కొత్త ప్రయత్నాలు చేయడానికి నేనెప్పుడూ వెనకాడలేదు. విలన్‌గా అనే కాదు, కథ నచ్చితే కామెడీ చేయడానికైనా నేను సిద్ధమే.

ఇంతకీ 'కూలీ'లో మీ పాత్ర ఎలా ఉంటుంది?

చాలా విభిన్నమైన పాత్ర అది. కొత్తతరం దర్శకుడైన లోకేశ్ కనకరాజ్ స్టైల్‌తో సాగే పూర్తిస్థాయి పాత్ర. అలాంటి పాత్రలో నన్ను తొలిసారి చూస్తారు.

సినిమాలో 'కుబేర' మీరే కదా?

అందరూ అదే అనుకుంటున్నారు (నవ్వుతూ) కానీ, నేనొక మధ్య తరగతికి చెందిన సీబీఐ అధికారిగా కనిపిస్తా. మంచి, చెడుల మధ్య సంఘర్షణకి గురయ్యే పాత్ర అది. మధ్య తరగతి జీవితాలు, కుటుంబాల్లోని ఇబ్బందులన్నీ అందులో కనిపిస్తాయి.

# వర్షాకాలంలో పసుపు పాలు తాగితే లభించే బెనిఫిట్స్ ఇవే..

వర్షాకాలంలో ఎప్పుడు ఎటువంటి అనారోగ్యం వస్తుందో తెలియని పరిస్థితి. ఒకవైపు వర్షం కురుస్తుండటంతో మరోవైపు ఆఫీసుకు వెళ్లాలంటే బద్దకించే పరిస్థితి ఉంటుంది. తప్పని సరి పరిస్థితులు బ్యాగు భుజానికి తగిలించుకుని బయలుదేరితే.. మధ్యలోకి రాగానే వచ్చే వర్షంలో తడిసి ఆఫీసుకు చేరుకుంటాం. ఇలా వర్షంలో తడవడం వల్ల జలుబు చేస్తుంది.. అటుపై జ్వరం వస్తుంది. జ్వరం వస్తే మెడికల్ లీవ్ పెట్టొచ్చు. కానీ ఎక్కువ రోజులు సిక్ అయ్యే పరిస్థితి రావద్దని వైద్య నిపుణులు చెబుతున్నారు.



రోజువారీగా వంటకాల్లో వాడే పసుపులో అద్భుతమైన ఔషధ గుణాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. వర్షాకాలంలో తరుచుగా వైరల్ ఇన్ ఫెక్షన్లు, చర్మ వ్యాధులు, నేత్ర సమస్యలు వస్తుంటాయి. పసుపు పాలల్లో కలిపి తీసుకుంటే అందులో ఔషధ గుణాలు రెట్టింపవుతాయని పలు పరిశోధనల్లో తేలింది. పాలలోని పోషకాలు, పసుపులోని ఔషధగుణాలు కలగలిపి అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంతోపాటు ఆరోగ్యాన్ని ఇస్తాయి. కనుక ప్రతి రోజూ ఒక గ్లాస్ పాలల్లో ఒక స్పూన్ పంచదార, చిటికెడు పసుపు కలుపుకుని తాగితే పలు బెనిఫిట్లు ఉంటాయి.

పసుపులో యాంటి సెప్టిక్, కర్కు మిన్ అనే పోషకాలు ఎక్కువ. పాలల్లో పసుపు కలిపి తీసుకోవడంతో ఊపిరితిత్తుల్లో కఫం కరిగిపోయి శ్వాస తీసుకోవడం తేలికవుతుంది. ముక్కు దిబ్బడతో తల పట్టేస్తే వేడివేడిగా పసుపు కలిపిన పాలు తాగితే రిలీఫ్ పొందొచ్చు. యాంటీ యాక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు ఎక్కువగా గల పసుపు తల నొప్పి, ఇతర నొప్పుల నుంచి రిలీఫ్ లభిస్తుంది.

మహిళలు నెలసరి వేళ అధిక రక్త స్రావం సమస్యతో బాధ పడుతుంటారు. అటువంటి వారికి పసుపు కలిపిన పాలు మంచి ఔషధం. శరీరంలో విడుదలయ్యే హార్మోన్ల వల్ల పొత్తి కడుపులో నొప్పి, ఇతర ఒంటి నొప్పులతో బాధ పడుతుంటారు. ఈ సమస్యల నుంచి రిలీఫ్ కావాలంటే రోజూ క్రమం తప్పకుండా పసుపు కలిపిన పాలు తాగితే అతి తక్కువ టైంలోనే రుతుస్రావ బాధలు తగ్గుతాయి. నిద్రలేమితో బాధ పడుతున్న వారికీ పసుపు కలిపిన పాలు స్లీపింగ్ టానిక్. పాలల్లోని సెరటోనిన్, మెలటోనిన్ లు, పసుపులోని వైటల్ న్యూట్రియెంట్స్ కలిసి మానసిక ఒత్తిడి తగ్గించడంతో హాయిగా నిద్ర పోవచ్చు.

# వైరస్‌లతో జలుబే కాదు.. నరాల నొప్పులూ!



మా బాబు వయసు నాలుగు సంవత్సరాలు. పుట్టినప్పుడు సరైన బరువే ఉన్నాడు. సమయానికి టీకాలు వేయించాం. ఇన్నాళ్లూ ఆరోగ్యంగానే ఉన్నాడు. వారం క్రితం సాధారణ జలుబు, దగ్గుతో ఇబ్బందిపడ్డాడు. మూడు, నాలుగు రోజుల తర్వాత కాళ్ల నొప్పులు మొదలయ్యాయి. నడవడానికి ఇష్టపడటం లేదు. డాక్టర్ దగ్గరికి తీసుకుపోయాం. కొన్ని వైద్య పరీక్షలు చేశారు. రికవరీ అవుతుందని చెప్పారు. కానీ ఏమాత్రం తగ్గలేదు. మేం బలవంతం చేసి నిలబెట్టినా నడవలేకపోతున్నాడు. ఇప్పటివరకు బాగానే ఉన్నవాడికి ఎందుకు ఇలా జరిగింది? మా బాబు ఆరోగ్యం గురించి ఆందోళనగా ఉంది. సలహా ఇవ్వండి.

నడుస్తూ, పరుగెడుతూ ఉన్న బిడ్డ నడవలేకపోవడం ఏ తల్లిదండ్రులకైనా ఆందోళన కలిగిస్తుంది. మీరు చెప్పిన వివరాల ప్రకారం%ౌ% మొదట జలుబు, దగ్గుతో బాధపడ్డాడు. అలాగే కండరాల నొప్పి, దానివల్ల నడవలేక ఇబ్బంది పడుతున్నాడని చెప్పారు. మీ అబ్బాయికి వైరల్ ఇన్ఫెక్షన్ ఉంది. వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల మయోసైటిస్ సమస్య రావొచ్చు. వైరస్‌లు ఏ విధంగా జలుబు, గొంతునొప్పి, ఒంటినొప్పులు కలుగజేస్తాయో, అలాగే కండరాలపై ప్రభావం చూపిస్తాయి. వైరస్‌ల వల్ల కండరాల వాపు, నొప్పి కలుగుతుంది. అందువల్ల నడవలేకపోతారు. మీ అబ్బాయి సమస్య ఇదే అయి ఉంటే పూర్తిగా నయమవుతుంది. దీనికి సీపీకే అనే ఎంజైమ్ టెస్ట్ చేయించుకోవడం మంచిది.

మీ అబ్బాయి సమస్యల వరకే చెప్పారు. కానీ, మీ కుటుంబంలో ఎవరికైనా కండరాల నొప్పులు, కండరాల సమస్యలు ఉన్నదీ, లేనిదీ చెప్పలేదు. మీ కుటుంబంలో ఎవరికైనా కండరాల సమస్య ఉందేమో ఒకసారి ఆలోచించండి. అలా ఉంటే మీ అబ్బాయిది మయోసైటిస్ కాకపోవచ్చు. కుటుంబంలో ఎవరికీ కండరాల సమస్య లేకపోయినా, పిల్లవాడికి ఏ ఇతర అనారోగ్య సమస్యలూ లేకుండా ఒక్క కండరాల నొప్పి మాత్రమే ఉంటే అది మయోసైటిస్ అయి ఉంటుంది. ఆలస్యం చేయకుండా ఒకసారి పీడియాట్రీషియన్‌ని సంప్రదించండి. వాళ్లు చెప్పిన పరీక్షలు చేయించండి. దానికి అనుగుణంగా మందులు వాడుతూనే ఫిజియోథెరపీ చేయించండి. మీ అబ్బాయికి ఉన్న లక్షణాలకు ఎటువంటి ప్రమాద కారణాలు లేవని నిర్ధారించుకోవాల్సిన అవసరం ఉంది. ఒకసారి పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్‌ని కలవండి. వైరస్ ఇన్ఫెక్షన్ల వల్ల నరాలు కూడా ప్రభావితం అవుతాయి. ఆ సమస్యకు కారణం ఏమిటనేది పరీక్షల ద్వారానే నిర్ధారణ అవుతుంది. అప్పుడు కచ్చితమైన మందులు వాడి సమస్య నుంచి బయటపడవచ్చు.

# యమగండం తప్పించే అమృత ఘడియలు

'గోల్డెన్ అవర్' వైద్య పరిభాషలో ఈ పదానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఎవరికైనా తీవ్ర ప్రమాదం జరిగినప్పుడు లేదంటే గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి అనారోగ్య సమస్యలకు గురైనప్పుడు ఒక నిర్ణీత సమయంలో సదరు రోగులను దవాఖానకు తరలించి, సరైన చికిత్స అందించే సమయమే గోల్డెన్ అవర్. ఇవి నిజంగానే ప్రమాదంలో గాయపడిన వారికి యమగండం తప్పించి.. ప్రాణాలను నిలబెట్టగలిగే అమృత ఘడియలు. ఇంతటి కీలకమైన గోల్డెన్ అవర్ అంటే ఏంటి? ఎలాంటి సందర్భాలకు ఇది వర్తిస్తుంది? గోల్డెన్ అవర్‌లో ఎలాంటివారికి ఏయే చికిత్సలు అందించగలం? మొదలైన అంశాల గురించి నేటి ఊపిరిలో తెలుసుకుందాం.



ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మొదటి గంటలోపు సమయాన్ని వైద్య పరిభాషలో 'గోల్డెన్ అవర్' అని పిలుస్తారు. ఎందుకంటే ఎవరైనా సరే తీవ్రమైన ప్రమాదానికి గురైనప్పుడు శరీరంలో కీలక అవయవాలైన గుండె, మెదడు వంటివి దెబ్బతినే అవకాశం ఉంటుంది. అయితే ప్రమాదానికి గురైనప్పుడు ప్రధాన అవయవాలు దెబ్బతింటే వాటి పనితీరును ఘటన జరిగినప్పటి నుంచి గంటలోపు సరిదిద్దే లేదా తగిన చికిత్స అందిస్తే ముప్పు తప్పే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఆ సమయంలోనే దెబ్బతిన్న అవయవాలకు చికిత్స అందించి, పునరుద్ధరిస్తే బాధితుడి ప్రాణాలను నిలబెట్టవచ్చు. అంటే ప్రమాదం జరిగిన మరుక్షణం నుంచే గోల్డెన్ అవర్ అనేది ప్రారంభమవుతుంది.

ఈ సందర్భాలలో కీలకం

రోడ్డు ప్రమాదాలు

అగ్ని ప్రమాదాలు

గుండెపోటు లేదా ఛాతిలో నొప్పి

బ్రెయిన్ స్ట్రోక్

పక్షవాతం

ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఘటనా స్థలానికి అంబులెన్స్ వెళ్లడం గగనమే. ఒకవేళ ఎలాగో ఒకలా వెళ్లగలిగినా పుణ్యకాలం కాస్త గడిచిపోతుంది. అంటే బాధితుడి దగ్గరికి అంబులెన్స్ వెళ్లి, అతణ్ని దవాఖానకు తరలించే సమయానికి జరగరాని నష్టం జరిగిపోవచ్చు. వైద్య పరిభాషలో చెప్పాలంటే గోల్డెన్ అవర్ దాటిపోతుంది.

ఇలా ఉంటే దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం మరణాలు కేవలం గోల్డెన్ అవర్‌లో చికిత్స అందకపోవడం వల్లనే సంభవిస్తున్నాయి అంటే అతిశయోక్తి కాదు. ఇక గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వల్ల సంభవిస్తున్న మరణాల్లో కూడా అధికశాతం సరైన సమయానికి చికిత్స అందకపోవడం వల్లనే జరుగుతుండటం గమనార్హం. గతంలో మనకు సరైన రవాణా సదుపాయాలు, ఆధునిక వైద్యం లాంటివి అందుబాటులో లేనందువల్ల మరణాల శాతం అధికంగా ఉండేది. కానీ ఇప్పుడు అన్నిరకాల సదుపాయాలు, అత్యాధునిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ అవగాహన లేమి కారణంగా పరిస్థితిలో మార్పు రాకపోవడం విచారకరం.

హాస్పిటల్ బాధితుడి దగ్గరికి

అనారోగ్య పరిస్థితుల్లో సాధారణంగా రోగి హాస్పిటల్‌కు వెళ్తాడు. కానీ తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు, గుండెపోటు, బ్రెయిన్‌స్ట్రోక్ వంటి వాటికి గురైనప్పుడు రోగి పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంటుంది. అలాంటి సమయంలో రోగిని దవాఖానకు తరలించే లోపు పరిస్థితి విషమించే ప్రమాదం ఉంటుంది. దీనిని అధిగమించేందుకే 'రోగి దవాఖానకు వెళ్లడం కాదు%ౌ% దవాఖాననే రోగి దగ్గరికి వెళ్లాలి' అనే సూత్రాన్ని పాటించాలి. అంటే ఒక రోగికి అత్యవసర పరిస్థితుల్లో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ఐసీయూలో అందించే చికిత్సను ఘటనా స్థలం నుంచే అందించే సౌలభ్యం కలిగిన అంబులెన్స్‌లు అందుబాటులో ఉండాలి.

90 శాతం మరణాలు అందువల్లే

హైదరాబాద్, బెంగళూరు, ముంబయి, ఢిల్లీ వంటి మహానగరాల్లో ట్రాఫిక్ సమస్య గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇలాంటి ప్రాంతాల్లో

ఈ సౌకర్యాలు తప్పనిసరి

గోల్డెన్ అవర్‌లో రోగికి చికిత్స అందించి బతికించాలంటే అంబులెన్స్‌లో ప్రధానంగా మూడు సదుపాయాలు అందుబాటులో ఉండాలి. 1. బేసిక్ లైఫ్ సపోర్ట్ (బీఎల్ఎస్)బీ 2. అడ్వాన్స్ కార్డియాక్ లైఫ్ సపోర్ట్ (ఏసీఎల్ఎస్)బీ 3. ట్రామా కేర్. వీటితోపాటు అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ (ఏఎల్ఎస్) కూడా ఉండాలి. అంటే ఐసీయూలో ఉండాల్సిన అన్ని రకాల వైద్యపరికరాలు ఇందులో ఉండాలి. ఒక రకంగా చెప్పాలంటే ఇది మొబైల్ ఐసీయూ అని చెప్పవచ్చు. వెంటిలేటర్, డిఫైబ్రిలేటర్, మానిటర్, ఆక్సిజన్, ప్రమాదం జరిగినప్పుడు మెడకు ఏదైనా కాలర్ వేయాల్సి వస్తే సర్వైకల్ కాలర్, స్పైన్ బోర్డ్, స్లింట్ వంటి అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే అన్ని రకాల వైద్య పరికరాలు అంబులెన్స్‌లో ఉండాలి. అంతేకాకుండా ఐవీ ఫ్లూయిడ్స్, ఇతర అత్యవసర మందులూ ఉండాలి. ఈ పరికరాలను సమర్థంగా ఆపరేట్ చేయడానికి నిపుణులైన సిబ్బంది ఉండాలి. ఈ కారణంగానే ప్రతి అంబులెన్స్‌లో పారామెడికల్ లేదా అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బంది ఉంటారు.

అత్యవసర పరిస్థితుల్లో%ౌ

%అంబులెన్స్‌లో అన్నిరకాల వైద్య సదుపాయాలు ఉన్నప్పటికీ కొన్నిసార్లు రోగి/బాధితుడు చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉంటాడు. అలాంటప్పుడు అతనికి ఎలా ఉపశమనం కలిగించాలో అంబులెన్స్ సిబ్బందికి అర్థం కాకపోవచ్చు. ఆ పరిస్థితుల్లోనూ రోగి ప్రాణాలు కాపాడటానికి అంబులెన్స్ సిబ్బందికి ఒక ప్రత్యేక టెలిఫోన్ నెంబర్ కేటాయిస్తారు. ఆ ప్రత్యేక నెంబర్‌కు కాల్ చేసి టెలిమెడిసిన్ ద్వారా రోగి ఆరోగ్య స్థితిగతులను అత్యవసర విభాగం వైద్యులకు వివరిస్తూ, వారి సూచన మేరకు వైద్యం అందిస్తుంటారు. అంటే హాస్పిటల్‌కు వెళ్లే లోపు రోగి ఆరోగ్యం ఏమాత్రం క్షీణించకుండా ఘటనా స్థలం నుంచి హాస్పిటల్‌కు తరలించే వరకు మార్గమధ్యంలో కూడా అత్యవసర చికిత్స అందించాల్సి ఉంటుంది.

# అలర్జిక్ రైనైటిస్.. బీ అలర్ట్

అలర్జిక్ రైనైటిస్ శ్వాస నాళాలను ప్రభావితం చేసే అలర్జీ వల్ల తలెత్తుతుంది. దీన్ని హే ఫీవర్ అని కూడా అంటారు. గాలి ద్వారా సోకే పుప్పొడి రేణువులు, ధూళి క్రిములు (డస్ట్ మైట్స్), పెంపుడు జంతువుల బొచ్చు, పరిసరాల్లో ఉండే ఫంగస్ రేణువులు (మౌల్డ్ స్పోర్స్) మొదలైనవి మన శరీరంలోకి ప్రవేశించినప్పుడు రోగ నిరోధక వ్యవస్థ నుంచి వచ్చే ప్రతిస్పందనే అలర్జిక్ రైనైటిస్. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి అతి సాధారణంగా ఈ వ్యాధి సోకుతుంది.

అలర్జిక్ రైనైటిస్‌కు ప్రాథమిక కారణం మన శ్వాస వ్యవస్థ అలర్జెన్లకు గురికావడం. అలర్జీకి గురైనప్పుడు మన శరీరం వాటిని హానికరమైనవిగా గుర్తిస్తుంది. వాటితో పోరాటం చేయడానికి హిస్టమైన్ లాంటి రసాయనాలను విడుదల చేస్తుంది. అలా మన రోగ నిరోధక వ్యవస్థ చూపే ప్రతిస్పందన శ్వాస మార్గాల్లో మంటకు కారణమవుతుంది. దీంతో అలర్జిక్ రైనైటిస్ లక్షణాలుబయటపడతాయి.

అలర్జెన్లు ఇవి%

చెట్లు, గడ్డి, కలుపు మొక్కల నుంచి వచ్చే పుప్పొడి రేణువులు.

పరుపులు, కార్పెట్లు, కుర్చీలు, పరుపులు, సోఫాలు లాంటివాటిలో ఉండే డస్ట్ మైట్స్.

పెంపుడు జంతువుల బొచ్చు, చర్మకణాలు, ఉమ్మి, మూత్రం.

ఇంటా బయట ఉండే ఫంగస్ రేణువులు (మౌల్డ్ స్పోర్స్).

లక్షణాలుజి



ముక్కుకారడం

తుమ్ములుజి

కండ్లలో దురద, నీరు కారడం

ముక్కు రంధ్రాలు పూడుకుపోవడం

గొంతు, చెవులు, నోటి పైభాగంలో దురదగా అనిపించడం

దగ్గుజి

అలసట

నిర్ధారణ –చికిత్స

అలర్జిక్ రైనైటిస్ లక్షణాలు గమనించగానే డాక్టర్‌ను సంప్రదించాలి. లక్షణాలను బట్టి ఆయన తగిన వైద్యాన్ని సూచిస్తాడు. ఇక అలర్జిక్ రైనైటిస్ బారినపడకుండా ఉండటానికి పుప్పొడి రేణువులు సోకే రుతువుల్లో ఇంటి కిటికీలు మూసి ఉంచాలి. ఎయిర్ ప్యూరిఫయర్లను వాడాలి. పరుపులు, కార్పెట్లను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవాలి.

# కీళ్లనొప్పా.. ఇవి తినండి!

మోకీళ్ల నొప్పులు ఉంటే కూర్చోవడం, కూర్చుంటే లేవడం రెండూ కష్టమైపోతాయి. ఈ సమస్యకు యూరిక్ యాసిడ్, ఆర్థరైటిస్ ప్రధాన కారణాలు. నొప్పి మూలంగా తరచుగా కీళ్ల దగ్గర వాపు కనిపిస్తుంది. అయితే, కీళ్లనొప్పి, వాపు నుంచి విముక్తి పొందడానికి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఇవి వాపు, నొప్పిని తగ్గించడమే కాకుండా బలహీనమైన ఎముకలను పటిష్ఠం చేస్తాయి. ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

వెల్లుల్లి: ఆహారం రుచిని పెంచే వెల్లుల్లి కీళ్లనొప్పి విషయంలో గొప్ప ప్రయోజనమే చేకూరుస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్లనొప్పి, వాపును తగిస్తాయి. వెల్లుల్లి పేస్టును నూనెలో వేడిచేసి, దాన్ని కీలుమీద రుద్దితే నొప్పి నుంచి ఉపశమనం ఉంటుంది. రోజూ ఓ వెల్లుల్లి రెమ్మ ఆహారంగా తీసుకున్నా మంచిదే. వెల్లుల్లి తినడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. వాపు తగ్గిపోతుంది.

పసుపు: దీనిలో ఉండే కర్క్యుమిన్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. గాయాలు అయినప్పుడు పసుపు ముద్ద పెడితే వాపు, నొప్పి నుంచి సత్వర ఉపశమనం కలిగిస్తుంది. రాత్రి పడుకునే ముందు పసుపు కలిపిన పాలు తీసుకుంటే కూడా కీళ్లనొప్పి తగ్గడంలో ప్రయోజనకారిగా ఉంటుంది.

దాల్చినచెక్క: ఇందులో కూడా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. కీళ్లనొప్పి నుంచి ఉపశమనం ఇవ్వడమే కాకుండా కీళ్ల మధ్య ఒరిపిడిని కూడా తగ్గిస్తుంది. అల్లం: దీనిలో కూడా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. అల్లంలో ఉండే జింజరాల్ కీళ్ల దగ్గర వాపు, నొప్పిని తగ్గించడంలో సహాయకారిగా ఉంటుంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy